ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఎడివిటి ఫీచర్ - తిరుపతి, చిత్తూరు జిల్లా
ప్రత్యేక సంచిక
01.05.2023 సోమవారం

ప్రపంచ కార్మిక దినోత్సవ

అరుణ పతాక / తార కు జేజేలు



మేడే....ఓ మహత్తర పోరాటం పురుడుపోసుకున్న రోజు. ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు. ఓ అరుణతారను శ్రామికులకు, కష్టజీవులకు అందించిన రోజు. 18వ శతాబ్దంలోనే యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా పారిశ్రామికీకరణను ప్రారంభించిన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు.. శ్రామిక ప్రజల శ్రమశక్తిని నిలువెల్లా దోచుకున్నారు. శ్రామికులకు అమానుష శిక్షలు వేయడం.. చివరకు కొట్టి చంపడం వరకూ క్రూరాతి క్రూరంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో 1886 మేలో అమెరికా దేశం చికాగో నగరంలోని హే మార్కెట్‌లో.. సమ్మె చేస్తున్న నలుగురు కార్మిక నేతలను కాల్చి చంపిన పెట్టుబడిదారులు అంతటితోనే ఊరుకో లేదు. మే 4వ తేదీన మరో నలుగురు కార్మికులను కోర్టులో విచారించి ఆ మరుసటి సంవత్సరం నవంబర్ 11న నిర్ధాక్షిణ్యంగా ఉరివేసి చంపారు. ఈ ఘటనల నుంచి ఆవిర్భవించిందే శ్రమజీవుల స్వేచ్ఛా సంకేతమైన అరుణ పతాకం. అదే నేటికీ దోపిడీకి గురువుతున్న శ్రామిక ప్రజలకూ, కార్మికులకూ వెలుగు దిక్సూచిగా ఉంది. అలాగే కార్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన మే డే రోజునే (1913 మే 1న) దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, భారత దేశ కార్మికవర్గ పార్టీ అగ్రనేత, పేదల పెన్నిధి, మహోన్నత నేత పుచ్చలపల్లి సుందరయ్య గారు జన్మించారు. ఆ మహానేత జయంతిని శ్రామికులు, కార్మికులు...యావత్ ప్రజలంతా జరుపుకుంటూ స్ఫూర్తి పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే మే డే దీక్షా దినానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మేడే విశిష్టత, మహానేత సుందరయ్య స్ఫూర్తిదాయక జీవితం, పాలకుల విధానాల కారణంగా వివిధ రంగాలపై పడుతున్న ప్రభావాలపై అనేక వ్యాసాలతో ప్రజాశక్తి ఈ ప్రత్యేక సంచికను తీసుకొస్తోంది. ఎప్పటిలాగే ఆదరిస్తారని ఆశిస్తూ...



ఉత్తుత్తి ఉపాధి..!

- జిల్లా వాసులకు ఉద్యోగాలు అంతంతమాత్రమే
- 70 వేల మందికి పని కల్పిస్తామని ప్రగల్భాలు
- ప్రస్తుతమున్న 2,700 మందికీ వర్తించని చట్టాలు
- కార్మికులకు తప్పని 10 గంటల పని ఒత్తిడి
- కనీస సౌకర్యాలు కల్పించడంలోనూ నిర్లక్ష్యం
- ఇదీ రేణిగుంట పారిశ్రామికవాడల్లో యాజమాన్యాల దాష్టీకం



ప్రజాశక్తి- తిరుపతి

ఇండస్ట్రియల్ హబ్‌గా తిరుపతిని మార్చుతామని ప్రభుత్వాలు ఇచ్చిన మాటలన్నీ నీటిమూటలుగానే మిగులుతున్నాయి. రేణిగుంట విమానాశ్రయానికి కూతవేటు దూరంలో ఎపిఐఐసి ద్వారా ఏర్పాటుచేసిన పారిశ్రామిక వాడల్లో (ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్షరింగ్ క్లస్టర్ -1, ఇఎంసి-2) ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల 'ఉపాధి కల' కల్లగానే మారుతోంది. 70 వేల మందికి ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని ప్రకటించిన కంపెనీలన్నీ డొల్లగానే మారింది. ఎంచక్కా కోట్లాది రూపాయల భూములు, రాయితీలు పొంది, ఎపిఐఐసి షెడ్లలో పాగా వేస్తూ కాకిలెక్కలు చెబుతున్న 'విన్యాస్' లాంటి కంపెనీలే 90 శాతానికి పైగా ఉన్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. సెల్‌కాన్, మైక్రోమ్యాక్స్‌లాంటివి ఇప్పటికే మూతపడగా ప్రస్తుతమున్న డిక్సన్, ఫాక్స్‌కాన్, సన్నీ, ఒప్పోటెక్ లాంటి కంపెనీల్లో కేవలం 2700 మంది పనిచేస్తున్నారు. వారిలోనూ ఉమ్మడి జిల్లాకు చెందినది కేవలం 1400 మంది మాత్రమేనని తెలిస్తోంది. అయితే వారికీ ఎలాంటి కార్మిక చట్టాలు అమలుకానీయకుండా యాజమాన్యాలు వ్యవహరిస్తుండటం గమనార్హం. ప్రపంచ కార్మిక దినోత్సవం ' మేడే' స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని సైతం పక్కనబెట్టి 10 గంటల పని ఒత్తిడి చేస్తుండటం శోచనీయం. పైగా పిఎఫ్, ఇఎస్ఐ, వారాంతపు సెలవులు,అనారోగ్య సెలవులు, కనీస వేతనాలు ఇవ్వకుండా 11 నెలలకు మించి కార్మికులకు పని ఇవ్వకుండా మభ్యపెడుతుండటం గమనార్హం.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎపిఐఐసి 6614 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక పార్కుల అభివద్ధిని చేపట్టింది. 2016, 2017,2018, 2022 సంవత్సరాలలో భాగస్వామ్య సదస్సులలో మెగా, మేజర్ పరిశ్రమల ద్వారా జిల్లాకు 117 పారిశ్రామిక ఒప్పందాలు జరిగినట్లు పాలక పెద్దలు నానా హంగామా సృంష్టించారు. రూ.3,870 కోట్ల పెట్టుబడి తో 70 వేల మందికి ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని ప్రకటించింది. ఈమేరకు ప్రభుత్వం విడుదల చేసి జీవో ఎంఎస్ నెంబర్ 516, 109 ప్రకారం పారిశ్రామికవాడలో రోడ్లు , వీధి దీపాలు, నీటి సరఫరా, షెడ్లు, ఉద్యానవనాలనూ అభివృద్ధి చేసింది. ఇప్పటివరకు అభివద్ధిపరిచిన 28 పారిశ్రామిక పార్కులలో 1490 పరిశ్రమలు స్థాపించి 50వేల 74 మంది కి ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు ఎపిఐఐసి బుకాయిస్తోంది. అయితే వాస్తవంగా పాతిక కంపెనీలూ ప్రారంభం కాలేదని, వాటిలో కనీసం 1500 మందికి కూడా జిల్లా వాసులకు ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తుండటం గమనార్హం. అలాగే ఇఎంసి-1, ఇఎంసి-2లలో ఏర్పాటు సెల్‌ఫోన్, టీవీ, సిసి కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాల మ్యానుపాక్షరింగ్ కంపెనీలు కోవిడ్ -19 మహమ్మారి విజృంభణ, ఆర్థిక ఇబ్బందులను బూచిగా చూపుతూ గత రెండేళ్ల కాలంలో 65 శాతం మంది జిల్లా వాసులకు పనులు ఇవ్వకుండా సొల్లు కబుర్లు చెప్పింది. ప్రస్తుతం కార్మికులెవరికీ కంటిన్యూగా 10 నెలలు పనిచేయించుకోకుండా మధ్యమధ్యలోనే కుంటిసాకులు చెబుతూ ఆపేస్తోంది. మళ్లీ వారిని కొత్త ఉద్యోగులుగా తిరిగి నియమించుకుంటూ పిఎఫ్, ఇఎస్ఐ,ఇతర సౌకర్యాలేమీ కార్మికులకు కల్పించకుండా ఎత్తులు వేస్తోంది. ఇలా అటు ప్రభుత్వాన్ని, ఇటు కార్మికులను మభ్యపెడుతూ మోసగిస్తోన్న కంపెనీల పట్ల ఎపిఐఐసి, లేబర్ అధికారులు చోద్యం చూస్తుండటం గమనార్హం.

10 గంటలు పనిచేయించుకుంటోంది

సాధారణంగా ఏ కంపెనీ అయినా రోజుకి 8 గంటలు మాత్రమే పనిచేయించుకుంటుంది. కానీ రేణిగుంట ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్షరింగ్ క్లస్టర్ -2లో ఏర్పాటు చేసిన మా కంపెనీ మాత్రం ఉదయం 6 గంటల నుంచి 4 గంటల వరకు పనిచేయించుకుంటోంది. పైగా మేం తిరుపతి నుంచి వెళ్లాలంటే ఉదయం 5 గంటలకే ఆ కంపెనీ బస్సెక్కాలి. తిరిగి తిరుపతికి రావాలంటే సాయంత్రం 5.30 గంటలు అవుతోంది. దీనిపై ప్రశ్నిస్తే ఏమాత్రం కనికరం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించేస్తున్నారు. పైగా ఒటి (ఓవర్ టైమ్) ఇస్తామంటూ చెప్పి మమ్మల్ని మభ్యపెట్టడమే తప్ప మాకు న్యాయం జరగడం లేదు. ఈ జిల్లా వాళ్లని కేవలం వర్కర్లుగానే తీసుకుంటారు. ఇతర రాష్ట్రాల వారిని మాత్రమే సూపర్‌వైజర్లు, ఫ్లోర్ ఇన్‌చార్జిలు, మేనేజర్లు, టెక్నికల్ స్టాఫ్‌గా తీసుకుంటూ మమ్మల్ని అవమానిస్తున్నారు. మాలో టాలెంట్ ఉన్నప్పటికీ మాకు ఉన్నతస్థాయిలో మాత్రం అవకాశాలు ఇవ్వకుండా వివక్ష చూపుతుండటం బాధ కలిగిస్తోంది.

- ప్రసాద్, ఓ సెల్‌ఫోన్ మ్యానుఫ్యాక్షరింగ్ కంపెనీ ఉద్యోగి, రేణిగుంట

బాత్ రూంకి ఎన్నిసార్లు వెళ్లేదంటూ వేధిస్తున్నారు

సెల్ ఫోన్ మ్యానుపాక్చరింగ్ కంపెనీలో పనిచేస్తున్నాను. రోజంతా నిల్చోనే ఉండాలి. కూర్చోవడానికి అవకాశమే ఇవ్వరు. పైగా బాత్ రూంకి వెళితేనూ ... ఎన్నిసార్లు వెళతారంటూ ఇబ్బంది పెడతారు. సిసి కెమెరాల్లో మమ్మల్ని మానిటరింగ్ చేస్తున్నామని బెదిరిస్తారు. వారు చెప్పినట్లు వినకుంటే వెంటనే తీసేస్తారు. మళ్లీ రిక్వెస్ట్ చేసుకుని, తప్పయిందని లెటర్లు రాయిస్తే తప్ప తిరిగి తీసుకోరు . అదికూడా కొత్తగా మళ్లీ విధుల్లోకి తీసుకుంటారు. మా మహిళల బాధలు ఎవరికి చెప్పుకోవాలో, ఎలా చెప్పుకోవాలో తెలియడం లేదు. మా కుటుంబ పరిస్తితుల వల్ల తప్పదన్నట్లు అక్కడికి పనులకు వెళుతున్నాం.

- సుప్రియ, సెల్ కంపెనీ ఉద్యోగి, రేణిగుంట

ఫలించిన కార్మికుల పోరాటం

- స్విమ్స్ కాంట్రాక్టు ఉద్యోగులకు గుర్తింపు కార్డులు
- శ్రీవారి దర్శనంతో పాటు రాయితీ లడ్డూలు
- పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్ వర్తింపు
- కార్పొరేషన్ విలీనంలో ' వెంగమ్మ ' చొరవ
- అభినందించిన సిఐటియు నేతలు

ప్రజాశక్తి- తిరుపతి

ఏళ్లతరబడి స్విమ్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల పోరాటం ఫలించింది. ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ చొరవతో శ్రీ లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ (టిటిడి కార్పొరేషన్)లో విలీనం అయ్యారు. దీంతో కార్మికులతో పాటు వారి కుటుంబసభ్యులకు సైతం సుపథం మార్గం ద్వారా శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. దీంతో పాటు ప్రతినెలా రాయితీతో కూడిన 10 లడ్డూలనూ కేవలం రూ 20 చొప్పున అందుకుంటున్నారు. వీరికి గుర్తింపు కార్డులనూ ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవో సదాభార్గవి సమక్షంలో అందజేశారు. కార్మికులకు ప్రాఫిడెంట్ ఫండ్, ఇఎస్ఐ సౌకర్యం, గ్రాట్యుటీతో పాటు ప్రమాదవ శాత్తూ మరణిస్తే రూ 5 లక్షల ప్రమాద బీమాను కల్పించారు. ఉద్యోగ భద్రతతో పాటు వేతనాల పెంపుదలకూ యాజమాన్యం అంగీకరించింది. దీంతో పాటు మరో 17 రకాలు ప్రయోజనాలనూ వర్తింపజేయనుండటం గమనార్హం.

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) అనుబంధంగా ఏర్పాటైన శ్రీవేంకటేశ్వరా వైద్యవిజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో దాదాపు 1800 మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. దశాబ్దాల తరబడి పనిచేస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి ఉద్యోగ భద్రత కానీ ఇతరత్రా సౌకర్యాలూ వర్తింపచేయలేదు. ఎప్పటి నుంచో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం అడుగుతున్నా ఎవరూ వారి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో కార్మికులందరూ ఏకమై యూనియన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. సిఐటియు నేతృత్వంలో అనేక



దఫాలు కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం విన్నవించారు. వీటిపై స్పందించిన ప్రస్తుత స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ ప్రత్యేక చొరవ చూపారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలను కలిసి కార్మికుల గోడును వివరించారు. కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని పట్టుబట్టారు. దీంతో టిటిడి పాలకమండలి పెద్దలు సైతం సానుకూలంగా స్పందించారు. స్విమ్స్ లో 17 విభాగాల్లో పనిచేస్తున్న దాదాపు 1800 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించేందుకు మార్గదర్శకాలను రూపొందించారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్‌ను టిటిడి కార్పొరేషన్‌లో విలీనం చేశారు. కార్మికులకు ఆర్జిత సెలవులతో పాటు 17 రకాల ప్రయోజనాలకు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. టిటిడి జెఈవో సదాబార్గవి ఆధ్వర్యంలో కార్మికులకు గుర్తింపు కార్డులు, లడ్డూ కార్డులను ఇటీవలే అందజేశారు. ఈ నేపథ్యంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, నేతలు టి సుబ్రమణ్యం, ఆర్ లక్ష్మిలతో పాటు పలువురు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మను ప్రత్యేకంగా అభినందించారు. కార్మికులకు శుభాకాంక్షలను తెలియజేయడం గమనార్హం.

మహిళా ఆటో డ్రైవర్లకు ప్రత్యేక స్టాండ్లు కావాలి



ప్రజాశక్తి-తిరుపతి సిటి: కేంద్రంలోని బిజెపి నిత్యవసర ధరలు పెంచేయడం, రాష్ట్రంలోని వైసిపి పట్టించుకోకపోవడంతో మహిళలు సైతం రోడ్డెక్కక తప్పడం లేదు. నిత్యవసర ధరలకు తోడు. మద్యం వ్యసనమై కుటుంబాలు గడవని దుస్థితి. ఈ నేపథ్యంలో పురుషుల ఆదాయానికి వేణ్నీళ్లకు చన్నీళ్లు తోడన్న చందంగా ప్రతి రంగంలోనూ మహిళలు రాణిస్తున్నారంటే అతిశయోక్తి కాదు.. అలానే ఆటో రంగంలోనూ డ్రైవర్లుగా దూసుకుపోతున్నారు.. ప్రముఖ సేవా సంస్థ రాష్ట్రీయ సేవా సమితి(రాస్) ద్వారా ఆటో తోలడంలో తర్ఫీదు తీసుకుని, శిక్షణ అనంతరం రాస్ ద్వారా ఆర్థిక భరోసాతో ఆటోలు కొనుగోలు చేసి నడుపుకుంటున్నారు. అయితే చిక్కంతా వీరికి ఆటోస్టాండ్ల వద్ద ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చాలా తక్కువమంది మహిళలు ఆటో డ్రైవర్లుగా ఉన్నారు. అయితే వీరికి ప్రత్యేక స్టాండ్లు లేకపోవడంతో స్టాండ్ల వద్ద 'పురుషాధిక్యత' ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.. స్టాండ్లల్లో బాడుగలు వీరికి అరకొరగా వస్తున్నాయి. తిరుపతిలోని కొన్ని కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేకంగా ఆటోస్టాండ్లను ఏర్పాటు చేయాలని ఆటోడ్రైవర్లు కోరుతున్నారు.

తిరుపతిలో మహిళలు ఆటోవాలా అవతారమెత్తి కుటుంబ పోషణకు తమవంతు సహకారం అందిస్తున్నారు. వీరి మనోబలాన్ని, దృఢనిశ్చయాన్ని గుర్తించిన ట్రాఫిక్ డిఎస్పి మహిళా అధికారి చొరవ చూపారు. తిరుపతి స్విమ్స్‌కు అనుబంధంగా ఉన్న శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఆస్పత్రి వద్ద మహిళా ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా 15 మందితో ఆటోస్టాండ్‌ను ఏర్పాటు చేశారు. అలానే ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పద్మావతి సబ్‌వే వద్ద ప్రత్యేకంగా స్టాండ్లను ఏర్పాటు చేశారు. ఇంతవరకూ అంతా బాగానే ఉంది. మొదట్లో బాగానే ఉన్నా రానురాను వారికి ఇబ్బందులు ఎదురయ్యాయి. మహిళా స్టాండ్లల్లోకి మగవారు దౌర్జన్యంగా ప్రవేశించడం ప్రారంభించారు. తమ అసోసియేషన్ల కిందనే పని చేయాలంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. స్టాండ్లలో ఆటోలు ఎక్కువ కావడంతో ఆడవారికి రోజు వచ్చే కిరాయి తగ్గుముఖం పట్టింది. రోజుకు గతంలో వెయ్యి రూపాయలు వస్తే, మగవారి ఆటోలు రావడంతో 300 రూపాయలు వచ్చేది కష్టంగా మారింది. ఆదాయం ఒక ఎత్తయితే, నిత్యం మద్యం మత్తులో ఉండే మగవారితో కలిసి స్టాండ్‌ను పంచుకోవడం, సిగిరెట్లు, బీడాలు, పాన్‌పరాగ్‌లు, కిల్లీలు వేస్తున్న వారితో వారి బాధలు వర్ణనాతీతం. మగవారి పెత్తనం భరించలేక స్టాండ్‌ను వదులుకుంటున్నారు. ఒకప్పుడు కేవలం మహిళా డ్రైవర్లు 15 మందితో ప్రారంభించిన ఆటోస్టాండ్ ఇపుడు 40 మందికి చేరింది. అందులో నలుగురు మాత్రమే మహిళలు మిగిలారు. వారికి బాడుగలు ఒకటి రెండు కంటే రాక పోవడం గమనార్హం. మహిళలకే స్టాండులు ఏర్పాటు చేసి, అదు కోవాలని మహిళా డ్రైవర్లు కోరుతున్నారు.

ఆటవెలది నీతి పద్యాలు

స్వర్గ సుఖము కోరు సంపన్న వర్గాలు,
కోరు పేదవాడు కూటినీళ్ళు,
స్థాయి బట్టి మనిషి స్థానము జగతిలో!
పత్తిపాటి మాట పసిడి మూట.

ఇనుము త్రుప్పుబట్టు ఇంపుగా తేమతో,
కలిసినపుడె తాను వెలిసి పోవు,
మకిలి జేర మనసు మంచిని కోల్పోవు!
పత్తిపాటి మాట పసిడి మూట.

ప్రబలమైన రీతి పడుచెట్టు పెరుగును,
వాగు లోన పెరుగు వాసిగాను,
దిక్కు లేనివాడు దివ్యమై చెలగురా!
పత్తిపాటి మాట పసిడి మూట.

గొప్ప గాను విద్య మెప్పుగా చదివిన,
మంచితనము లేక మనుజుడౌనె,
మణిగలిగిన పాము మంచిదెట్లౌనురా?
పత్తిపాటి మాట పసిడి మూట.

రచన
అభినవవేమన
పత్తిపాటి రమేష్ నాయుడు
చరవాణి: 9491776837.

అంశం : ఎన్నికలు

ఆడి తప్పినట్టి ఆదర్శ నేతల,
తలచుకొనుము నీవు తప్పకుండ,
ఒక్క ఓటు పోటు ఓడించితీరురా!
పత్తిపాటి మాట పసిడి మూట.

ఉద్యమాల నడిపె ఉద్దండులైనట్టి,
గొప్పవారి కొరకు గోప్యముగను,
ఓటు వేయుమయ్య మాటిచ్చినట్లుగా!
పత్తిపాటి మాట పసిడి మూట.

ప్రజల మధ్య తిరుగు పాలనాధక్షులు,
మాట మీద నిల్చు మాన్యులకును,
అండగాను నిలువ ఆలస్యమేలయా?
పత్తిపాటి మాట పసిడి మూట.

ప్రశ్నవేయుమయ్య ప్రజల కొరకు నీవు,
ప్రశ్న లేనినాడు ప్రగతి లేదు
ప్రశ్న వేయువాడె ప్రతినిధై తీరురా!
పత్తిపాటి మాట పసిడి మూట.

ఓటునమ్ముకొనకు చేటుదెచ్చుమనకు,
ఓటు వేయి మిగుల ఓర్పు తోడ,
నీవు కూర్చు గెలుపె నిజమైన గెలుపురా!
పత్తిపాటి మాట పసిడి మూట.

రచన
అభినవ వేమన
పత్తిపాటి రమేష్ నాయుడు,
చరవాణి: 9491776837





నాగరికతా నిర్మాతలు

శ్రమశక్తికి
అరుణోదయం.
వర్గ సంఘర్షణ పోరుకు
మహోదయం.
సమ సమాజ నిర్మాణం.
కార్మిక లోకపు కళ్యాణం.
ఇది ప్రపంచ కార్మికుల
శ్రమ గానం.
పెట్టుబడిదారీ వర్గ
అక్రమాలపై తిరుగుబాటు.
ధనహంకారుల
నయవంచక రాజ్యంపై
ప్రశ్నెత్తిన కార్మిక కడలి.
దోపిడీదారుల భోజ్యంపై
గొంతెత్తిన శ్రామిక పిడికిలి.
కార్మికులారా ఏకంకండి.
శ్రామికులారా పోరాడండి....
పోయేదేమీ లేదు
బానిస సంకెళ్లు తప్ప అని
నినదించిన శుభోదయం
పాలకశక్తుల పెత్తనాలు
దళారీల దౌర్జన్యాలు
ఇంకానా ఇకపై సాగవంటు
మొదలైన మహా పోరాటం
శ్రామిక విప్లవ శంఖం
మోగించిన ఐక్యగళం
కార్మిక శ్రామిక ప్రపంచ దళం.
అలుపెరుగని శ్రమ వీరుల
ఉద్యమ వనం.....
నాగరికతా నిర్మాణానికి
చెమట నెత్తురులు చిందించిన
సజీవ శక్తులు.
బానిస విముక్తి పోరు బాటలు.
నవీన స్వప్న విధాతలు.
కార్మికులారా కర్షకులారా
మే డే మే డే
మీరే మీరే శ్రామిక లోకం
మీదే మీదే కార్మిక రాజ్యం
ఈ రాజ్యం మీరేలండి.
సమ సమాజపు నిర్మాణానికి
వేగుచుక్కలై నడవండి ....

- రేపాక రఘునందన్,
తిరువూరు, 9440848924











కష్టాల కడలిలో వలస కార్మికులు




ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

ఉన్నచోట ఉపాధి లేక పొట్ట కూటికోసం కడుపు చేత పట్టుకుని పని కోసం వందల కిలోమీటర్లు దాటి మన జిల్లాకు వస్తున్న వలస కార్మికులు కష్టాల కడలిలో కన్నీటి ప్రయాణం సాగిస్తున్నారు. ప్రభుత్వాల నుంచి ఎలాంటి సాయం అందక, కార్మిక చట్టాలు అమలుకు నోచుకోక తీవ్ర దుర్భిక్షంలో మగ్గిపోతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులు కష్టాల నడుమ కన్నీళ్ల జీవనం సాగిస్తున్నారు. జిల్లాల పునర్విభజనలో కొత్త జిల్లాగా ఏర్పడ్డ తిరుపతి జిల్లాలోనైనా కార్మిక శాఖ మేల్కొని, వలస కార్మికులకు చట్టాన్ని (మైగ్రేషన్ యాక్టు) అమలు చేసి న్యాయం చేస్తారా అన్న ఆశతో కార్మికులు ఎదురుచూస్తున్నారు.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇండస్ట్రీయల్ కారిడార్ గా దినదినాభివద్ధి చెందుతోంది. రేణిగుంట, శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల పరిధిలో వందలాది పరిశ్రమలు, క్వారీలు, క్రషర్లు, ఇటుక బట్టీల్లో వేలాది మంది వలస కార్మికులు పని చేస్తున్నారు. పాలకులు, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వీరందరూ కార్మిక సంక్షేమానికి దూరంగా జీవనం సాగిస్తున్న వలస కార్మికులు పడుతున్న ఇబ్బందులపై కార్మిక దినోత్సవం ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

జిల్లాల పునర్వవస్థీకరణ అనంతరం ఏర్పడ్డ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి పారిశ్రామికవాడ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి ప్రాంతంలో ఫార్మ, స్టీల్ పరిశ్రమలతో పాటు, ఇటుక బట్టీలు, క్వారీలు, క్రషర్లలో ఎక్కువశాతం ఒరిస్సా, కలకత్తా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది మంది వలస కార్మికులు పొట్టకూటి కోసం పరిశ్రమల్లో కార్మికులుగా పని చేస్తున్నారు. అదేవిధంగా భవన నిర్మాణ రంగంలో కూడా వందలమంది వలస కార్మికులు పనిచేస్తున్నారు. కార్మిక చట్టం ప్రకారం కార్మిక శాఖ అధికారులు వలస కార్మిక చట్టాన్ని అనుసరించి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వివరాలన్నింటినీ సేకరించాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతంలో వలస కార్మిక చట్టం అమలు జరగలేదు. వలస కార్మికులు ఎంతమంది, ఏ పరిశ్రమలో పని చేస్తున్నారు.? ఎక్కడ నివాసముంటున్నారు.? వారికి జీతం ఎంత ఇస్తున్నారు..? తదితర వివరాలు సైతం కార్మిక శాఖ వద్ద లేకపోవడం గమనార్హం. కార్మిక కాంట్రాక్టర్ నుంచి కార్మికులను దిగుమతి చేసుకుని ఆ కార్మికులకు కనీస మౌలిక సౌకర్యాలు సైతం కల్పించకుండా ఒకే గదిలో 5 నుంచి 10 మందిని ఉంచేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారు. నిబంధనల మేరకు 8 గంటల పని విధానం ఉంటే ఇక్కడ 12 గంటలు పనిచేయించుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. వేతనాలు సైతం తక్కువగానే ఇస్తున్నారు. ఒక్క రోజు విధులకు హాజరు కాకపోయినా ఆ రోజు వేతనంలో కోత విధిస్తున్నారు. కనీసం వారు నివాసం ఉండడానికి అయినా మంచి గదులు కేటాయిస్తారా..? అంటే అదీ లేదు. ఆయా పరిశ్రమల యాజమాన్యాలు కేటాయించిన చిన్న గదుల్లో పదుల సంఖ్యలో వలస కార్మికులు బిక్కుబిక్కుమంటూ జీవనం చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ ప్రాంతంలో వలస కార్మికులు ఇంత దుర్భరంగా జీవిస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన కార్మిక శాఖ మాత్రం నిద్రమత్తులో నుంచి బయటకు రావడం లేదు. కనీసం నూతన జిల్లా కార్మిక శాఖ అధికారులైన ఈ పరిశ్రమలపై తనిఖీలు నిర్వహించి, వలస కార్మిక చట్టాన్ని అమలు చేసి, వలస కార్మికుల వివరాలను సేకరించి, వారికి కార్మిక చట్టం ప్రకారం అందాల్సిన సౌకర్యాలు అందిస్తారన్న ఆశతో కార్మికులు ఎదురుచూస్తున్నారు.

వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి



శ్రీకాళహస్తి నియోజక వర్గం పరిధిలోని పారిశ్రామికవాడల్లో కార్మిక చట్టాన్ని అమలు చేయాలి. కార్మికుల వివరాలను వెంటనే సేకరించాలి. విధులు నిర్వహిస్తున్న వలస కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా నివాస స్థలాలలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాల్సిన అవసరం ఉంది. ప్రతి నెలా ప్రత్యేక వైద్యులతో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి. లేకుంటే ఉద్యమం తప్పదు.

- పెనగడం గురవయ్య, సిఐటియు

కార్మిక చట్టాల అమలుకు కృషి చేస్తాం



అన్ని పరి శ్రమల్లో పనిచేస్తున్న వలస కార్మికుల వివరాలను విధిగా నమోదు చేస్తున్నాం. వారికి జీవిత, ఆరోగ్య భద్రత కల్పించడంలో సహకాం ˜మందిస్తున్నాం. కార్మిక చట్టాల అమలులో సుప్రీం ఆదేశాలను పాటిస్తున్నాం.

_ జి. రంగనాథ్, అసిస్టెంట్ కార్మిక అధికారి, శ్రీకాళహస్తి

అమ్మకానికి తిరుపతి ఎయిర్‌పోర్టు

- కొనేందుకు బడా కార్పొరేట్లు క్యూ
- టాటా, జిఎంఆర్, రిలయన్స్ మధ్య పోటీ
- విమానాశ్రయానికి ఏటా రూ.200 కోట్ల ఆదాయం



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఏటా రూ.200 కోట్లపైనే ఆదాయం సమకూరుతున్న తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కేంద్రం అమ్మకానికి పెట్టింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి, తిరుపతి ఎయిర్‌పోర్టులను ప్రైవేటీకరించనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి వికెసింగ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో లాభాలార్జిస్తున్న తిరుపతి ఎయిర్‌పోర్టును కొనేందుకు మూడు బడా కార్పొరేట్ కంపెనీలు జిఎంఆర్, టాటా, రిలయన్స్‌లు క్యూ కట్టాయి. తమకు కావాలంటే తమకు కావాలంటూ కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రం కావడం, దేశ విదేశాల నుంచి పెద్దమొత్తంలో భక్తులు విచ్చేస్తుండడంతో బడా కార్పొరేట్ల కన్ను తిరుపతి ఎయిర్‌పోర్టుపై పడింది.

తిరుపతికి కూతవేటు దూరంలో విమానాశ్రయం ఉంది. తిరుమలకు వచ్చే వివిఐపిల సౌకర్యార్థం ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మించాలని 1971లోనే ప్రతిపాదన చేశారు. అప్పటి ప్రధాని పివి నరసింహారావు శంకుస్థాపన చేశారు. 1999లో మరో ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయి విమానాశ్రయాన్ని ప్రారంభించారు. అప్పట్లో వారానికి రెండు మూడు విమానాలే వచ్చి వెళ్లేవి. తిరుమలకు భక్తుల సంఖ్య దేశా విదేశాల నుంచి పెరగడంతో రోజుకు రెండు ప్రభుత్వ విమానాలు వచ్చేలా ప్రయత్నించారు. చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లో ఎక్కువగా గల్ఫ్ దేశాలకు పనికోసం వెళ్లే వారి సంఖ్య పెరగడంతో, రైతులు పండించే మామిడి, టమోటా, చీనీ, నిమ్మకాయలను కార్గో విమానాల ద్వారా ఎగుమతి చేసేవారు. 300 ఎకరాలు మాత్రమే ఉన్న విమానాశ్రయాన్ని విస్తరణ పేరుతో 2004లో మరో 478 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఎయిర్‌పోర్టు అథారిటీకి అప్పగించింది. ప్రస్తుతం రన్‌వే 1100 మీటర్లు ఉంది. దీన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేస్తామని 2004 ఎన్నికల్లో అప్పటి యుపిఎ ప్రభుత్వం ప్రకటించింది. 2009లో అంతర్జాతీయ విమానాశ్రయానికి అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి భూమి పూజ చేయగా, 2010, అక్టోబర్ 1న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ 'గరుడ' టెర్మినల్‌గా శంకుస్థాపన చేశారు. 2015లో అప్పటి ప్రధాని నరేంద్రమోడీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న స్థాయిలో పెద్ద విమానాలు మూడు ఒకేసారి ల్యాండ్ అయ్యేలా స్థాయి పెంచారు. దీంతోపాటు డొమెస్టిక్, కార్గో విమానాలు వచ్చి వెళ్లేలా తీర్చిదిద్దారు. ప్రస్తుతం 500 కారులను పార్కింగ్‌చేసుకునేలా ఉంది. 300 మంది ఉద్యోగులు, మరో 200 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు, 150 మంది రక్షణ సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం అడ్మినిస్ట్రేషన్ మొత్తం తమిళనాడులోని తిరుచ్చి ఎయిర్‌పోర్టు ఆధ్వర్యంలో నడుస్తోంది. ఇక్కడ డైరెక్టర్ మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం రోజుకు 15 విమానాలు వచ్చి వెళుతున్నాయి. అందులో ఇండిగో ఐదు, ఎయిరిండియా నాలుగు, స్పేస్‌జెట్ ఐదు, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఒకటి ఉన్నాయి. ఢిల్లీ, విశాఖపట్నం, విజయవాడ, చెన్నయ్, బెంగుళూరు, మైసూరు, హైదరాబాద్‌లకు విమానాలు వచ్చి వెళుతున్నాయి. సిబ్బంది జీతభత్యాలు, నిర్వహణ మొత్తం ఖర్చులు పోను నికరంగా రూ.200 కోట్లు వార్షిక ఆదాయం సమకూరుతుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల నిష్పత్తి పరిశీలిస్తే 6 లక్షల 23వేల 341 మంది ప్రయాణికుల రాకపోకలు జరిగాయి. 8,150 ట్రిప్పులు విమానాలు తిరిగాయి. ఖర్చులు పోను రూ.202 కోట్లు ఆ ఏడాది ఆదాయం సమకూరింది. మొత్తం ప్రయాణికుల నిష్పత్తి 76.9 శాతంగా (ఆక్యుపెన్సీ) ఉంది. 83 కార్గో విమానాలు పంటల ఉత్పత్తులను ఎగుమతి చేశాయి. సాధారణ రోజుల్లో రెండువేలు, వేసవి నాలుగు నెలల కాలంలో 3వేలకు సంఖ్య పెరిగింది. తాజాగా అంతర్జాతీయ విమానాలను తీసుకురావాలని ఎంపి గురుమూర్తి ప్రయత్నాల్లో భాగంగా కువైట్ నుంచి విమానాలు నడుపుతామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. ప్రకటించిన రెండు రోజులకే కేంద్రమంత్రి వికె సింగ్ తిరుపతి ఎయిర్‌పోర్టు అమ్మకానికి పెట్టినట్లు చెప్పడం గమనార్హం.


'విలువలు' కలిగిన కార్మిక సంఘం 'సిఐటియు'



ప్రజాశక్తి - వెంకటగిరి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం సమక్షంలో వెంకటగిరి సిఐటియులోకి పలువురు నేతలు చేరారు. వెంకటగిరి నియోజకవర్గ కార్మిక నేత చెంగయ్య ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాల నేతలను, కార్యకర్తలను సిఐటియులోకి జిల్లా నేతలు కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు పట్టణ అధ్యక్షులు ఉదయభాస్కర్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ సిఐటియు విశిష్టతను వివరించారు. సిఐటియు కార్మిక పోరాటాలకే పరిమితమైంది కాదని, వ్యవస్థ మార్పుకు పోరాడే అత్యున్నతమైన విలువలు కలిగిన కార్మిక సంస్థగా ఆయన వివరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి సిఐటియు తోడ్పడుతున్న తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ ప్రకతి కుమార్ ప్రసంగిస్తూ సిఐటియు కార్యక్రమాలను అభినందించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి మంజుల, సిఐటియు నేతలు స్వరూప రాణి, ఐలా భాస్కర్, మస్తానయ్య, చంద్రశేఖర్‌తో పాటు పలువురు నేతలు ప్రసంగించారు. వెంకటగిరి నియోజకవర్గ కార్మిక నేత చెంగయ్య తో పాటు శ్రీకాంత్, రవి, చెంచమ్మ, లీలావతి, కష్టయ్య , వెంకటేశ్వర్లు, శీనయ్య ఈశ్వర్, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, మోహన్, సుబ్బయ్య, మణి, సుజన్ సింగ్, మంజుల, సుజాత, రాజయ్య, నరసింహులు, రవీంద్ర తదితరులు సిఐటియులో చేరిన వారిలో ఉన్నారు.

ఎవరీ రెండక్షరాల 'శ్రీ శ్రీ'



ఆరెండూ
అతని నేత్రద్వయాలే
కావా..మరి..?

ఒక కంటిని..కర్షకునికి
అర్పించి

మరో కంటిని..శ్రామికునకు
అర్పించి..

ఈ...జగతిని
తన మనోనేత్రంతో
దర్శించినవాడేకదా
మన
రెండక్షరాల "శ్రీ శ్రీ"

సిహెచ్.యస్.ఆర్,
శార్వాణి
శ్రీహరికోట

మహాకవి "శ్రీ శ్రీ" జయంతి సందర్భంగా..



మారని కార్మికుల జీవితాలు

అమ్మనుండి విడవడి నప్పుడు
అందరూ రత్న గర్భ జనితులమే
కాని కొందరి జీవితాలు
గంజి తాగాలంటేనే, గగనమయ్యే
పరిస్థితి
పసి వారి భవిష్యత్తును
కాలరాస్తూ బాల కార్మికులను చేస్తుంది
కర్మాగారాలలో కాయకష్టం చేస్తున్నా
కడుపు నిండని కార్మికులు
వారి జీవితాలలో మార్పు ఏది!
ఎప్పుడూ? గుప్పెడు మెతుకులకై
వలస వచ్చి గుడారాలలో మగ్గే
కార్మికులను
చూస్తుంటే స్వాతంత్ర్యం
ఇంకా రాలేదేమో మనకు అనిపిస్తుంది..
రైతు పండించిన పంటకు !
సరియైన ధర ఉండదు తరాలు
మారినా రైతుల జీవితాలకు
స్వాంతన ఉండదు...
ఇలా కష్ట జీవుల కష్టం
దోచేస్తూ అయ్యే వాళ్ళు
కుబేరులవుతుంటే
పేదలు దిన కూలీగా మారుతున్నారు
న్యాయ సంఘాలు,
ప్రభుత్వాలు పూనుకోవాలి
వారి శ్రమకు తగిన
ఆదాయం అందివ్వాలి.
ప్రతి కార్మికుడు
నిశ్చింతగా ఉండాలి.

- ఆలపాటి సత్యవతి











ఆమె ఒక సమున్నత పతాకం..!

ఎదగని సమాజం చేతిలో
నలుగుతున్న పిండిముద్ద ఆమె
ఏ మతమైతేనేం
ఆచారాల నెగడులో
కాలిపోతున్న ఆశ ఆమె
పుట్టకమునుపే రంగు,
రూపు నిర్ణయింపబడే బతుకు
ఏమాత్రం తక్కువైనా
వెతల చితులే తుదివరకు..!
ఆమె కోసమే పూజలు
వ్రతాలు ఉపవాసాలు
నిర్దయగా నుదుటి
తిలకం చెరిపే విధి విధానాలు
ఆమె పైనే సమస్త బరువు బాధ్యతలు
ఓటికుండ లాంటి కుటుంబ పరువుమోతలు
అయినా ఆమె ఎదుగుతోంది సమున్నతంగా

అదొక కనబడని ఉలి
యుగాలుగా ఆమెనే మొలుస్తూ...
మొలవటంలో రాటుదేలిపోయిన ఉలి
ఆమె ఒంటినిండా కనబడని గాయాలే
మనసు నిండా ఆరని హింసల చారలే
ఏనాడూ చరిత్రకెక్కని దైన్యాలే
అయినా ఆమె ఎదుగుతోంది సమున్నతంగా ...

అడుగు అడుగుకు అడ్డుపడే
ఆంక్షల ముళ్ల అవయవాల
కొలతలు తీసే ఆకలి కళ్లు
ఆమె అంగీకారంతో పని లేని
అవసరాల పెళ్ళిళ్ళు అక్కడే
నీ బతుకైనా చావైనా
అనే అదిలింపుల వేళ్లు అయినా
ఆమె ఎదుగుతోంది, సమున్నతంగా ....
అదే మగతనపు ఉలి
చెక్కిన రెండు పార్శ్వాల ఆమె
ఒకదానికొకటి విరుద్ధంగా ...

అందం అభినయం విశృంఖలత్వం...
ఆమె ముఖమే హృదయ రాణి అక్కడ
అణకువ పనితనం విధేయత
అదీ ఆమె ముఖమే,
పాదదాసి మాత్రమే ఇక్కడ....

ఒక ముఖాన్ని మరో ముఖంలో వెతుకుతూ
వేధిస్తున్న మృగత్వాన్ని సహిస్తూ
ఎదుగుతోంది ఆమె సమున్నత వ్యక్తిగా
సమాజం తృణీకరించలేని మహిళా శక్తిగా ...

పరువు హత్యల కరకు కత్తుకలు తెగేలా
వేధింపుల ఆత్మహత్యల కత్తులు
తునా తునకలయ్యేలా
కనబడని శీలపు బండరాళ్లు పగలేలా
విజ్ఞత, సంస్కారం, నైతికత
ఆయుధాలుగా ఆమె యుద్ధం చేస్తోంది
కులరొంపిలో కుళ్లిపోయిన మురుగు బుర్రలతో
కనబడని యుద్ధం చేస్తోంది!

నవీన విజ్ఞానపు రెక్కలామెకు తొడగండి
శాంతి సామరస్యాల స్వేచ్ఛను ఆమెకివ్వండి
సమ సమాజపు నింగిన
ఎగిరే శ్వేతపావురపు మెరుపులాంటి
'వినూత్న' విజయాన్ని ఆమెకివ్వండి
ఇదిగో ఇదే నా వాగ్దానం
జనరంజితమైన భవిష్యత్తు
ఆమె మీకివ్వగలదు ..!

- కెఆర్ఎస్ రామసుబ్బమ్మ
ముద్దనూరు







కొట్టి కొట్టి.. చేతులు నొప్పుట్టి..!

- దీర్ఘకాలికంగా కాళ్లుచేతులు, నడుము నొప్పి
- 12 గంటలు పనిచేస్తే రూ.250 కూలి
- చింతపండు మహిళా కార్మికుల వెట్టిచాకిరీ

ప్రజాశక్తి - పుంగనూరు

పుంగనూరు పట్టణంలో చింతపండు మహిళా కార్మికుల వెట్టిచాకిరీ దారుణంగా ఉంది.. ఏళ్ల తరబడి చింతపండు కొట్టడంలోనే వీరు మగ్గిపోతున్నారు.. రోజుకు 12 గంటలు పనిచేసినా వారికి వచ్చే కూలి కేవలం రూ.200 నుంచి రూ.250 మాత్రమే. గతంలో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేసిన సందర్భంగా కొంత కూలి పెంచుకోగలిగారు. ఇక్కడ పనిచేసే మహిళా కార్మికులు దీర్ఘకాలికంగా నడుము నొప్పి, కాళ్లనొప్పితో ఇబ్బందులు పడుతున్నా ఇఎస్ఐ, పిఎఫ్ లాంటివేవీ వీరికి వర్తించవు.

పుంగనూరు పట్టణం చింతపండు వ్యాపారానికి పెట్టింది పేరు. ఇతర రాష్ట్రాల నుంచి చింతపండును పుంగనూరుకు దిగుమతి చేసుకుని శీతలగిడ్డంగుల్లో నిల్వ ఉంచుతారు. సీజన్ ప్రారంభంలోనే చింతపండు వ్యాపారులు పక్క రాష్ట్రాల నుంచి చింతపండు కొనుగోలు చేస్తారు. ప్రధానంగా చింతపండును తుముకూరు, సిరా, అరసగిరి, మహారాష్ట్ర ,కర్ణాటక ,రాంచి, జగదల్పూర్ నుంచి దిగుమతి చేసుకుంటారు. పొట్టుకాయి తీసుకొచ్చి బండ పైన వేసి పొట్టు తీసి ఏసీలో పెడతారు. కట్టె కాయను పట్టణంలోని కుటీర పరిశ్రమ లాగా ప్రతి ఇంటిలోనూ చింతపండు పువ్వ పండు లాగా కొట్టడం జరుగుతుంది. మరి కొన్నిచోట్ల పెద్ద వ్యాపారస్తులు గోడౌన్లు లాగా పెట్టుకుని అందులో 10 నుండి 20 మంది వరకు కట్టు కాయను పువ్వ పండు లాగా కొడుతుంటారు. అక్కడ పనిచేసే మహిళా కార్మికులు ఉదయం ఇంట్లో అన్ని పనులు చూసుకుని 9 గంటలకు వస్తే రాత్రి 8 గంటలకు తిరిగి ఇంటికి వెళతారు. రోజంతా కష్టపడితే వీరికి 200 నుండి 250 రూపాయలు వరకు వస్తుంది. మహిళా కార్మికులు ఒకే చోట కూర్చోవడంతో దీర్ఘకాలిక వ్యాధులు వీరిని వేధిస్తూ ఉంటాయి. మోకాలు నొప్పులు తదితర వ్యాధులు నిరంతరం వీరిని వెంటాడుతుంటాయి. గత నాలుగు సంవత్సరాలుగా చింతపండు గిట్టుబాటు ధర లేక వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో వ్యాపారులు కొనుగోలు చేసినా ఎలా ఉంటుందో వ్యాపారం చెప్పలేమని ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు. మండీలలో పనిచేసే మహిళా కార్మికులు యజమానులు వారికి 30 కేజీలు పువ్వ పండు, 20 కేజీలు కట్టే కాయను ప్రతిరోజూ ఇవ్వడం జరుగుతుంది. వీరు దీనిని శుభ్రపరచి అర్ధ కేజీ చపాతి రూపంలో తయారుచేసి ప్యాకింగ్ చేస్తారు. వీరికి రోజుకు 250 రూపాయలు మాత్రమే వస్తుందని చెబుతారు. ప్రస్తుతం చింతపండు కట్టు కాయ మనువు అనగా 20 కేజీలు, కేజీ ధర 30 రూపాయలు పలుకుతుంది. ఫ్లవర్ కేజీ 60 నుండి 75 రూపాయలు, కరు పులి 100 రూపాయల నుండి 150 రూపాయలు, చపాతి 80 నుండి 100 రూపాయల వరకు ధరలు పలుకుతున్నాయి. గతంలో సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేసి వారి సమస్యలపై పోరాడారు..అప్పట్లో పుంగునూరు పట్టణంలో చింతపండు కార్మికులు వేలాది మంది ఉన్నారని, వారికి గుజ్జు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు చేపట్టారు. మహిళా కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు నిర్వహించారు.

ఊహ తెలిసినప్పటి నుంచి ఇదే పని



నాకు ఊహ తెలిసినప్పటి నుంచి చింతపండు కొడుతూ జీవనం సాగిస్తున్నాను. రోజుకు దాదాపు 12 గంటల పాటు ఒకేచోట కూర్చుని పనిచేస్తుంటాం. దీంతో కాళ్లనొప్పులు విపరీతంగా ఉంటాయి. ఇంట్లో పనులు చూసుకుని ఉదయం గోడౌన్‌లో చింతపండు కొట్టడానికి వస్తే రాత్రి 8 గంటలకు తిరిగి ఇంటికి వెళతాం. రోజంతా పనిచేస్తే రూ. 250 గిట్టుబాటవుతుంది. అనేకమార్లు ప్రభుత్వాలు ఆదుకుంటామని చెప్పారు. అయితే ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు. మా పిల్లలు డిగ్రీలు, బిఇడి చేశారు. ప్రభుత్వం డిఎస్‌సి కూడా నిర్వహించలేదు.

- డి.మచ్చమ్మ

తొమ్మిది నెలల పాటు పని ఉంటుంది



నలభై ఏళ్లుగా చింతపండు కొట్టి జీవనం సాగిస్తున్నాం. ఇక్కడ పని చేయడం వల్లనే మా కుటుంబ జీవనం సాగుతోంది. చింతపండు గోడౌన్‌లో ఏడాదిలో దాదాపు తొమ్మిది నెలల పాటు పనులు ఉంటాయి. వర్షాకాల సమయంలోనూ, పండగలప్పుడు పనులు ఉండవు. ఎవరెవరో వస్తారు. మా బాధలన్నీ వింటారు. అయితే ఎవరూ ఏమీ చేయడం లేదు.

- సరస్వతమ్మ

పోరాటం చేసినపుడు రేటు కొంత పెరిగింది

చింతపండు మహిళా కార్మికుల కోసం సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమించాం. గతంలో చపాతి రేటు తక్కువ ఇచ్చేవారు. మేం చేపట్టిన ఉద్యమంతోనే రేటు కొంతమేర పెరిగింది. పాలకులు మాత్రం చింతపండు కార్మికుల బాధలు వినడం లేదు. కార్మికులందరినీ ఐక్యం చేసి గుజ్జు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఉద్యమిస్తాం.

- ధనలక్ష్మి

రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కార్మిక చట్టాల్లో సవరణలు

అంబేద్కర్ జీవితం, ఆయన రచనలు, రాజ్యాంగంలో ఆయన పొందుపర్చిన అంశాలను ఒక్కొక్కటిగా ఒదిలేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన పాలన సాగిస్తూ భారత రాజ్యాంగం, భారత పార్లమెంటు ద్వారా చేసిన కార్మిక చట్టాలు, అందులో కార్మికులకు ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలను తొలగిస్తూ సవరణలు చేస్తున్నారు. 1942 నుండి 1946 వరకు అంబేద్కర్ బ్రిటీష్ వైశ్రాయి కౌన్సిల్‌లో లేబరు మెంబరుగా, కార్మిక ప్రతినిధిగా ఉన్నారు. ఆ కాలంలోనే ఆయనపై లేబర్ పాలసీ, కార్మిక చట్టాలు, కార్మిక సంక్షేమానికి సంబంధించిన అంశాలు ప్రభావితం చేశాయి. నిరుద్యోగం, అరకొర ఉపాధి వంటివి కార్మిక వర్గానికి పెద్ద శత్రువులుగా అంబేద్కర్ భావించారు. అందువల్లే రాజ్యాంగంలో సంపూర్ణ ఉపాధి అవకాశాలు, కార్మిక సంక్షేమానికి రాజ్యం (ప్రభుత్వం) కట్టుబడి ఉండేటట్లు రాజ్యాంగంలోని పలు అంశాలను రూపొందించారు.

కార్మికుల సంక్షేమానికి రాజ్యాంగంలో హామీ

దేశ కార్మిక పాలసీని నిర్ణయించడానికి బహుముఖ మార్గాలను దత్తత తీసుకున్నారు. కార్మికులు, సాంఘిక, సంక్షేమ పథకాలు, కార్మికుల ప్రయోజనాలకు భద్రత కల్పిస్తూ రాజ్యాంగంలో పలు అంశాలను పొదుపర్చారు. లేబరు పాలసీని నిర్ణయించేందుకు, కార్మికుల చట్టాలు అమలు చేసేందుకు, వివాదాలు పరిష్కరించేదుకు, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసేందుకు యాజమాన్యాలకు సమాన అవకాశాలు కల్పించారు. అందుకనుగుణంగానే రాజ్యాంగంలో ఆర్టికల్స్ 38, 39, 41, 42, 43, 47లను పొందుపర్చారు. ప్రభుత్వం విధిగా ప్రజల సంక్షేమాన్ని ఉన్నత స్థాయికి పెంచాలని నిర్దేశించారు. ప్రజలకు న్యాయ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో, అన్ని సంస్థల్లో, జాతీయ స్థాయిలో ఎఫెక్టివ్ ప్రొవిజన్స్ చేయాలని నిర్దేశించారు. కార్మికులందరికీ డీసెంట్, స్టాండర్డ్ ఆఫ్ లైఫ్, మెటర్నిటీ రిలీవ్, మానవత్వం, నీతిపరమైన పని పరిస్థితులు ఉండాలని, వారికి తగు రక్షణ కల్పించేలా ప్రొవిజన్స్ ఉండేలా చట్టాలు తీసుకురావాలని నిర్దేశించారు.

హక్కుల నుండి కార్మికుల మినహాయింపు

చట్టపరమైన చర్యల్లో భాగంగానే ఫ్యాక్టరీల చట్టం, ట్రేడ్ యూనియన్ యాక్ట్, పారిశ్రామిక వివాదాల చట్టం, ఇఎస్ఐ చట్టం, కనీస వేతనాల చట్టం, వేతనాల చెల్లింపుల చట్టం, ప్రావిడెంటు ఫండ్ చట్టం, కాంట్రాక్టు లేబర్ చట్టం వచ్చాయి. భారత రాజ్యాగం సంక్షేమ రాజ్యంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పోలీసు రాజ్యం కాకూడదని నిర్దేశించారు. అయితే ఈ చట్టాలను దేశవ్యాప్తంగా కార్మికులందరికీ వర్తింపజేయటానికి ప్రభుత్వాలు సమర్ధవంతమైన చర్యలు తీసుకోకపోగా, నూటికి 70 శాతం కార్మికులకు ఈ చట్టాలు వర్తించకుండా మినహాయింపునిస్తూ యజమానులకు అనుకూలంగా కార్మిక చట్టాలను తిరగతోడుతున్నాయి. చట్టాల సవరణ పేరుతో కార్మికులకు వర్తించకుండా కొన్ని సెక్షన్లను, నిబంధనలను అదనంగా చేర్చారు. ట్రేడ్ యూనియన్ యాక్టు ద్వారా ఏ సంస్థలోనైనా ఏడుగురు కార్మికులతో సంఘాన్ని రిజిస్టరు చేయించుకోవచ్చు. అయితే ఇప్పుడు 100 మంది కార్మికులు లేదా 10 శాతం కార్మికులు ఉంటేనే సంఘాన్ని రిజిస్టరు చేయాలని, గతంలో ఉన్న యూనియన్లలోనూ ఈ సంఖ్య తగ్గితే రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సవరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా యూనియన్లు పెట్టుకునే పరిస్థితి లేదు. ఉన్నవాటిని బతికించుకోవటం సమస్యగా మారింది.

ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికుల హక్కులు

1.కనీస వేతనాలు చట్టం 1948 సెక్షన్ 20 సబ్‌సెక్షన్ 2 ప్రకారం ఏ కార్మికుడైనా యజమాని నుండి తనకు రావాల్సిన బకాయిల కోసం యూనియన్ ద్వారా క్లెయిమ్ చేసుకోవచ్చు.

2. కార్మిక నష్టపరిహార చట్టం సెక్షన్ 24 ప్రకారం ఏ కార్మికుడైనా యజమాని నుండి తనకు రావాల్సిన పరిహారం కోసం యూనియన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

3.పారిశ్రామిక వివాదాల చట్టం సెక్షన్ 36 సబ్‌సెక్షన్ 1 ప్రకారం ఏ కార్మికుని తరపునైనా యూనియన్ పార్టీగా రిప్రజెంట్ చేయవచ్చు.

పారిశ్రామిక వివాదాల చట్టం, సెక్షన్ 25టి ప్రకారం ఏ యజమాని, కార్మిక సంఘం, కార్మికుడు ఎటువంటి కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదు. అలా చేస్తే వేయాల్సిన శిక్షలను రూపొందించారు. భారతదేశంలో వేల యజమానులు నిత్యం చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం ఒక్క యజమానిపైనా చర్యలు చేపట్టలేదు. వేలాది మంది కార్మిక నాయకులు, కార్మికులు మాత్రమే వివక్షకు గురవుతున్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దీన్ని వ్యతిరేకించారు.

ఫ్యాక్టరీల చట్టం 1948కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సవరణలు చేశాయి. ఏ సంస్థలోనైనా పనిచేసే పర్మినెంటు కార్మికుల సంఖ్య 40 ఉంటేనే ఈ చట్టం వర్తిస్తుంది. దీని



వల్ల దేశంలో 70శాతం సంస్థలు చట్టాల నుండి మినహాయింపు పొందుతాయి. స్ప్రెడ్ ఓవర్‌టైమ్‌ను 10.30 గంటల నుండి 12 గంటలకు పెంచారు. ఓవర్‌టైమ్ పని గంటలను 50 నుండి 125 గంటలకు పెంచారు. ఒక క్వార్టరులో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేనిదే ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు తనిఖీలు చేసి యజమానులపై చట్ట ఉల్లంఘనకు కేసులు పెట్టకూడదు. వీటి వల్ల భవిష్యత్‌లో ఆటవిక రాజ్యం ఏర్పడుతుంది. కార్మికులు బానిసలుగా తయారవుతారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947లో సెక్షన్ 25ను సవరించడం ద్వారా నూటికి 70శాతం ఆ చట్టం నుండి మినహాయింపు పొందుతారు. 300 మంది కార్మికులున్న ప్రతి సంస్థకూ ఈ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 25లో పొందుపర్చిన సౌకర్యాలు ఉద్యోగ భద్రత, లేఆఫ్, మూసివేత, లాకౌట్, నష్టపరిహార హక్కులు హరించివేయబడ్డాయి.

యాజమనులకు అనువుగా సవరణలు

కాంట్రాక్టు లేబరు యాక్టు 1970ను సవరించడం ద్వారా దేశంలో నూటికి 90 శాతం కార్మికులు ఆ చట్టం వెలుపలకు వస్తారు. 50 మంది కార్మికుల వరకు రిజిస్ట్రేషన్, లైసెన్సులు లేకుండా యజమానులకు మినహాయింపు ఇచ్చారు. చట్ట సవరణ ద్వారా ఆటవిక రాజ్యానికి ఇది దారితీస్తుంది. ప్రతిఏటా వివిధ చట్టాల ప్రకారం యజమానులు వివిధ శాఖలకు పంపే 26 రకాల యాన్యువల్ రిటర్న్‌లను నిలుపుదల చేస్తూ చట్ట సవరణ తెచ్చారు. దీనిద్వారా చట్టాలను ఉల్లంఘించే ఏ సంస్థ యాజమాన్యం చట్టానికి దొరక్కుండా తప్పించుకునే అవకాశం కల్పించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, సంక్షేమం, ఆరోగ్యం, సేఫ్టీ, విశ్రాంతి, పనిగంటలు, వారాంతపు సెలవులు, వేతనంతో కూడిన సెలవులు, బోనస్, ఫ్రెంజ్ బెనిఫిట్స్ (రిటైర్‌మెంట్ బెనిఫిట్లు) అత్యధిక శాతం కార్మికులకు నిరాకరించారు. ◆

కళలకు ప్రాణం పోసి..!



బ్రాండ్ అంబాసిడర్ బియ్యపు ● కలంకారీకి పెరుగుతున్న ఆదరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

దక్షిణ కైలాసంగా, సద్యోముక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తికి కళల కాణాచిగా పేరుంది. పురాతన కాలం నుంచి ఇక్కడ సాంప్రదాయ కళలను వృత్తిగా ఎంచుకొని ఎందరో మహానుభావులు ఆ వత్తికే వన్నె తీసుకొచ్చారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు వారి వారసులు సాంప్రదాయ కళలను కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే కాలక్రమేణా, పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలాన సాంప్రదాయ కళలు మరుగున పడే ప్రమాదం ఏర్పడింది. ఈ తరుణంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పురాతన సాంప్రదాయ కళలకు తిరిగి ప్రాణం పోసేందుకు నడుం కట్టారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తికి ఖ్యాతి తీసుకొచ్చిన కలంకారీ, కోయబొమ్మల తయారీ, చేనేత వస్త్ర రంగంపై ప్రత్యేక దృష్టి సారించి కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులను దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ప్రమోట్ చేస్తూ ఖ్యాతిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

" ఎప్పుడొచ్చాం కాదన్నా..బుల్లెట్టు దిగిందా..! లేదా.." అన్న పోకిరి సినిమా డైలాగు మాదిరిగానే ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందిన మర్నాడు నుంచే శ్రీకాళహస్తి ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేలా కలంకారి, చేనేత వస్త్రాలపై, కొయ్యబొమ్మలపై కళాఖండాలు వేయించి ముక్కంటి దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేసే ప్రముఖులకు వాటిని బహుకరిస్తూ, వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ముందుకు పోతున్నారు. ఈ నేపథ్యంలోనే కలంకారి, చేనేత, కొయ్య బొమ్మల ఉత్పత్తులకు దేశీయంగానే కాకుండా విదేశాల నుంచి కూడా ఆఫర్లు వస్తుండడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆయా రంగంలో పనిచేస్తున్న కళాకారులకు



చేతినిండా పని దొరుకుతోంది.

ఎమ్మెల్యే చొరవతో 'హ్యాండీక్రాఫ్ట్ విలేజ్'

శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రమాణం చేసిన మర్నాడు నుంచే శ్రీకాళహస్తి ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేందుకు ముందడుగు వేశారు. ఇందులో మొదటిది స్వర్ణముఖి నది సుందరీకరణ. ఈ సుందరీకరణ పనుల్లో భాగంగా కరకట్టకు ఇరువైపులా హ్యాండీక్రాఫ్ట్ షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసి స్థానిక కళాకారులు ఉత్పత్తి చేసిన కళాఖండాలను అమ్ముకునే అవకాశం కల్పించారు. ప్రస్తుతం నది సుందరీకరణ పనులు మధ్య దశలో ఉన్నాయి. పనులు పూర్తయితే ముక్కంటి దర్శనార్థం విచ్చేసే భక్తులు కరకట్ట వెంబడి ఏర్పాటుచేసిన హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్ లో వారికి నచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. తద్వారా స్థానిక కళాకారులకు మార్కెటింగ్, ఆదాయం రెండూ లభించనున్నాయి. అదేవిధంగా ప్రాచీన సంప్రదాయ కళలను కాపాడుకోవడమే



లక్ష్యంగా ముందుకు సాగుతున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి పలమనేరు తరలిపోతున్న హ్యాండ్ క్రాఫ్ట్ విలేజిని ఏర్పేడులో ఏర్పాటు చేసేందుకు గట్టి ప్రయత్నమే చేసి విజయవంతమయ్యారు. ప్రస్తుతం హ్యాండీక్రాఫ్ విలేజ్ కు స్థల సమీకరణ పనులు పూర్తికాగా స్టాల్స్ ఏర్పాట్లు ఇకపై జరగనున్నాయి. సాంప్రదాయ కళలను ప్రమోట్ చేయడంలో భాగంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తికి విచ్చేసే ప్రముఖుల ముందుకు కలంకారి, చేనేత వస్త్రాలు ధరించి, కొయ్య బొమ్మల ఉత్పత్తులతో వస్తుండటం గమనార్హం.

ఊరూరా కలంకారి కార్మికులు

స్థానిక ఎమ్మెల్యే చొరవతో కలంకారి విద్యకు ప్రాధాన్యత పెరుగుతుండడం, ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుండడంతో కలంకారీని ఉపాధిగా ఎంచుకొని, ఎంతోమంది కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎమ్మెల్యే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్న యోచనలో కొందరు కార్యకర్తలు ఊరూరా ఎమ్మెస్సార్ కలంకారీ పేరిట షాపులు ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారిలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడైన షేక్ సలీం ఒకరు. సలీం శ్రీకాళహస్తి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో కలంకారి షాపులు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 500 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులను తానే స్వయంగా కొనుగోలు చేసి బాసటగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు ఎమ్మెస్సార్ కలంకారి విద్యను పరిచయం చేసి యువతి, యువకులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నారు.



ఉన్న ఊరు-కన్న తల్లికి పేరు



ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది. ఆ కన్నతల్లికి పేరు తీసుకురాకపోతే ఎంత అభివద్ధి చేసినా నిష్ప్రయోజనం. అందుకే ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తి ప్రాశస్థ్యాన్ని ప్రపంచానికి చాటేందుకు నేనే రాయబారి పాత్ర పోషిస్తున్నా. గత పాలకులు దోచుకోవడం తప్ప, శ్రీకాళహస్తికి, ప్రాచీన కళలకు ఖ్యాతి తెచ్చే పనులు చేయలేకపోయారు. నేను ఆ దిశగా ముందడుగు వేయడం సంతోషాన్నిస్తోంది.

- బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తి, ఎమ్మెల్యే

ఆయన ఆలోచనలు ఆచరణలో..!



ప్రాచీన కళలకు ప్రాణం పోయాలన్న ఎమ్మెల్యే ఆలోచన చాలా గొప్పది. అందుకు తగ్గట్టుగానే ఆయన సాంప్రదాయ కళలకు ప్రాధాన్యత తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు నా వంతు కషి చేస్తున్నా. ప్రస్తుతం శ్రీకాళహస్తి పట్టణంతోపాటు కొన్ని గ్రామాల్లో ఎమ్మెస్సార్ కలంకారి వర్క్ జరుగుతోంది. భవిష్యత్తులో అన్ని గ్రామాలకు విస్తరిస్తా.

- షేక్ సలీం, ఎమ్మెస్సార్ కలంకారి నిర్వాహకుడు

ప్రగతి నిరోధక సంకెళ్లు

కార్మికుడా..! శ్రామికుడా..!
కనబడలేదా నీకక్కడ
పని'గంట'ల గణ గణలు
విశ్రమించని జాగరణలు
ఎన్నాళ్ళు ? ఇంకెన్నేళ్ళు ?

బడా బాబుల డాబులకోసం
పెత్తందారుల విలాసాల కోసం
దళారీల కులాసాల కోసం
నిత్యం ప్రమిదై..సమిధై
ఎన్నాళ్ళు ? ఇంకెన్నేళ్ళు ?

దేశ ప్రగతికి పునాదులౌతూ
నవ సమాజానికి నిచ్చెనలేస్తూ
ప్రపంచీకరణానికీ పల్లకీమోస్తూ
చాలీచాలని వేతనాలతో
ఎన్నాళ్ళు ? ఇంకెన్నేళ్ళు ?

బాధ్యతలకై నిలబడుతూ
పొట్టకూటికై పరిగెడుతూ
శ్రమ దోపిడికి గురౌతూ
ఎదిరించలేక బానిసౌతూ
ఎన్నాళ్ళు ? ఇంకెన్నేళ్ళు ?

ఉదయించే సూర్యుడి సాక్షిగా
పడిలేచే కడలి కెరటం సాక్షిగా
చిందిస్తున్న నీ స్వేదం సాక్షిగా
హక్కులకై నిలబడి కలబడు
పోతే పోయేదేమి లేదు
ప్రగతి నిరోధక సంకెళ్ళు తప్ప

- కయ్యూరు బాలసుబ్రమణ్యం
7780277240

పూర్ణచక్రం

కాళ్ళతో తొక్కినా
కరెంటు మోటరెక్కినా
బాధలన్నీ మరిపించే
బతుకు మిషనే ఊపిరి
దారమే ఆధారంగా
కుట్టు పట్టాలపై సర్కస్ చేసి
ఇంటిల్లిపాది పూటెల్లదీసే
ఆకలి సైనికుడను.

తాన్లను చీల్చే కత్తెరతో
పేలికలను కలిపే సూదులతో
స్వైరవిహారం చేస్తూనే
రోజు రాజీ పడుతుంటా.

సమస్యల టాకాలను
గోర్లతో చీర్మాయించిన
వేలకొలది కత్తిరింపులతో
వేళ్ళకు కాయలు కాసినా
నరాలలో నారాజు నిండినా
నాగరికతతో సయ్యంటూ
కొలతలు పట్టుకు వ్రేలాడ్తా.

తొలి ఇస్త్రీగీతకు ప్రతినిధిగా
చిక్కు ముడుతలెన్నో చేధిస్తా
తేనెటీగలై వాలే
ఫ్యాషన్ ప్రేమికులకు
నా దర్జీ ప్రియత్వంతో
దర్జా దర్పాన్ని బహుకరిస్తా.

పనిముట్ల ఉసురు తీసేసిన
మోడ్రన్ మార్టుల మార్కెట్
పస్తులతో పల్టీ కొట్టిస్తుంటే
ఆసరా ఆయిల్ లేని జీర్ణచక్రం
పూర్ణ చక్రమై కదిలేదెట్లో...?

డాక్టర్ మండలస్వామి,
9177607603

వన కాంతలు

గిరిశిఖర కీర్తి కాంతలు
వన మయూఖాలు
ఏటి గట్టు సొగసును నింపుకున్నరెళ్ళపూల అందాలు
నీటి పరవళ్ళ నిగారింపుల నడకలు
ప్రత్యేక చీరకట్టులో మెరిసేటి కాంతి పుంజాలు ..
జానపదాలను ఆస్వాదిస్తూ..
ఆడిపాడే స్వేచ్ఛా పిపాసులు
సహజసిద్ధ అలంకరణల గోరింట రంగవల్లులు
మోదుగ పువ్వుల పోలికలో మెరిసే కాంతలు...
అగ్నిపునీతకి అక్క చెల్లెళ్ళు
గుండెల నిండా ఆరని గాయాలను
మోసే విప్లవ వారథులు
గుడిసెలనే వినీలాకాశంలో
వెన్నెలను కురిపించే చందమామలు
గుక్కెడు గంజికోసం
రక్తాన్ని సైతం ఆరబెట్టే చకోరిలు
అరచేతిలో ఎడారి సైకతం మోస్తున్న ..
అజంతా కాల్పనికలు
నీటిలో .. ముగ్ధ మనోహర కలువలు
నీలిమేఘ పరిమళాలు
మాండలిక పారిజాతాలు
సకల భారతావనికి నిర్మలత్వ ప్రతీకలు
నిర్విరామ.. ఉదయకిరణాలు
అరణ్యాన సిరి చందనాలు
భ్రాంతి నిండిన బతుకులు
క్రాంతి సోకని నిరంతర శోకాలు
రాతిలో తేమని ఒడిసి పట్టే నిరంతర శ్రమజీవులు
స్వేద ధారను నమ్ముకున్న మానధనులు!

- ప్రభాజ్యోత్స్న 94925 88072

అరుణతార...కష్టజీవుల ధృవతార

(ఆంధ్రలో సీనియర్ కమ్యూనిస్టు, సుందరయ్య గారి సహచరుడు అమరజీవి కంభంపాటి సత్యనారాయణ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఆయన గురించి రాసిన భాగమిది. ఆ పుస్తకం కోసం ఆయన సుందరయ్యగారిని ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేశారు. పుస్తక రచనలో సలహాలు తీసుకున్నారు. కంభంపాటి మృతి అనంతరం సుందరయ్యగారు ఆ పుస్తకాన్ని ఆవిష్కరించిన సంగతి తెలిసిందే)

పుచ్చలపల్లి సుందరయ్య 1913లో జన్మించారు. స్వగ్రామం నెల్లూరుజిల్లా అలగానిపాడు. చిన్నప్పుడే తండ్రిపోవడం వల్ల, బావగారింట్లో ఉండి చదువుకొనేవారు. 1921–30 మధ్య ప్రైవేట్ ట్యూషన్ చెబుతున్న టీచర్ వెంకటరత్నంగారి వల్ల వీరికి తెలుగుభాష మీద అభిమానం పెరిగింది. దానిని అభివృద్ధి చేసుకోవడంతో భోగరాజు నారాయణమూర్తి 'విమలాదేవి' 'రాయచూరు యుద్ధం", 'తిమ్మరుసు' మొదలైన చారిత్రక నవలలు చదవడంతో స్వాతంత్ర్య యోధుల మీద భక్తి శ్రద్ధలు ఏర్పడ్డాయి. వేమన పద్యాలు, సుమతీ శతకం కంఠస్థం చేయడంతో సాంఘిక సమానత్వ భావాలంకురించాయి. నియమబద్ధ జీవితానికి పునాదులేర్పడ్డాయి. రాజమండ్రిలో వీరి బావగారు సెషన్స్ జడ్జిగా ఉన్నప్పుడు 1924–25లో పందిరి మల్లిఖార్జునరావుగారితో పరిచయం ఏర్పడింది. వారి సలహానుసరించి కొమర్రాజు లక్ష్మణరావుగారి భారతదేశ చరిత్ర గ్రంథాలు, చిలుకూరి వీరభద్రరావుగారి ఆంధ్రుల చరిత్ర, వీరేశలింగం, చిలకమూర్తి లక్ష్మీనరసింహంగార్ల గ్రంథాలు చదవడంతో పై భావాలు దృఢపడ్డాయి. 1925లో చిత్తరంజన్‌దాసు మరణించారే వార్త విని, కాంగ్రెస్‌ను గురించీ, అది నడిపే పోరాటాన్ని గురించీ తెలుసుకోవాలని కుతూహలపడ్డారు. రోజూ ఆంధ్ర దినపత్రిక చదవడం ప్రారంభించారు. 1919లో డయ్యరు సేనాని జలియన్‌వాలాబాగ్‌లో జరిపిన మారణహోమాన్ని గురించి కాంగ్రెస్ విచారణ కమిటీ ప్రకటించిన రిపోర్టు తెలుగులో వెలువడింది. అది చదివి బ్రిటిష్ పాలనను ఏవగించుకోసాగారు. 1925 డిసెంబరులో ఒక వ్యక్తిగత విప్లవవాద గ్రూపులో చేరారు. తరువాత గాంధీజీ ఆత్మకథ చదివారు. వారి సంపాదకత్వం కింద వెలువడుతున్న 'యంగ్ ఇండియా' వారపత్రిక కూడా చదవసాగారు. అప్పటి నుంచి ఖద్దరు ధరించడం ప్రారంభించారు. సాధ్యమైన, తక్కువ అవసరాలతో జీవితాన్ని నియబద్ధంగా గడపడానికి కృషి చేశారు. క్రమంగా, ఇతర భావ తరంగాలు వీరి ఆలోచనల్ని పదును పెట్టాయి. 1926లో మద్రాసులో నాల్గవఫారం చదువుతున్నప్పుడు సావర్కార్ జీవితాన్ని గురించి చదివి ఉత్తేజం పొందారు. భారతీయ సంస్కృతిపై పాశ్చాత్య దేశాల్లో అనేక ఉపన్యాసాలిచ్చిన స్వామి వివేకానందం రచనల్ని చదివి, స్వదేశాభిమానాన్ని, స్వయం శిక్షణను అలవరుచుకున్నారు. తిలక్ మాండలేజైల్లో రచించిన 'గీతా రహస్యం' వీరికి కర్తవ్య ప్రబోధం చేసింది. "నేను చదువుకొంటున్న హైస్కూల్లో గీతా రహస్యం మీద నేనిచ్చిన ఉపన్యాసం విని విద్యార్థులూ, ఉపాధ్యాయులూ మెచ్చుకున్నారు" అని ఒక ఇంటర్వ్యూలో అన్నారాయన 1927లో జవహర్‌లాల్‌నెహ్రూ రష్యా నుంచి తిరిగివచ్చి, ఆ దేశంలోని సోషలిస్టు వ్యవస్థను గురించి ధారావాహికంగా రాసిన వ్యాసాలు వీరిలో మొట్టమొదటిసారిగా సోషలిస్టు బీజాలు నాటాయి. 1927లో మద్రాసులో జరిగిన కాంగ్రెస్ మహాసభ సంపూర్ణ స్వాతంత్ర్యం తన ధ్యేయమని తీర్మానించడం, మరుసటి సంవ త్సరం మద్రాసులో సైమన్ కమిషన్‌కి వ్యతిరే కంగా జరిగిన హర్తాళ్, బహిరం గసభ, ఇవన్నీ సుందరయ్య గారిలో స్వాతం త్ర్యేచ్ఛ ను ఇనుమడిం పజేశాయి. ఆరోజు వీరి హైస్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థులూ హర్తాళ్‌లో పాల్గొన్నారు. మద్రాసులో చదువుకొంటున్న రోజుల్లో సుందరయ్యగారు ప్రతియేడు వేసవి సెలవుల్లో స్వగ్రామం వెళ్లేవారు. అలా వెళ్లినప్పుడల్లా సొంత పొలంలో కూలీలతో కలిసి వ్యవసాయ పనులు చేసేవారు. స్కూల్ ఫైనల్ పాసయ్యాక 1929లో వీరు మద్రాసు లయోలా కాలేజీలో ప్రవేశించారు. ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు కొంతమంది తెలుగు విద్యార్థులతో కలిసి సోదర సమితిగా ఏర్పడి వ్యాయామం, గ్రంథపఠనం, ఖద్దరు విక్రయం మొదలైన కార్యక్రమాల్లో పాల్గొనేవారు. బొంబాయి నుంచి వెలువడే యంగ్ లిబరేటర్ పత్రికకు ఇరుతలతో కలిసి చందాదారుల్ని చేర్పించారు. అప్పుడే 'కమ్యూనిస్టు ప్రణాళిక',, 'కూలిపని– పెట్టుబడి' మొదలైన మార్క్సిస్టు గ్రంథాలు కూడా చదివారు. ఆనాటి నుండి కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేయడానికి నిశ్చయిం చుకున్నారు.

మీరట్ జైల్లో ప్రారంభమైన కమ్యూనిస్టు కుట్రకేసు విచారణను గురించిన వార్తలు ప్రతిరోజూ పత్రికల్లో వెలువడుతుండేవి. ఆ కేసులో ముద్దాయిలు ప్రాసిక్యూషన్ మీద విసురుతున్న సవాళ్లు, కమ్యూనిజాన్ని గురించి ప్రాసిక్యూషన్ చెప్పే అబద్ధాలకు గూబగుయ్యిమనేటట్లు జవాబులు చెప్పడం, తమ ధ్యేయాన్ని గురించీ, విధానాన్ని గురించీ నిర్మొహమాటంగా బల్లగుద్ది చెప్పడం ఇవన్నీ సుందరయ్యగారి ఆలోచనల్ని పదునుపెట్టాయి. ఒకరోజున విద్యార్థి గాంధీ టోపీతో క్లాసుకు వచ్చి కూర్చున్నాడు. అది చూసి ఒక కాథలిక్ ప్రొఫెసర్ ఆ విద్యార్థిని బయటికి పంపించేశాడు. మరునాడు విద్యార్థులందరూ గాంధీ టోపీలతో క్లాసుకు ప్రత్యక్షం, అది చూసి ప్రొఫెసర్ క్లాసును సస్పెండ్ చేశాడు. వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. సోదర సమితి సభ్యులు ఇతర విద్యార్థులతో చేతులు కలిపి, సమ్మెకు పిలుపునిచ్చారు. ఇదంతా గమనిస్తున్న ప్రిన్సిపాల్ తెలివిగా, నోటీసుబోర్డులో ఎవరికి తోచిన టోపీలు వారు ధరించవచ్చునని ప్రకటించాడు. విద్యార్థులకు ఇదొక ఘన విజయం. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా, సుందరయ్య అలగానిపాడు వెళ్లారు. అక్కడ వ్యవసాయ కార్మికులలో పనిచేయడానికి 1930 వేమన జయంతినాడు అవర్ణులకు, సవర్ణులకు కలిపి పంక్తి భోజనం ఏర్పాటు చేశారు. సవర్ణులు సుందరయ్యగారికి దగ్గర బంధువులు దీనిని సహించలేక హరిజనుల్ని రానియ్యకుండా ఆపుచేశారు. భూస్వాముల ఈ చర్యకు అసమ్మతిగా సుందరయ్య రెండురోజులు నిరాహారవ్రతం చేశారు. అదిపేద ప్రజలలోనూ, హరిజనులలోనూ ప్రత్యేక అభిమానం కలిగించింది. నిరాహారదీక్ష పూర్తికాగానే సోదర సమితి పిలుపు మీద ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడానికి పశ్చిమగోదావరి జిల్లా వెళ్లారు. భీమవరం తాలూకాలో రెండుచోట్ల చట్టధిక్కారం చేశారు. దిరుసుమర్రు వలంటీర్ శిబిరానికి వచ్చి, అక్కడ వలంటీర్ కెప్టెన్‌గా పనిచేశారు. చట్టధిక్కారానికి పాల్పడినాడని భీమవరం సబ్‌కలెక్టర్ 1930 జూన్ 16న సుందరయ్యగారికి రెండేళ్లు కఠిన శిక్ష విధించారు. వీరికప్పుడు 17 ఏళ్లు మాత్రమే. మైనరు కావడం చేత తంజావూరులో బాల నేరస్థుల్ని నిర్బంధించే బోర్‌స్టర్స్ జైలుకు పంపించారు. ఆ జైల్లో పరిస్థితులు అతి నికృష్టంగా వుండడం చూసి మరికొందరితో కలిసి నిరాహార వ్రతం చేశారు. అయిదో రోజున జైలు వార్డన్లు ఇనుప పట్కారుతో నోటిని తెరిచి గొంతులో గంజిపోశారు. తరువాత 24 గంటలూ ఒంటికొట్లో నిర్బంధించారు. రెండు నెలల తరువాత తిరుచినాపల్లి జైలుకి మార్చారు. తిరిగి తంజావూరు బోర్‌స్టర్స్ జైలుకి మార్చారు. అక్కడ మళ్లీ నిరాహారదీక్ష ప్రారంభించడం వల్ల రాజమండ్రి జైలుకు మార్చారు. ఆ జైల్లోని ఇతర రాజకీయ ఖైదీలతో రష్యా విప్లవాన్ని గురించి, అలాంటి విప్లవాన్నే మన దేశంలో కూడా నడపడం గురించీ చర్చలు జరిపేవారు. రాజమండ్రి జైలులో లాహోరు కుట్రకేసు ఖైదీలు శివవర్మ, విజయకుమార్ సిన్హాలతో వీరికి పరిచయమైంది. వారిది హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ, సోషలిజం సాధనకై వ్యక్తిగత విప్లవాద చర్యలను చేపట్టినవారు. అయితే గాఢమైన దేశభక్తి, అపారమైన ధైర్య సాహసాలు గలవారు. అదే సమయంలో తమ ఉద్యమంలో ద్యోతకమైన బలహీనతలు, అజాగ్రత్త వల్ల కలిగిన నష్టాలు కూడా వారు వివరించారు. ఆ సమాచారం సుందరయ్య గారికి ఎంతగానో తోడ్పడింది. శివవర్మ తన విప్లవ జీవితంలో ఎలా రహస్యంగా పనిచేసిందీ, జరిగిన పొరబాట్లు, విప్లవకారుల్లోని ధైర్యసాహసాలు అన్నీ వర్ణించి చెప్పేవారు. శిక్షాకాలం పూర్తి కాకముందే సుందరయ్యగారు గాంధీ – ఇర్విన్ ఒడంబడిక ప్రకారం 1931 మార్చి 20వ తేదీన విడుదలయ్యారు. అప్పుడు వీరి బావగారు బెంగుళూరులో సెషన్స్ జడ్జిగా ఉండేవారు. అక్కడ 'సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరంలో ప్రవేశించారు. అప్పటికి సత్యాగ్రహ పద్ధతిపై వీరికి నమ్మకం పూర్తిగా పోయింది. 'ఒకసారి ఒక హరిజన స్త్రీ నా దగ్గరకొచ్చింది. డాక్టర్లు మాత్రమే చేయగల చికిత్స నన్ను చేయమని ఆమె అమాయకంగా బ్రతిమాలింది. నేను ప్రథమ చికిత్స మాత్రమే చేయగలనన్నాను. వైద్యం నాకు తెలియదన్నాను. ఎంత చెప్పినా ఆమె వినలేదు. నెల్లూరులో ఒక డాక్టరు పేరు చెప్పి, ఆయనకు ఉత్తరం రాసి ఇస్తానన్నాను. రైలు ఖర్చులు కూడా ఇస్తానన్నాను. ఆమె ససేమిరా వినలేదు. ఆమె రొమ్ములో ఒక పెద్ద పుండు వున్నట్లు స్పష్టమైంది. అందులోంచి చీము విపరీతంగా పైకొస్తుంది. నేను వేడినీళ్లు కాచి శుభ్రమైన దూదితో పుండు కడిగేసి, గుడ్డతో కట్టుకట్టాను. ఆమె సంతృప్తి చెంది వెళ్లిపోయింది. మళ్లా నా దగ్గరకు రాలేదు" అని నాతో అన్నారు. సుందరయ్యగారి కార్యకలాపాలను గురించి విని అమీర్ హైదర్‌ఖాన్ 1931లో ఆయనను కలుసుకోవడానికి వెళ్లారు. తనను కమ్యూనిస్టుగా పనిచేయమని సలహా ఇచ్చారు. తాను బి.ఎ పూర్తి చేస్తానని తల్లికి మాట ఇచ్చానని, అది పూర్తికాగానే తన కాలాన్ని కమ్యూనిస్టు ఉద్యమంలో గడుపుతానని చెప్పారు. కానీ బెంగుళూరులో 1931లో ఆరుమాసాలు మాత్రమే చదివి, ఆ చదువు వల్ల ప్రయోజనమేమీ ఉండదనుకొని చదువుకు స్వస్తి చెప్పి తిరిగి అలగానిపాడు వెళ్లారు. ఒకరోజున నెల్లూరు నుంచి వీరెరిగిన దువ్వూరి బలరామిరెడ్డి, చుండిజగన్నాథం, మరికొందరు అలగానిపాడు వచ్చారు. వీరు స్వాతంత్ర్యోద్యమంలో జైళ్లకు వెళ్లి, విడుదలై వచ్చాక వ్యక్తిగత విప్లవవాదాన్ని చేపట్టినవారు. సుందరయ్యగారిని కూడా తమ వెంట తీసుకుపోవాలనుకొని వచ్చారు. వీరి మధ్య దీర్ఘ చర్చలు జరిగాయి. వ్యక్తిగత విప్లవవాదం సరైనది కాదని ఎంత వాదించినా వారు వినలేదు. చివరకు వారు లాభం లేదని తిరిగి వెళ్లిపోయారు. అంతకు రెండేళ్లు ముందే సుందరయ్యగారికి వ్యక్తిగత విప్లవాదం పట్ల నమ్మకంపోయింది. కార్మిక, కర్షక పోరాటాలను నడపడమొక్కటే స్వాంత్ర్య సాధనకు మార్గమని ఆయన నమ్మారు. కొన్నాళ్ల తరువాత అలగానిపాడు విడిచిపెట్టి ఎక్కడెక్కడ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి అవకాశాలున్నాయో కనుగొనడానికి 1933–34 మధ్య ఆంధ్ర జిల్లాలు పర్యటించారు. తన జైలు మిత్రుల ద్వారా, సోదర సమితి సభ్యుల ద్వారా ఒక్కొక్కరినే కలుసుకొని మాట్లాడసాగారు. వారిలో మల్లికార్జునరావు, పెన్మెత్స సూర్యనారాయణ, పెన్మెత్స అనంతరం, పశ్చిమ గోదావరిలో ఉద్దరాజు రామం, అల్లూరి సత్యనారాయణ, తనికరెళ్ల వెంకట చలపతి, కలిదిండి సుబ్రహ్మణ్యం, కృష్ణాజిల్లాలో మద్దుకూరి చంద్రశేఖరరావు, చలసాని వాసుదేరావు, చలసాని జగన్నాథరావు, కొసరాజు శేషయ్య, కాట్రగడ్డ నారాయణరావు, గద్దె లింగయ్య, గుంటూరుజిల్లాలో పోలేపెద్ది నరసింహమూర్తి, జొన్నలగడ్డ రామలింగయ్య,



పెండ్యాల లోకనాథం, ప్రతాపరామ సుబ్బయ్య, నెల్లూరు జిల్లాలో బస్వారెడ్డి శంకరయ్య మొదలైనవారు. ఈ కార్యక్రమం కొనసాగిస్తూనే వీరు అలగానిపాడుతో సంబంధం వదులుకోలేదు. 1934లో అక్కడ వ్యవసాయ సంఘాన్ని స్థాపించారు. 1934 సెప్టెంబరులో సుందరయ్యగారు బెజవాడలో ఒక సమావేశం ఏర్పరిచారు. దానికి వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు వచ్చారు. వారందరూ 'కమ్యూనిస్టు ప్రణాళిక' ఏమిచేయాలి? "రాజ్యాంగ యంత్రం – విప్లవం', 'వామపక్ష కమ్యూనిజం' 'కూలిపని – పెట్టుబడి' మొదలైన గ్రంథాలూ, మీరట్ కుట్ర కేసులో కమ్యూనిస్టు నిందితులిచ్చిన సంయుక్త ప్రకటన అధ్యయనం చేసేవారు. ఇవన్నీ అచ్చులో కాక సైక్లోస్టైల్‌లో కొన్ని, రాతలో కొన్ని వుండేవి. వీటిలో సుందరయ్యగారు అనువదించినవి 'కమ్యూనిస్టు ప్రణాళిక' 'రాజ్యాంగ యంత్రం – విప్లవం', 'ఏమి చేయాలి? "వామపక్ష కమ్యూనిజం" చివరి గ్రంథాన్ని నండూరి ప్రసాదరావుగారు కూడా అనువదించారు. మీరట్ ప్రకటనలోని వేర్వేరు భాగాలను వేర్వేరు వ్యక్తులు అనువదించారు. పై సమావేశం ఏడుగురితో ఒక రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకొంది. పోలేపెద్ది నరసింహమూర్తి, కొసరాజు శేషయ్య, మద్దుకూరి చంద్రశేఖరరావు, చలసాని వాసుదేవరావు, అల్లూరి సత్యనారాయణ, తనికెళ్ల వెంటకచలపతి, సుందరయ్య. బెజవాడ సమావేశం, రాష్ట్ర మంతటా కూలి రక్షణ సమితుల్ని ఏర్పరిచి వాటి ద్వారా కార్మికుల్లో పనిచేయాలనీ, తెలుగులో ఉన్న మార్క్సిస్టు గ్రంథాల ద్వారా యువతీయుకుల్లో కమ్యూనిస్టు చైతన్యం కలిగించాలనీ తీర్మానించింది. ◆



శ్రీనివాసా గోవిందా..!

- అటవీ కార్మికుల్లో కొందరికే పర్మినెంట్
- మరికొందరేమో న్యాయం కోసం రిలే దీక్షలు
- కళ్యాణకట్ట సిబ్బందికి రెగ్యులరైజేషన్ !
- పారిశుద్ధ కార్మికులేమో మెరుపు సమ్మె
- టిటిడి కార్పొరేషన్‌లో విలీనం కోసం పట్టు
- లడ్డూ, దర్శనం, గ్రాట్యుటీలాంటివీ కొందరికే
- ఇదీ టిటిడిలో కార్మికుల పట్ల వివక్ష

ప్రజాశక్తి- తిరుపతి

నిత్యం ధర్మోరక్షతి రక్షిత: అని ప్రచారం చేసే తిరుమల తిరుపతి దేవస్థానంలో ధర్మం గాడితప్పుతోంది. అధర్మం రాజ్యమేలుతోంది. అయిన వారికి ఆకుల్లో..కానివారికి కంచాన అన్న చందంగా పాలకపెద్దల తీరు మారుతోంది. దశాబ్దాల తరబడి ఆ శ్రీనివాసుని సేవకే అంకితమవుతున్న కార్మికుల పట్ల అడుగడుగునా తీవ్ర వివక్షను చూపుతూనే ఉన్నారు. చేసేది ఒకటే పని అయినప్పటికీ తనకు అనుకూలంగా ఉన్నవారినేమో పర్మినెంట్ చేస్తున్నారు. మరికొందరినేమో వీధుల్లోకి నెట్టేస్తున్నారు. ప్రశ్నిస్తే వారిపై కక్ష సాధింపుచర్యలకు దిగుతున్నారు. అధికార నేతల్ని ప్రసన్నం చేసుకున్న వారినేమో అందలం ఎక్కిస్తున్నారు. నిలదీసిన వారిపట్ల నిర్దయగా వ్యవహరిస్తున్నారు. నిరసన తెలిపితే 'ఎస్మా' అని భయపెడుతున్నారు. నిత్యం కాంట్రాక్టర్లకు లబ్దిచేకూరుస్తూ, కార్మికలోకానికి తీరని కష్టాన్ని, ఆవేదన నింపుతుండటం గమనార్హం.



అటవీకార్మికుల ఆకలికేకలు కనిపించడం లేదా?

తిరుపతి, తిరుమలలోని శేషాచల కొండలు పచ్చగా..శోభాయమానంగా, ఆహ్లాదకరంగా, భక్తులకు, యాత్రికులకు కనువిందు చేస్తున్నాయంటే అందులో అటవీ కార్మికుల శ్రమే ప్రధానంగా దాగుందనడంలో అతిశయోక్తికాదు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా టిటిడి అటవీ విభాగంలో 362 మంది పనిచేస్తున్నారు. ఇప్పటికి మూడుమార్లు టిటిడి పాలకమండలిలో వారిని రెగ్యులరైజ్ చేయాలని తీర్మానాలు చేసింది. అయితే వాటిని అమలు చేయకుండా ఏళ్లతరబడి సాగదీస్తూనే వచ్చింది. అయితే ఇటీవల వారిలో తమకు అనుకూలంగా ఉన్న 162 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేసింది. మిగిలిన 162 మందిని పక్కనబెట్టింది. 2019లో టీటీడీ బోర్డు చేసిన తీర్మానాన్ని అమలు చేయకపోవటాన్ని ప్రశ్నిస్తూ, రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా వివక్ష చూపుతోంది. 2021 వ సంవత్సరంలో వరద తాకిడికి గురైన తిరుపతిని సందర్శించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టిటిడి అటవీ కార్మికులతో పాటు , టిటి కాంట్రాక్టు వర్కర్లకూ భరోసానిచ్చారు. ఆ హామీ 24 గంటల్లో అమలవుతుందని ప్రకటించారు. కానీ నేటికీ అమలుకాలేదు. ఇలా తమకు చేస్తున్న అన్యాయాన్ని నిలదీస్తూ 162 మంది అటవీకార్మికులు చేపట్టిన రిలేదీక్షలు దాదాపుగా 950వ రోజుకు చేరుకుంటోంది. అయినా ఫలితం లేకపోవడం గమనార్హం.

కార్మికులపై 'ఎస్మా' నా ?

టిటిడి అటవీ కార్మికులతో పాటు కళ్యాణ కట్ట కార్మికుల్లోనూ కొందరిని ఇటీవలే రెగ్యులరైజ్ చేశారు. అలాగే టిటిడి అనుబంధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న 2000 మంది కార్మికులను టిటిడి కార్పొరేషన్‌లో విలీనం చేసుకుంది. వారికి ఉద్యోగ భద్రతతో పాటు, శ్రీవారి దర్శనం, రాయితీతో కూడిన లడ్డూలు, గ్రాట్యుటీ, పిఎఫ్, రూ 5లక్షల ప్రమాద బీమా, ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు 17 రకాల సౌకర్యాలనూ కల్పించేందుకు టిటిడి అంగీకరించింది. అయితే దాదాపు రెండున్నర దశాబ్దాలుగా భక్తుల మలమూత్రాలను శుద్ధి చేసే అత్యంత పేదలు, దళితులు, అమాయకులైన పారిశుధ్య కార్మికుల పట్ల మాత్రం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోంది. కనీస వేతన జీవో ప్రకారం కనీసం రోజుకు రూ.687లు ఇవ్వాల్సి ఉండగా టిటిడిలో మాత్రం కేవలం 300 రూపాయలకు మించకుండానే గొడ్డు చాకిరీ చేయించుకుంటోంది. తమకూ న్యాయం చేయాలని ప్రశ్నించిన పారిశుధ్య కార్మికులపై కన్నెర్ర చేసింది. వెంటనే విధుల్లోకి చేరకుంటే ' ఎస్మా ' ప్రయోగించి శాశ్వతంగా తొలగిస్తామంటూ భయపెట్టింది. నాయకులను బెదిరించి లొంగదీసుకునేందుకు సకల విధాలా ప్రయత్నించింది. అయితే రెండు రోజుల క్రితమే కంటి తుడుపు చర్యగా వారిని సముదాయించి ' కాంట్రాక్టర్లను మారుస్తాం ' అంటూ మభ్యపెడుతోందే తప్ప టిటిడి కార్పొరేషన్‌లో మిమ్మల్నీ విలీనం చేస్తామంటూ ప్రకటించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా టిటిడి తన కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు తప్పవని ట్రేడ్ యూనియన్ నాయకులతో పాటు అఖిలపక్షం నాయకులూ హెచ్చరిస్తుండటం గమనార్హం.

సిట్టింగే లేదు.. ఓన్లీ స్టాండింగ్..!

- రోగాల బారిన పడుతున్న మహిళలు
- అరకొర జీతాలు..ఆరోగ్య సమస్యలు
- షాపింగ్ మాల్స్‌లో కార్మికుల వ్యథలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

షాపింగ్ మాల్స్‌లో పని చేస్తున్న కార్మికుల పరిస్థితి వర్ణనాతీతం. సుమారు 12 గంటల పాటు నిల్చోనే విధులు నిర్వహించాలి. బాతురూమ్‌కు వెళ్లేందుకూ సమయం లేని జాబ్‌లు. అరాకొర జీతాలు, మహిళలకు భద్రత కరువు. అహర్నిశలు కష్టపడి ఆరోగ్య సమస్యలు తెచ్చుకోవడం తప్పా వేరే మార్గం లేదు. కనీసం వారి గోడును వినే నాథుడే లేకపోవడం గమనార్హం.

ధనిక, మద్యతరగతి, పేద అని తేడా లేకుండా నిత్యం ప్రతి ఒక్కరూ ఏదో ఒక షాపింగ్‌కు వస్తూనే ఉంటారు. షాప్‌లోకి వెళ్లగానే మనకు ముందు ఎదురయ్యేది, మనల్ని పలకరించేది, మనకు కావాల్సినవి అందించేది అక్కడ పని చేసే కార్మికులు. నిత్యం వినియోగదారులను నవ్వుతూ పలకరించే కార్మికులు పరిస్థితి వర్ణాతీతం. ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు 12 గంటల పాటు నిల్చోనే విధులు నిర్వహించాలి. రద్దీ షాపుల్లో కనీసం బోజన విరామానికి కూడా సరైన సమయం ఇవ్వరు. నిల్చోనే పని చేయడం వల్ల పనులో చేరిన 6 నెలలకే కాలు వాపు వ్యాధులు, మూత్రాశయ వ్యాదులు, గర్భశయ వ్యాధులు, తలతిరగడం, ఇతర వ్యాధుల బారిన పడుతున్నారు. తిరుపతిలో పెద్ద బట్టల దుకాణాలు శుభమస్తు, సిఎంఆర్, అపూర్వ, పెరుమాళ్ కంచిపట్టు, ఎంజిఆర్, జమున, కుమార్ షర్ట్, ఆర్ ఎస్ బ్రదర్స్, పసుపర్తి టెక్స్‌టైల్, బొమ్మన, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, శ్రీలక్ష్మీశ్రీనివాస షాపింగ్ మాల్, డి మార్టులు 2, పసుపర్తి సూపర్ మార్కెట్, రిలయన్స్‌మార్ట్, గోల్డ్ షాపులు ఖజానా జ్యూవెలర్సీ, మల్బర్‌గోల్డ్, జోయాలుకాస్, కల్యాణి జ్యూవెలర్సీ, భీష్మా డైమాండ్స్ అండ్ జ్యూవెలర్సీ, జిఆర్‌టి జ్యూవెలర్సీ, జెపి జ్యూవలెర్సీ, రిలయన్స్ జ్యూవలర్సీ, చందనబ్రదర్స్ జ్యూవెలర్సీ వంటి బారీ షాపులతో పాటు సుమారు 500కుపైగా



బంగారు సాపులు, 1000కి పైగా చిన్న బట్టల దుఖానాలు ఉన్నాయి. వీటిల్లో సుమారు 9 వేల మంది కార్మికులు రోజూ పని చేస్తుంటారు. అందులో సగానికి పైగా మహిళలే పని చేస్తున్నారు. మహిళా కార్మికులకు, మగవారితో పోల్చితే వేతనం తక్కువే ఇస్తున్నారు. పనులు మాత్రం ఎక్కువగా చేయిస్తారు. సరైన బాతురూమ్‌లు లేకపోవడంతో వాష్‌రూమ్స్‌కు వెళ్లేందుకు కూడా ఇబ్బందే. పైగా బాతురూమ్‌కు వెళ్లాలంటేనూ బయోమెట్రిక్ తప్పనిసరి, పైగా నాలుగు, ఐదు అంతస్థులు ఎక్కి వెళ్లాల్సి రావడంతో బాతురూమ్ సౌకర్యం ఉన్నా మహిళలు పెద్దగా వినియోగించడం లేదు. దీని వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కేరళ రాష్ట్రంలో అక్కడ ప్రభుత్వం షాపింగ్ మాల్స్‌లో పని చేసే మహిళల సమస్యలను గుర్తించి, రైట్ టు సిట్టింగ్ హక్కును కల్పించింది. ప్రతి ఒక్కరూ కూర్చొని పని చేయాలని ఆదేశించింది. కానీ ఇక్కడ ఆ అవకాశం లేకపోవడంతో 12 గంటల పాటు నిల్చోని పని చేసుకోవాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి షాపింగ్ మాల్స్‌లో చేస్తున్న మహిళలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం

తిరుపతి నగరం, పరిసర ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళా కార్మికుల సమస్యలను స్వయంగా పరిశీలించాం. కొన్ని షాపుల్లో గంటా అర్ధగంట కుర్చునే అవకాశం ఉన్నా ఎక్కువ శాతం నిల్చోనే పని చేయాలని, బాత్‌రూమ్‌లు కూడా సక్రమంగా లేవు. కొన్ని ప్రాంతాల్లో రోడ్డుపక్కనున్న పబ్లిక్ బాత్‌రూమ్స్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. మహిళలు ఎక్కువ శాతం అనారోగ్యం పాలవుతున్నారు. ఎక్కువుగా భర్త లేనివారు, భర్త వదిలేసిన వారు, కుటుంబాలను పోషించాల్సిన తప్పనిసరి పరిస్థితుల్లో షాపింగ్ మాల్స్‌లో విధులు నిర్వహిస్తున్నారు. దీని వల్ల ఇబ్బందులు భరిస్తూ పని చేస్తూ అనారోగ్యానికి గురవుతున్నారు. ఐద్వా ఆధ్వర్యంలో వారికి తరుచూ అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నాం, సంబంధిత యాజమానులను సంప్రదించి మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించి, అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం.

- ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జయంతి, సాయిలక్ష్మీ.

బతికి ఉన్న విగ్రహం

నేనొక భారతదేశాన్ని
అవును! నేనొక శిలావిగ్రహాన్ని!?
బతికి ఉన్న బతుకుదెరువు నిగ్రహాన్ని!!
రూపాయి ఎంత కర్కశమైనది?!
అది బతుక్కి యజమాని -
జీవన్యుద్ధం లో నా ప్రతి విజయము
ఫెయిల్యూర్ స్టోరీగానే !
ఇది వివక్షా ప్రపంచం -
నేనొక గౌరవింపబడుతున్న
అవమానాన్ని.
నిద్ర కళ్ళతో నైనా
నవ్వుల పూల పరిమళాలు
వొలకబోసీ వొలకబోసీ
వాడిపోతూ.. ఓడిపోతూ..
ఎందుకో..
ఒక మార్కెట్ కాఠిన్యమేదో....

నేనలా నిలబడే ఉండాలి!?
జ్యూయలరీ షాపుల్లోనో..
షాపింగ్ మాల్స్ లోనో..
ఏదైతేనేం ? ఎక్కడైతే నేం ?
నిలువుకాళ్ల సౌందర్య
దీపస్తంభాలం!
జీతం తక్కెడ లో
జీవితకాల తూకం రాళ్ళం !!
పన్నెండు గంటలో..
పదహారు గంటలో..
షిఫ్టులు షిఫ్టులుగా దేహం
నిలువుకాళ్ళ మీద
నిలువెత్తు విగ్రహంగా..!?
పీరియడ్స్ తో
నరాలు మెలితిప్పినా..
కడుపునొప్పి తో కునారిల్లినా..
చిరాకునీ..అసహనాన్ని భరిస్తూ
అలా..షోకేస్ లో డాల్ లా..
సేల్స్ గర్ల్...సేల్స్ గర్ల్...
జీవితకాల శిక్ష ఏదో కౌగిలిస్తూ...

కాలమెప్పుడూ..
యజమానినే ప్రేమిస్తుంది.
చాకిరీ పామెప్పుడూ
నన్నే కాటేస్తుంది.
వాడని ప్లాస్టిక్ పూల బతుకు
వెక్కిరిస్తుంది.
జీతం చారెడు.
పనిగంటల చాంతాడు బారెడు.
కస్టమర్స్, తోటి సేల్స్ బాయ్స్,
నమ్మిన యాజమాన్యం
చూపుల క్రూర మగాల పంటి కింద
మాంసం ముద్దగా నలిగిపోవాలి.
అప్పుడప్పుడు చీకటి చేతులు
దేహం మీద పామై పాకినా..
భయాన్ని, బాధని
మేకప్ లిప్స్టిక్ లా
మనసుకు అద్దుకోవాలి.
నా సరిహద్దుల్లో నేను
సర్దుకు పోలేక పోతే
జీతము ఒక మాయ.
జీవితము ఒక లోయ.
ఈ బతికున్న విగ్రహాలకు
ఏ హక్కులు వర్తించవు.
సరుకులు అమ్మి అమ్మి
ఇప్పుడు నేను ఒక అందమైన
అంగడిసరుకైపోవడమే
సేల్స్ గర్ల్... సేల్స్ డాల్..!?
నేనొక పవిత్ర భారతదేశాన్ని!
అవును! నేనొక
బతికి ఉన్న శిలా విగ్రహాన్ని!?

- శిఖా ఆకాష్,
9381522247.

179 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జైన్ సంఘం నేతృత్వంలో ఆదివారం స్థానిక జైన్ ప్రార్థనా మందిరంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో తిరుపతి అరవిందో కంటి వైద్యశాల వైద్యులు 179 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 90 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ మాట్లాడుతూ జైన్ సంఘం నేతృత్వంలో ప్రతి నెలా చివరి ఆదివారం ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిని తిరుపతి అరవిందో కంటి ఆసుపత్రికి తరలించి ఉచిత భోజనం, రవాణా, వసతి సౌకర్యం కల్పించి ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. జైన్ సంఘం చేపడుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అరవిందో కంటి వైద్యశాల వైద్యులు, సిబ్బందితో పాటు జైన్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


శ్రీవారిని దర్శించుకున్న ఎంఎల్‌ఎ ఆరణి

చిత్తూరుఅర్బన్: చిత్తూరు ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు ఆదివారం తిరుమల శ్రీవారిని కుటుంబ సమ్మేతంగా దర్శించుకున్నారు. ఎంఎల్‌ఎ దంపతులకు టిటిడి ఆలయ ఈఓ తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంఎల్‌ఎ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం తిరిగీ అధికారం సాధించిన జగన్ మోహ్మన్‌రెడ్డి రెండో సారి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నట్లు తెలిపారు.



శ్రమదోపిడీని నిరసిస్తూ... యావత్తు ప్రపంచ కార్మికులకు స్ఫూర్తినిస్తూ వేసిన..

ముందడుగే మేడే...



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా ఆమెరికా, యూరప్ దేశాలలో అనేక భారీ పరిశ్రమలు స్థాపించారు. ఈపరిశ్రమల్లో పనిచేసేందుకు అసంఖ్యాకంగా కార్మికుల అవసరం ఏర్పడింది. దీనితో ఉత్పత్తిరంగంలో పెట్టుబడిదారులు, కార్మికులు అని రెండు వర్గాలు ఏర్పడ్డాయి. పెట్టుబడిదారులు అధిక లాభాలకోసం కార్మికుల శ్రమను విచక్షణా రహితంగా దోచుకోవడం ప్రారంభించారు. కార్మికులతో కనీసం రోజుకు 16 గంటల నుండి 20 గంటలు పనిచేయించేవారు. పైగా పనిచేసే కర్మాగారాలలో సరియైన గాలి, వెలుతురు ఉండేవికావు. దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారు. కార్మికులు వారి శ్రమను మరచిపోవడానికి పాటలు పాడినా, విశ్రాంతి తీసుకున్నా యాజమానులు కోపోద్రిక్తులై ధిక్కార నేరం క్రింద జరిమానా విధించేవారు. ఈ దారుణ చర్యల నేపధ్యంలో కార్మికులలో క్రమక్రమంగా తిరుగుబాటు ధోరణి మొదలైంది. కార్మిక సంఘాల నిర్మాణం ప్రారంభించారు.

1764-1800 మధ్య బ్రిటన్‌లోనూ, ఆ తరువాత యూరప్‌లోనూ, ట్రేడ్ యూనియన్ల నిర్మాణం జరిగింది. అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో చైతన్యవంతులైన కార్మికులు 1806లో మెకానిక్స్ యూనియన్ పేరిట తొలి కార్మిక సంఘాన్ని స్థాపించుకున్నారు. పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని (ట్రేడ్ యూనియన్లను గుర్తించాలని) కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని, తగినంత విశ్రాంతినివ్వాలని కోరుతూ కార్మికవర్గం విప్లవ శంఖం పూరించింది.

ఆ పోరాట జ్వాలలు బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ దేశాలకు, అమెరికాలోని మిగతా ప్రాంతాలకు వ్యాపించాయి. 1818లో ఇంగ్లాండులోని స్టాల్‌పోర్టు పట్టణంలో బట్టలఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు సమ్మె ప్రారంభించారు. ప్రపంచ పరిశ్రమలకు ప్రసిద్ధిచెందిన లయాన్స్ పట్టణంలో 1831- 1834లలో కార్మికులు తిరుగుబాటు చేశారు. ఆపై 1848లో ప్యారిస్‌లో కూడా పోరాటాలు జరిగాయి. అదే సమయంలో జర్మనీ, ఆస్ట్రేలియాలోనూ కార్మికుల తిరుగుబాటు చేశారు. ఆపై 1848లో ప్యారిస్‌లో కూడా సమ్మెలు జరిగాయి. జర్మనీ, అస్ట్రేలియాలోనూ కార్మికుల తిరుగుబాట్లు జరిగాయి. 1886మే1 అమెరికాలోని చికాగోలో 18 గంటల పనివిధానం వ్యతిరేకిస్తూ 8 గంటల పనివిధానం ప్రవేశపెట్టాలని కోరుతూ పోరాటానికి దిగారు. ఆ ఉద్యమంలో అనేకమంది కార్మికులు అమరులై తమ హక్కును సాధించుకున్నారు. వారి స్ఫూర్తికి గుర్తుగా జరుపుకోనేదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే. మన దేశంలో మొట్టమొదటిసారి మద్రాసు కేంద్రంగా 1923వ సంవత్సరం మే1వ తేదీన లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందుస్థాన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. అలా మొదలై నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని దేశాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నారు.



\- వ్యాసకర్త
వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

చికాగో నగరంలో కార్మికులు చేస్తున్న పోరాటాన్ని అక్కడి పాలకవర్గం పోలీసులను ఉసిగొల్పి కాల్పులు జరిపించింది. ఆ కాల్పులలో కార్మికులు, నాయకుల శరీరంలో తుపాకి తూటాలు దిగడంతో రక్తంతో తడిసిన బట్టలు ఎర్రుపెక్కాయి. ఓ నాయకుడు రక్తంతో తడిసిన ఎర్రగుడ్డను గాలిలోకి విసిరితూ ఇదే కార్మికుల అండగా ఉండే జెండా అని నినదిస్తూ ప్రాణాలు వదిలాడు. దీంతో పోరాటం ఇంకా ఉధృత్తమై అన్ని చోట్లకు వ్యాపించింది. అప్పటి పాలకులు తప్పనిసరి పరిస్థితిలో దిగివచ్చి కార్మికుల డిమాండ్స్‌కి ఒప్పుకుని 8 గంటల పనిదినంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించారు. ఆవిధంగా వారి ప్రాణాలు అర్పించిన దినాన్ని దీక్షా దినంగా ప్రపంచమంతా ఎర్ర జెండాలు ఎగుర వేస్తారు.

అయితే నేడు మన దేశంలో మేడే దినాన్ని అపహాస్యం చేస్తున్నాయి. నేడు అధికారంలో ఉన్న పాలకులు కార్మికులు ప్రాణత్యాగం చేసి కార్మిక చట్టాలను తెస్తే నేడు కేంద్రంలోని మతోన్మాద మోడీ ప్రభుత్వం కార్మికులకు రక్షణ ఉంటున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా తెచ్చి యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకువచ్చింది. మేడేను పురస్కరించుకుని కార్మికులు ఎర్రజెండాను ఎగురవేస్తుంటే దానిని మరుగన పెట్టి కార్మికుల త్యాగాన్ని పక్కనపెట్టి నేడున్న పెట్టుబడిదారులు కార్మికులను మభ్యబెట్టడానికి రకరకాల రంగుల జెండాలు ఎగురవేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. కార్మికులు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసి హక్కులను సాధించుకున్నారో వాటిని కాలరాయడంతో నేడు దేశంలోని అన్నిరకాల కార్మికులు పని గంటలు 12 నుండి 14 గంటలు చేస్తున్న పరిస్థితి. అదే విధంగా ఎలాంటి రక్షణ లేకుండా అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్న పరిస్థితి నెలకొంది. ఎవరైనా వేతనాలు అడిగితే ఇస్తారాజ్యంగా తొలగిస్తున్నారు. అందుకే దేశంలో ఉన్న కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పిలుపునిస్తున్నది.





నిరుపయోగంగా జనరేటర్

ప్రజాశక్తి-పాలసముద్రం: అత్యవసర సమయాల్లో వినియోగించుకునేందుకు తహశీల్దారు కార్యాలయానికి ప్రభుత్వం సమకూర్చిన జనరేటర్ అక్కరకు రాకుండా పోయింది. విద్యుత్ లేని సమయంలో అత్యవసర పనులు నిలిచిపోరాదని సుమారు నాలుగేళ్ల కింద ప్రభుత్వం తహశీల్దార్ కార్యాలయానికి జనరేటర్ సమకూర్చారు. అది నెల రోజులు మాత్రమే ఉపయోగించారు, డీజిల్ భారం అధికారులపై పడటంతో కాలక్రమేనా దానిని వినియోగించడం మానేశారు. దీంతో అది మరమత్తుకు గురై నిరుపయోగంగా మారింది. కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు జనరేటర్‌లోని ఫీజులు తీసుకుపోయారు. రక్షణ లేకుండా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఎందుకూ పనికి రాకుండా తయారైంది.




దీంతో తహశీల్దార్ కార్యాలయంలో విద్యుత్ లేని సమయంలో సర్టిఫికెట్లకు, ఇతర పనులకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జనరేటర్‌కు మరమ్మత్తు చేయించి విద్యుత్తు లేని సమయంలో వినియోగించుకుని మండల ప్రజలకు ఇబ్బందులు పడకుండా వారి పనులు పూర్తిచేసి అందించాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికశక్తి గర్జించే రోజే మేడే...

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 1886 సంవత్సరంలో కార్మికులు తమ హక్కుల కోసం జరిగిన పోరాట దీక్షా దినం మేడే. 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య అని శాస్త్రీయ పద్ధతిలో పోరాడి సాధించుకున్న దీక్షా దినం మేడే. 8 గంటల పనిదినం కోసం సాగిన ఉద్యమం అమెరికాలోని చికాగో కార్మికుల పోరాటాలన్నింటిలో చాలా ప్రధానమైనది.





కార్మికశక్తి గర్జించే రోజే మేడే...

ఏళ్ల తరబడి శ్రామికశక్తిని విపరీతంగా దోచుకుంటున్న సమయంలో తాము మనుషులమే అంటూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికశక్తి పిడికిలి బిగించి పెట్టుబడిదారులు, కార్పొరేట్ కంపెనీల దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం ఏకం కావాలని నినదించే రోజు మేడేని గల్లీ నుంచి పరిశ్రమల దాకా, ఊరూ వాడలా అరుణ పతకాలను కార్మిక శక్తిని చైతన్యపరిచే దినంగా మేడేను ఘనంగా జరుపుకోవాలి. పెట్టుబడిదారి వ్యవస్థను కూలదోయడానికి కార్మికవర్గానికి ఉన్న పాత్రను మేడే గుర్తు చేస్తుంది.

బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం దేశప్రయోజనాలను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతుంది. ప్రభుత్వ రంగసంస్థలు, ప్రకతి వనరులు, భూమి, గనులు, సముద్రాలను హద్దులేని విధంగా దోచుకునేందుకు కార్పొరేట్లకు ఇచ్చేస్తున్నారు. కార్మికుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగబద్ధ హక్కులు తీవ్రమైన దాడికి గురవుతున్నాయి. నిరసన గళాలను కాళ్ళ కింద నలిపేస్తున్నారు. ఉద్యోగాలు లేవు ఉన్న ఉపాధి పోతోంది. నిరుద్యోగం రోజురోజుకు పెరుగు తున్నది. శ్రామిక ప్రజల్లోని అన్ని తరగతులను ఐక్యం చేసి పోరాటాల్లోకి తీసుకునిరావడానికి సీఐటీయూ నిరంతరం శ్రమిస్తోంది. అయితే కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేసేలా మత, కుల శక్తులు చేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించాలి. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని, రైతాంగాన్ని కార్పొరేట్ శక్తులు లూటీ చేయడానికి అవకాశం కల్పిస్తూ అనేక చట్టాలను సవరించింది. రిజర్వేషన్లపై కూడా దాడి జరుగుతున్నది. షెడ్యూల్డ్ పరిశ్రమల్లోని కార్మికులకు కనీస వేతనాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. లేబర్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను కొనసాగించాలని కార్మికులు ఆందోళనలు చేస్తుంటే రాష్ట్రప్రభుత్వం నిరంకుశంగా అణచి వేయడానికి అన్ని రకాలుగా దమనచర్యలకు పాల్పడుతూ పోరాటాలపై ఉక్కుపాదం మోపుతుంది. మరొక పక్క కార్మికులు ప్రతిఘటిస్తున్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం తదితర స్కీం వర్కర్లు తమ వేతనాలు పెంచాలని ఆందోళనలు చేస్తున్నారు. కానీ రాష్ట్ర బడ్జెట్‌లో ఈ కార్మికుల వేతనాలకు కేటాయింపులు లేవు. ఇటీవల వివిధ ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోతున్నా యజమానులపై కఠినచర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి మనస్సు రావడం లేదు. తూతూ మంత్రంగా నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపేసు కుంటోంది. చనిపోయిన కార్మిక కుటుంబాలు రోధనకు గురవుతున్నారు. భద్రతాచర్యలు చేపట్టని యజమానులపై రాష్ట్రప్రభుత్వం మెతక వైఖరిని అవలభి స్తుంది. కార్మికశాఖ, ఫ్యాక్టరీల తనిఖీశాఖ అధికారులున్నా లేనట్టే.. ఉన్నా సంబంధితశాఖ అధికారులంటే యజమానులకు భయమే లేదు. యజమానులు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా ఉంది. కార్మికుల గోడును ప్రభుత్వం పట్టించుకోలేదు.

జిల్లాలో కార్మికుల సమస్యలు కలెక్టర్‌సైతం పట్టించుకోకపోవడం అన్యాయం. కలెక్టర్ ప్రతినెలా ఎదో ఒక రోజు కార్మికుల ఫిర్యాదు దినం నిర్ణయించి కార్మికుల గోడును వినాలి. కలెక్టర్ నిర్ణయించిన కనీసవేతనాలు ప్రభుత్వ శాఖల్లో డిపార్ట్మెంట్‌ల్లో, ద్రవిడ యూనివర్సిటీలో అమలు చేసేవిధంగా చూడాలి. అమలు కానీ చోట్ల సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి. ప్రతినెలా జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి. కార్మిక చట్టాలను అమలు చెయ్యని వారిపై కఠినచర్యలు చేపట్టాలి. పెండింగ్ జీతాలు చెల్లించే విధంగా చూడాలి. మహిళా కార్మికులపై జరుగుతున్న వేధింపులు అరికట్టాలి. కార్మిక పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తామని, పోరాడి సాధించుకున్న హక్కులను పరిరక్షణకు పూనుకొంటామని ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని మేడే రోజున శ్రామికులు ప్రతిజ్ఞ చేయాలి.

వ్యాస రచయిత

- పి.చైతన్య సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, 94903 00770

అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

జనసేన ఇన్‌ఛార్జ్ యుగంధర్ పొన్న

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని గంటావారిపల్లిలో అక్రమ బైండోవర్ కేసు బాధితుడు ప్రభాకర్ రెడ్డిని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ యుగంధర్ పొన్న ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా యుగంధర్ పొన్న మాట్లాడుతూ గడపగడప కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామికి తన కష్టాలు చెప్పుకుంటే, వాటిని పరిష్కరించకుండా అతనిపై అక్రమ బైండోవర్ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభాకర్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని తెలియజేశారు. బూతులు మాట్లాడే ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిపై కేసు నమోదు చేయాలని స్థానిక ఎస్ఐకి జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు లాలాపేట పురుషోత్తం, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి కోలార్ వెంకటేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కార్మికుల భద్రత గాలికి...

కార్మిక శాఖలో రాజ్యమేలుతున్న అవినీతి నిర్లక్ష్యం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కార్మికశాఖ కార్మికులు భద్రతను గాలికి వదిలేసి రోజువారి అక్రమ వసూళ్ల దందాలు, తమ న్యాయం చేయాలని కోరుతున్న సిబ్బంది సమస్యల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు మధ్యవర్తుల ద్వారా కమిషన్లు వసూలు చేసుకుంటోంది. ఈకార్యాలయంలో పనిచేసే సిబ్బంది కూడా విధులకు హాజరు కావడం అంతంతమాత్రమే.

అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఉన్నా లేన్నట్లే గత కొన్నిరోజులుగా ఏసిఎల్ (అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్) పత్తాలేరు. ఎక్కడి వెళ్లారంటే సెలవు పెట్టారని సిబ్బంది నుండీ సమాధానం వస్తోంది. ఎన్ని రోజులు సెలవు పెట్టారో తెలియని పరిస్థితి. ఎప్పుడు వస్తారో సిబ్బంది కూడా కచ్చితంగా చెప్పడం లేదు. ఈ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది సిఫ్టుల వారీగా నగరంలోని దుకాణాల నుంచి సాయంత్ర వేళల్లో పచారీ కోట్లు, హోటల్స్, వస్త్రదుకాణాల నుంచి మామూళ్ళు వసూళ్లకే పరిమితమైయ్యారు. ఏసీఎల్‌ని చూడాలంటే వారానికో రోజు సోమవారం మాత్రమే కార్యాలయంలో దర్శనం ఇస్తారు. దాదాపు 10మంది సిబ్బంది ఉంటే ఇద్దరు ముగ్గురు మినహా ఇతర సిబ్బంది కార్యాలయంలో కనిపించడం లేదు.

కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కార్మికశాఖ కార్యాలయం యాజమాన్యల తొత్తుగా మారిపోయిందనే విమర్శలున్నాయి. కార్మికులకు యాజమాన్యం మధ్య వచ్చే సమస్యలను కార్మికశాఖ అధికారులు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ పరిష్కరించాల్సి ఉంటుంది. లేబర్ యాక్ట్, కార్మికచట్టాల మేరకు కార్మికుల న్యాయం జరిగేలా చూడాలి. యాజమాన్యం మొండిగా వ్యవరిస్తూ కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే లేబర్‌కోర్టులో కేస్ ఫైల్



చిత్తూరులోని అసిస్టెంట్ లేబర్ కార్యాలయం

చేసి కార్మికుల పక్షాన నిలబడాల్సిన కార్మిక సంక్షేమశాఖ అధికారులు కాస్తా యాజమాన్య సంక్షేమశాఖాధికార్లుగా మారిపోయారు.

అడుగడునా నిర్లక్ష్యం...

అసిస్టెంట్ కార్మికశాఖ కార్యాలయంలో అడుగడుగునా నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక సంక్షేమ పథకాలపై ఈ కార్యాలయం పరిధిలోని సంఘటిత, అసంఘటిత కార్మికులను అవగాహన కల్పించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పథకాల లబ్ది చేకూరేలా చూడాల్సిన బాధ్యత ఈశాఖపై ఉంది. అడుగు బయట పెట్టేందుకు సిద్ధపడిని ఏసిఎల్‌తో పాటు సిబ్బంది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన పథకాలపై అవగాహన కల్పించడం కాదుకదా కనీసం కరపత్రాలు (పాంప్లెట్స్) సైతం పంపిణీ చేయడం లేదు. ఫలితంలో ఎందరో కార్మికులు ప్రభుత్వ పథకాలను దూరమౌతున్నారు. అష్టకష్టాలు పడి లేబర్ కార్యాలయానికి చేరుకుంటే కార్మికుల సందేహాలకు సమాధానం చెప్పేందు తీరిక ఉండటం లేదని కార్మికులు వాపోతున్నారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డుల జారీ జాప్యం, గాయపడ్డ, మరణించిన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం నుండీ భీమా నగదు ఏండ్ల తరబడీ పెండింగ్‌లో ఉన్నాయి.

యథేచ్ఛగా దోపిడీ...

గ్రానైట్, వస్త్ర దుకాణాలు, హోటల్స్ ఇలా ఒక్కటేమిటి ఎక్కడా కనీస వేతనాలు అమలు కావడం లేదు. కార్మిక చట్టాలు అమలు అంతమాత్రమే... మహిళ కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో పరిస్థితులు అత్యంత దారుణం, కార్మిక చట్టాల ప్రకారం కొన్ని ప్రత్యేకసౌకార్యాలు కల్పించాలి. ఇలాంటి ఎక్కడా లేదు. విధిగా పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి. ప్రమాదాలు చోటు చేసుకోకుండా కొన్నిప్రమాణాలు పాటించాలి. కళ్ళ ఎదుటే కార్మికచట్టాలను ఉల్లంఘించి యజమానులు కార్మికులను దోచుకుంటున్నా కార్మికశాఖ కళ్ళప్పిగించిచూడ్డం మినహా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

రాజ్యమేలుతున్న అవినీతి..

కార్మికశాఖ కార్యాలయంలో ప్రతిపనికి ఇంత రేట్ అంటూ ఫిక్స్ చేశారు. ఫ్యాక్టరీల నుండీ నెల నెలా మామూళ్ళు, దుకాణాల నుండీ రోజువారి మామూళ్ళుకు అలవాటు పడ్డ సిబ్బంది కార్మికులను నిలువునా దోచేస్తూ ఎలాంటి కార్మిక చట్టాలను అమలు చేయక పోగా అసలు పట్టించుకోవడం లేదు. కార్మిక చట్టాలను అమలు చేయని యాజమాన్యపై ఒక్కటంటే ఒక్కకేసు కూడా లేబర్ అధికారులు పెట్టలేదంటే పరిస్థితి ఎంతదారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తమకు అన్యాయం జరిగిందని లేబర్ కార్యాలయాన్ని ఆశ్రయిస్తే కార్మికుల పక్షనా నిలబడాల్సింది పోయి యాజమాన్యం తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కలెక్టర్, కార్మికశాఖపై అధికారులు కల్పించుకొని చిత్తూరు అసిస్టెంట్ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ట్రేడ్ యూనియన్ నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు, సంఘటిత, అసంఘటిత కార్మికులు కోరుతున్నారు.

క్యాంపస్ సెలెక్షన్స్‌లో 'విజ్ఞానసుధ' విద్యార్థుల ప్రతిభ


ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని విజ్ఞాన సుధ డిగ్రీ కళాశాలలో శుక్ర, శని వారాలలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 2 కంపెనీలు పాల్గొన్నాయి టెక్ మహీంద్రా, ఆల్‌సీ టెక్నాలజీస్ నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్స్‌లో విజ్ఞానసుధా డిగ్రీ కళాశాల బిఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు 44 మంది ఎంపికైనట్లు కళాశాల వైస్ చైర్మన్ వి.శ్రీధర్ తెలిపారు, ఎంపికైన వారికి అభినందనలు తెలిపారు.



క్యాంపస్ సెలెక్షన్‌కు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి

సోమవారం 1 మే 2023 **8** పేజీలు



తిరుపతి



చిత్తూరు

పేదవాని గొంతుక శ్రీశ్రీ

జయంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'పేదవాడి గొంతుక శ్రీశ్రీ.. బాధితుడికి భరోసా శ్రీశ్రీ..' అని శ్రీరంగం శ్రీనివాసరావు జయంతి సభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు. సాహితీ స్రవంతి, వేమన విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి సభను ఆదివారం సాయంత్రం నిర్వహించారు. స్థానిక యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఎస్‌వియు ఓఆర్‌ఐ ఆచార్య పిసి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో రాయలసీమ పోరాట సమితి అధ్యక్షులు భూమన్ మాట్లాడుతూ శ్రీశ్రీ మహా ప్రస్తానం చదివి మార్క్సిస్టువైపు పయనించిన వారు చాలా మంది ఉన్నారన్నారు. శ్రీశ్రీ గురించి మాట్లాడాలంటే లోతైన అవగాహన అవసరమన్నారు. ఆయన తిరుపతి గడ్డపైన నడియాడిన వ్యక్తి అని గుర్తుచేశారు. ప్రస్తుత సమాజం డబ్బు, కులం చుట్టూ పరిగెడుతోందని, మతం అనేది తీవ్రమైన ఘర్షణగా ఉందని, ఇలాంటి తరుణంలో సాహితీవేత్తలు, మేదావులు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయం కోసం రోడ్డెక్కుతున్న బాధితుడి పక్షాన నేటి మేధావి వర్గం ఎందుకు నిలబడం లేదని ప్రశ్నించారు. ఆంధ్రరాష్ట్రంలో సాహిత్యం పరిస్థితి హీనంగా ఉందన్నారు. సమకాలీన సమాజం బాగోలేదన్నారు. ప్రతి ఒక్కరూ రచనలు చేయడమే కాదని, వాటిని ఆచరణలో పెట్టాలన్నారు. ప్రస్తుతం కులం, మతం, ప్రాంతం, ఆర్థిక పరంగా విడిపోతున్నారని, శ్రీశ్రీ కోరుకున్నది ఇది కాదన్నారు. సమాజాన్ని చైతన్యం చేసేందుకు సాహితీవేత్తలు, రచయితలు, మేధావులు కంకణబద్దలు

2లో



శ్రీశ్రీ జయంతి సభలో నివాళి అర్పిస్తున్న రచయితలు

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నివారణ

నాణ్యత కలిగిన విద్యుత్ పరికరాలనే ఉపయోగించాలి

జాతీయ విపత్తు అగ్ని మాపకాధికారి పెద్దిరెడ్డి

2లో



కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత

ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ నరేంద్రబాబు



ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి' అని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఎ.నరేంద్రబాబు అన్నారు. స్థానిక నరసింహతీర్థం రోడ్డులోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. కాలుష్య నియంత్రణను నియంత్రిస్తేనే భవిష్యత్ మానవాళి ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా ఉండగలదని చెప్పారు. ఆయన మాటల్లోనే..

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానవ అవసరాల కోసం సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని అనేక సాంకేతిక యంత్రాలను వినియోగిస్తున్నారు. వీటివల్ల

2లో

'సులభ్' న్యాయమైన కోర్కెలపై...

టిటిడి దాష్టీకం..!


- ప్రత్యామ్నాయం పేరుతో పొట్టగొడుతున్న వైనం
- 'మేడే' స్ఫూర్తితో ముందుకేనంటున్న కార్మికులు



సులభ్ కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించకుండా ప్రత్యామ్నాయ చర్యలతో రెచ్చగొట్టేలా పారిశుధ్య పనుల్లో ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'కడుపారగ కూడులేని...తలదాచగ గూడులేని..ఈ దీనుల జీవితాలు..మారు టెన్నడో .. కలవారలు లేనివారి.. కష్టాలను తీర్చుదారి కనిపెట్టి మేలు చేయగలిగనప్పుడే...' శ్రీశ్రీ రచించిన ఈ గేయం కార్మికుల జీవితాలకు ప్రతిబింబం.. ఈ పాట 1961, జనవరి 7న విడుదలైన 'వెలుగునీడలు' సినిమా లోనిది. ఈ సినిమా చూస్తుంటే ప్రస్తుతం 'తిరుమల తిరుపతి దేవస్థానంలో సులభ్ కార్మికుల పోరాటం' గుర్తుకు రాక తప్పదు. నష్టాలు వస్తున్న మామ ఎస్వీ రంగారావు పత్రికను అభ్యుదయ భావాలతో అల్లుడు నడుపుతూ లాభాలను ఆర్జించి పెడతాడు అక్కినేని నాగేశ్వరరావు. అయితే కార్మికుల శ్రమతో వచ్చిన లాభం కాబట్టి వారికి బోనస్ ఇవ్వాలని పట్టుబడతాడు. అయితే మామ ఎస్వీ రంగారావు ససేమిరా అంటాడు. కార్మికులకు బోనస్ ఇవ్వకపోతే పత్రికను తాను నడపబోనని ఎఎన్ఆర్ వెళ్లిపోతాడు. దీంతో ఎస్వీరంగారావు 'పోటీ కార్మికులను తెచ్చి నడుపుతానని' బేషజాలు పోతాడు. పోటీ కార్మికులు సైతం సాటి కార్మికుల పొట్ట కొట్టబోమని తేల్చి చెబుతారు. యాజమాన్యానికి, కార్మికులకు జరిగిన పోరాటంలో కార్మికులే గెలుస్తారు. సినిమా సుఖాంతమవుతుంది. సరిగ్గా 50 ఏళ్ల తరువాత సైతం 'ధర్మో రక్షితి రక్షితః' అని సూక్తులు వల్లించే తిరుమల తిరుపతి దేవస్థానంలో 'సులభ్ కార్మికులు' వారం రోజులుగా సమ్మె చేస్తుంటే స్వయానా టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి పోటీ కార్మికులతో పని చేయించుకుంటామని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడమే గాకుండా ప్రభుత్వ సహకారంతో ఉన్నతాధికారులంతా 'పారిశుధ్య పనులను' చేసి కార్మికుల పొట్టగొట్టేలా వ్యవహరించడం టిటిడికి కార్మిక హక్కుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థమవుతుంది.



పేదలపై యుద్ధం చాలించండి : సిఐటియు

ప్రతిష్టాత్మక తిరుమల కొండపై పేదలపై యుద్ధం చాలించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి టిటిడి యాజమాన్యానికి పిలుపునిచ్చారు. టిటిడి యాజమాన్యం కార్మికులపై సాగిస్తున్న నిర్బంధాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారంఉదయం భారీ నిరసన ప్రదర్శనను నిర్వహించారు. హరే రామ హరే కష్ణ రోడ్డులోని అటవీ కార్యాలయం వద్ద జరిగిన సభ, నిరసన ప్రదర్శనను ఉద్దేశించి సిఐటియు నేతలు ప్రసంగించారు. ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ తామేదో వరగబెడుతున్నట్టుగా, తిరుమల కొండపై పరిశుభ్రత పేరుతో హడావుడి చేయడం చాలించి, పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించాలని మురళి కోరారు. సాధారణ సమస్యలను కూడా పరిష్కరించలేని దుస్థితికి కారణం ఏమిటో టీటీడీ యాజమాన్యం పునః పరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. తిరుమల కొండపై సులభ్ కార్మికులు, ఎఫ్‌ఎంఎస్ కార్మికులు కోరుతున్న కోర్కెలు సమంజసమైనవని అన్నారు. లక్ష్మీ, శ్రీనివాస కార్పొరేషన్ ఏర్పాటు ఉద్దేశం కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయడమేనని పదే, పదే ప్రకటించిన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మౌనం దాల్చడం వెనక కారణాలేమిటో తెలియజేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు కార్మికుల పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం, రఘు, పార్థసారథి, వేణుగోపాల్, ఆర్. లక్ష్మి, బాలాజీ, బుజ్జి, తంజావూరు మురళి, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జయ చంద్ర, ఎస్ఎఫ్ఐ నేతలు రవి, అక్బర్ లతో పాటు సురేంద్ర, సురేష్, మునికష్ణ, ఆనందయ్య, కేశవులు, రవికుమార్, రుక్మిణి, రవి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల పొట్టగొట్టేలా టిటిడి ప్రత్యామ్నాయ చర్యలు

సమ్మె చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను

2లో



(మొదటి పేజీ తరువాయి)

'సులభ్' న్యాయమైన కోర్కెలపై...

టిటిడి దాష్టీకం..!

పరిష్కరించాల్సిన టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి కార్మికుల పొట్టగొట్టేలా రెచ్చగొట్టే ధోరణిలో ప్రత్యామ్నాయ చర్యలకు పూనుకున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లావ్యాప్తంగా ఉన్న కార్మికులను కొండకు పిలిపించి పారిశుధ్య పనులు చేసేందుకు ఉపక్రమించారు. ఉన్నతాధికారులు సైతం తమతో కలిసి రావాలంటూ స్వయంగా చీపురు, చేట పట్టి పారిశుధ్య పనులు చేపట్టారు. ' ఉద్యోగుల సహకారం అభినందనీయం' అని తనకు సాయంగా వచ్చిన వారిని అభినందించారు. ఏదిఏమైనా 'మేడే' స్ఫూర్తి టిటిడి ఉన్నతాధికారుల్లో ఏ విధంగా ఉందో వారి వ్యవహార శైలిని బట్టే అర్థం చేసుకోవచ్చు.

పేదవాని గొంతుక శ్రీశ్రీ

కావాలని కోరారు. మానస వికాసవేదిక కన్వీనరు సాకం నాగరాజు మాట్లాడుతూ శ్రీశ్రీలో దేశభక్తి చాలా ఉందని తెలిపారు. పరిశ్రమల ఆదాయం కంటే రాజకీయ ఆదాయం పెరిగినా, ప్రజా సంపదకంటే ప్రభుత్వంలో ఉండే వారి సంపద పెరిగిన సమాజాభివృద్ధి జరగదన్నారు. శ్రీశ్రీ చాలా పేదరికాన్ని అనుభవించారని, తన సోదరుడు సైతం ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. అయినా శ్రీశ్రీ ఎక్కడ తన వ్యక్తిత్వాన్ని, తన రచనలను అమ్ముకోలేదని తెలిపారు. తక్కువ పదాలతో ఎక్కువ అర్థాన్ని ఇచ్చే రచనలు చాలా గొప్పవని, అవి శ్రీశ్రీ కలంలో చాలా పుట్టుకొచ్చాయన్నారు. తెలుగుసాహిత్యానికి ఎర్రతివాచీ పరిచిన వ్యక్తి శ్రీశ్రీ అని కొనియాడారు. తెలుగుబాషోద్యమ సమితి అధ్యక్షురాలు గంగవరపు శ్రీదేవి మాట్లాడుతూ శ్రీశ్రీ అద్భుత కథనశిల్పి అని కొనియాడారు. ఆయన రచనలు ప్రతి ఒక్కకరినీ ఉత్తేజపరిచి, చైతన్యాన్ని కల్గిస్తాయన్నారు. శ్రీశ్రీ రచనలు పూర్తిగా అవగాహన చేసుకుని, సాహితీప్రియులు నేటి సమాజాన్ని చైతన్యం పరిచి, సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ తన వంతు సహకారం అందించి. శ్రీశ్రీ ఆశయాలను అచరణలో పెట్టేందుకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. అంతకు ముందు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బాలోత్సవం గౌరవధ్యక్షులు టెంకాలయ దామోదరం, టి.రామచంద్రారెడ్డి, ఓవి రమణ, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎం.నాగార్జున, డాక్టరు పి.సాయిలక్ష్మి, కలువకుంట రాజేంద్ర, నంది నారాయణ, రెడ్డిప్రసాద్, మల్లిశ్వరరావు, పద్మ, హేమలత, జయచంద్ర పాల్గొన్నారు.

బోగస్ పాసుపుస్తకాలతో మోసం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బోగస్ పాసుపుస్తకాలు సష్టించి పలువురిని మోసగిస్తున్న బుక్కపట్నం లక్ష్మినారాయణపురంకు చెందిన బాలిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఐఎన్ఎల్ పార్టీ రాష్ట్రఅధ్యక్షులు రెహ్మాన్ డిమాండ్ చేశారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలిరెడ్డి సర్వేనెంబర్ 451లో 4ఎకరాల సెంటు భూమి ఉన్నట్లు నకిలీ సర్వేనెంబర్‌తో నకిలీ పాసు పుస్తకం తయారు చేసుకుంటున్నాడని తెలిపారు. పాసుపుస్తకం ఖాతా నెంబర్‌ను పరిశీలిస్తే ఆన్లైన్‌లో ఎలాంటి సమాచారం రావడం లేదని తెలిపారు. సమాచారం హక్కు చట్టం కింద దరఖాస్తు చేయడం జరిగిందని సంబంధించిన అధికారులు సమాచారం ఇవ్వడం లేదని వాపోయారు. అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమానికి పూనుకుంటామని హెచ్చరించారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రెహ్మాన్

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నివారణ

నాణ్యత కలిగిన విద్యుత్ పరికరాలనే ఉపయోగించాలి

జాతీయ విపత్తు అగ్ని మాపకాధికారి పెద్దిరెడ్డి

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అప్రమత్తంగా ఉంటే అగ్ని ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా నాణ్యతలేని విద్యుత్ పరికరాల వల్ల విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల ఇటీవల కాలంలో అనేకం చోటు చేసుకుంటున్నాయి. నాణ్యతా ప్రమాణాలు కలిగిన ఐఎస్ఐ మార్కు కలిగిన విద్యుత్ పరికరాలను గృహాలు, అపార్టుమెంట్, ఆసుపత్రులు, పంక్షన్ హాల్స్, ఇతర భవన నిర్మాణాలకు ఉపయోగించడం ఉత్తమం ప్రధానంగా విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో ఫైర్‌సెఫ్టీ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉంది. ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం ఏర్పడకుండా తప్పించుకొనేలా ఎగ్జిట్స్ ఏర్పాటు చేసుకోవాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, సినిమా థియేటర్లు, ఫంక్షన్ హాల్స్, అపార్టుమెంట్లు తప్పనిసరిగా ఫైర్‌సెఫ్టీ నిబంధనల మేరకు అగ్నిమాపక సిబ్బంది సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుంది. టపాకాయల గోడౌన్‌లు, దుకాణాల వద్ద ఫైర్‌సేఫ్టీ చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. విశాలమైన ప్రాంతాల్లో టపాకాయల విక్రయాలకు అనుమతి ఇవ్వడం జరుగుతోంది. అధిక వర్షాలు, వరద సమయాల్లో అగ్నిమాపక సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేసి వరదనీటిలో కొట్టుకుపోయే వారిని కాపాడటం జరిగింది.

అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాతీయ విపత్తు అగ్నిమాపకశాఖ ఈనెల 14 నుండీ 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఈ మేరకు జిల్లాలోని ప్రతి అగ్నిమాపకస్టేషన్ సిబ్బంది ప్రమాదాలభారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ప్రమాదం సంభవించినప్పుడు ఎలా భయటపడోలా డెమో ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలను తెలియజేసేలా అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి : వేసవి కాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

అగ్నిమాపకాధికారి: వేసవికాలంలో అగ్నిప్రమాదాలు అధికంగా ఉంటాయి. ఏసీలు, ఫ్రిజులు, కూలర్లు వాడకంతో మనం ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మీటర్ ఓల్టేజ్ కంటే అధికంగా విద్యుత్ వాడితే విద్యుత్ తీగలు, స్విచ్‌లు కాలిపోయే ప్రమాదం ఉంది. సామర్థ్యానికి తగ్గటుగా విద్యుత్ వాడకం ఉండాలి. ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల పొరపాటున షార్ట్‌సర్క్యూట్ వల్ల నిప్పురవ్వలు ఎగసిపడ్డా ఆస్తినష్టం మంటలు ఇల్లు అంతా వ్యాపించకుండా అరికట్ట వచ్చు. షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపిస్తే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పాటు వెంటనే మంటలు వ్యాపించకుండా ఇసుకతో మంటలను అదుపు చేయాలి. కొన్ని సమయాల్లో నీటిని ఉపయోగించడం ప్రమాదం. అపార్టుమెంట్లలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి.

ప్రజాశక్తి : అగ్ని ప్రమాదాలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

అగ్నిమాపకాధికారి: ఇంటిలో వస్తువులను అల్మారాల్లో సక్రమంగా ఉంచుకోవాలి ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా షార్ట్‌సర్క్యూట్ సమయంలో ప్రమాద తీవ్రత తగ్గించవచ్చు. చిన్నపిల్లలకు అందుబాటులో అగ్గిపెట్టలు, టపాకాయలు అందుబాటులో ఉంచకూడదు. కాల్చి సిగరెట్టు, అగ్గిపుల్లలు పారవేసే ముందు అర్పివేసి కింద పడేయాలి.

ప్రజాశక్తి : వంటి గదిలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

అగ్నిమాపకాధికారి: వంటగది కింద, పై భాగంలో గాలి, వెలుతురూ ఉండేలా చూసుకోవాలి, ఐఎస్ఐ గ్యాస్ ట్యూబ్‌లను వాడటం మంచిది. ఎల్‌పిజి గ్యాస్‌వాడకం పూర్తి అయిన వెంటనే రెగ్యులేటర్ ఆపివేయాలి. గ్యాస్ లీక్‌వుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యూలేటర్ వాల్వు అపివేయాలి, ఎలక్ట్రిక్ స్విచ్‌లు అన్...ఆఫ్ గ్యాస్ లీకేజి అనుమానం కలిగినప్పుడు చేయరాదు. అగ్నిమాపకశాఖ, గ్యాస్ ఏజెన్సీ సహాయం తీసుకోవాలి.

ప్రజాశక్తి : అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి...?

అగ్నిమాపకాధికారి: దుస్తులకు నిప్పు అంటుకున్నట్లయితే పరుగెత్తరాదు. నేలపై బోర్లండి లేదా దుప్పటి చుట్టుకోవాలి. కాలిన శరీరభాగం మీద చల్లని నీరు పోరాదు. పొగతో నిండిన గదులలో మోచేతులు, మోకాళ్ళపై ప్రాకడం మంచిది. ముక్కు, నోటికి తగిలేలా తడిగుడ్డ ఉంచి గాలి పీల్చడం ద్వారా పొగ, కార్బన్‌డైయాక్సైడ్ పీల్చకుండా అపవచ్చు.

ప్రజాశక్తి: గిడ్డంగుల వద్ద ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి...?

అగ్నిమాపకాధికారి: గోదాములు, గిడ్డంగుల వద్ద స్టాక్ చెక్క దిమ్మెలపై ఉంచాలి. తగినంత నీరు మంటలు అదుపు చేసేందుకు అగ్నిమాపక సాధనాలను అందుబాటులో ఉంచుకోవాలి. వస్తువుల నిల్వ 4.5మీ.. ఎత్తుకంటే ఎక్కువ నిల్వచేయరాదు. పైకప్పుకు స్టాకుకు మధ్య కనీసం 2 అడుగుల దూరం ఉండాలి. వస్తువుల ఎగుమతి, దిగుమతులు సందర్భాల్లో వాహనం ఇంజన్లు ఆపు చేయాలి.

ప్రజాశక్తి: గ్రామీణ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?


అగ్నిమాపకాధికారి: గడ్డివాముల నుంచి నివాస గృహములకు తప్పనిసరిగా 60 అడుగుల దూరం ఉండాలి. గడ్డివాములను గాలివాటంగా రైట్ యాంగిల్స్‌లో నిర్మించాలి. గుడిసెకు, గుడిసెకు మధ్య కనీసం 30అడుగల దూరాన్ని పాటించాలి. ఏవిధమైన బహిరంగ మంటలను అనుమతించరాదు. వంటిపొయ్యి పడుకునే ముందు అర్పివేయాలి.

కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా కాలుష్యం వెదజల్లుతూ వాతావరణం కలుషితమవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో వాహనాల వాడకం వల్ల అధిక భాగం పొల్యూషన్ వెలువడుతోంది. దీన్ని నివారించేందుకు అక్కడి ప్రభుత్వం వాహనాల వినియోగాన్ని నియంత్రించింది. మనం వాడుతున్న వాటిలో ఎక్కువ భాగం యంత్రాలు కాలుష్యాన్ని వెదజల్లేవే. వాటిని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ఈ కాలుష్యం వల్ల భూతాపం పెరిగిపోయి, వాతావరణంలో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాలు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుంది. దీన్ని అరికట్టేందుకు ప్రజలు అవగాహన పెంచుకుని, చెట్లను విరివిగా పెంచాల్సిన అవసరం ఉంది. కాలుష్య నియంత్రణ బోర్డు ఆధ్వర్యంలో క్రమంతప్పకుండా విరివిగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. జిల్లాలోని వివిధ రకాల పరిశ్రమాలను తరుచూ తనిఖీలు చేస్తూ, వారికి అవగాహన కల్పిస్తూ, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కాలుష్య నియంత్రణపై ఎక్కువుగా దృష్టి పెట్టాయి. ప్రస్తుతం భారతదేశ జనాభా పెరుగుదలలో ప్రపంచంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉంది. చైనాను సైతం ఇటీవలే అధిగమించాం. జనాభా పెరుగుదల అధికమయ్యే సరికి, యంత్రాల వినియోగం ఎక్కువ అవుతోంది. దీని వల్ల కాలుష్యం మరింత పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కాలుష్యనియంత్రణకు విరివిగా చెట్లు పెంపకాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నేను తిరుపతిలోనే పుట్టి పెరిగి, ఇక్కడు విద్యనభ్యసించి, ఇక్కడ కాలుష్యనియంత్రణ మండలిలో తొలిసారిగా 2007లో ఏఈగా విధుల్లో చేరాను. అనంతరం ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగోన్నతిపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదుకు బదిలీపై వెళ్లాను. అక్కడ నుంచి తిరుపతి ఈఈగా బదిలీపై వచ్చాను. కడప, ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఈఈగా బాధ్యతలు నిర్వహించాను. 2019 నుంచి తిరుపతి, చిత్తూరు జిల్లాల ఈఈగా విధులు నిర్వహిస్తున్నాను. ఇక్కడ వాతావరణంపై నాకు పూర్తి అవగాహన ఉంది. జిల్లాలో కాలుష్య నియంత్రణ కోసం ప్రతి విభాగాన్ని సమన్వయం చేసుకుంటూ, వాటిని నివారించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాను. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కకరూ సహకరించాలి.

సేవాభావం అలవర్చుకోవాలి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రతిఒక్కరూ ఎదుటి వారికి సాయపడటం అలవర్చుకోవాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యా లయంలో ఆదివారం ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వికలాంగుల శిబిరం నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగుల కోసం ఉచితంగా ఇంత పెద్ద శిబిరం ఏర్పాటు చేసిన గురుదేవ చారిటబుల్ ట్రస్టుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిఒక్కరూ జీవితంలో పక్క వారికి సేవ చేయడం అలవర్చుకోవాలన్నారు. అలాగే వికలాంగు లకు ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా ఉంటుందని, ఏ సహాయం కావాలన్నా తాను చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో జీవధార విక లాంగుల సేవా సంఘం అధ్యక్షులు రవి, వయ్యాల కష్ణారెడ్డి, నాని, ఉరందుర్, రంగయ్య, కోటేశ్వరరావు, సంజీవ్, వినోద్, మనోజ్, లోకేష్ కిరణ్ పాల్గొన్నారు.

వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రార్థనలు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని దర్గా వీధి ప్రాంగణంలో ఆదివారం వైసీపీ మైనారిటీ నాయకులు సమావేశమయ్యారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి క్షేమంగా ఉండా లని.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసీపీ విజయకేతనం ఎగురవేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ము స్లిం మైనారిటీల సంక్షేమం కోరే పార్టీ ఏదైనా ఉందం టే వైసీపీనేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు పార్టీ గెలుపు కోసం కీలకపాత్ర పోషిం చనున్నారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ మగ్దూమ్, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.జలీల్, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యు డు కాలేష, యువ నాయకులు షబ్బీర్, బాబు, యస్దాని, షాకిర్, బిఎస్ఎన్ఎల్ యస్దాని, కరిముల్లా, మొహమ్మద్ బాసిత్, పాల్గొన్నారు.

ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణిమిట్ట చెరువు వద్ద ద్విచక్రవానం చెట్టును ఢీకొని చెన్నైకు చెందిన వసీహరన్(22) మతి చెందాడు. ఇతను చెన్నైలోని ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. చెన్నై నుంచి తడ వాటర్‌పాల్స్‌కి దారి తప్పి వస్తూ అతివేగంతో కారణి మిట్ట వద్ద చెట్టుని ఢీకొన్నాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడిని శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కు తరలించే లోపు మార్గంమధ్యలో మతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా పోలేరమ్మ జాతర ప్రారంభం



ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర ఆదివారం సాయంత్రం ఘటోత్సవంతో ఘనంగా ప్రారంభమైంది. పట్టణ నడిబొడ్డున వెలసిన ఉన్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ ఆలయం వద్ద విన్నమాల గ్రామ పెద్ద అరవ భూమి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘటోత్సవానికి సంబంధించిన దున్నపోతుకు పూజలు చేసి జాతర ప్రారంభించారు. దీంతో జాతర తొలి ఘట్టం ప్రారంభమైంది. కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ గంధవల్లి సిద్దయ్య, వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, టెక్సమో ఇండస్ట్రీస్ శ్రీ శిరిడి సాయి ఏజెన్సీస్ అధినేత ఆకుల కుబేరు మణి, గాది రెడ్డి గోపి, నల్లబోతుల రామారావు, శేషగిరి, మెస్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల దాహార్తికి చలివేంద్రాలు

ప్రజాశక్తి-క్యాంపస్: ఏ.పీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తిరుపతి ఎంఆర్ పల్లి వైకుంఠపురం సర్కిల్‌లో చలివేంద్రాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకష్ణ, సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ సంయుక్తంగా ప్రారంభించారు. మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 137వ మేడే ను పురస్కరించుకుని చలివేంద్రాన్ని ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీరాములు, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్ష కార్యదర్శి ఉప్పు హరిబాబు, శెట్టిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియ రాజులకల్యాణ పరిచయ వేదిక




ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీ సాయి వివాహ వేదిక ఆధ్వర్యంలో క్షత్రియ రాజుల కళ్యాణ పరిచయ వేదికను ఆదివారం తిరుపతి నగర పరిధిలోని టిఎంఆర్ కళ్యాణ మండపంలో హేమ సుందర వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సుదర్శన రాజు మాట్లాడుతూ వివాహాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన హిందూ సాంప్రదాయ వివాహానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. వివాహ బాంధవ్యం ఎంతో విశిష్టతతో కూడుకున్నదన్నారు. రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు బలరామరాజు మాట్లాడుతూ మూడు ముళ్ళతో ఒకటయ్యే జంట వివాహ జీవన ప్రయాణంలో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ఒకరి భావాలను మరొకరు గౌరవించుకుంటూ సుఖప్రదమైన జీవనాన్ని సమాజంలో గడపడానికి వివాహ బంధం ఓ తార్కానమన్నారు. నాడు జరిగిన హిందూ సాంప్రదాయ వివాహానికి నేడు జరుగుతున్న పెళ్లిళ్లకు చాలా వ్యత్యాసం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సంఘ సభ్యులు మనోహర్ రాజు, నాగేశ్వర రాజు, శేఖర్ రాజు, రాధాకష్ణమరాజు, వేణుగోపాలరాజు, పురుషోత్తం రాజు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి, అబ్బాయిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకం.. వాసు కార్డియాక్ కేర్ సొంతం



ప్రజాశక్తి-తిరుపతి సిటీ

పేద రోగులకు పెన్నిధిగా ఆత్మస్థైర్యంతో అతి తక్కువ ఫీజులతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్న వాసు కార్డియాక్ కేర్ ప్రజల నమ్మకమని ఆ హాస్పిటల్ అధినేత ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వాసుదేవశెట్టి పేర్కొన్నారు. స్తానిక లీలామహాల్ సర్కిల్ వద్దనున్న వాసు కార్డియాక్ కేర్ ఆసుపత్రి వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ డాక్టరుగా 21 సంవత్సరాలు సుదీర్ఘ అనుభవంతో, 10 సంవత్సరాల గుండె శస్త్రచికిత్సలలో అనుభవం గడించి, మెరుగైన వైద్యం ప్రజలకు అందుస్తున్నానని తెలిపారు. ఇప్పటి వరకు తాను నిర్వహించిన ఎంజియోగ్రామ్‌లలో ఎవరికీ ఎలాంటి ప్రాణపాయం కలగలేదన్నారు. ఏంజియోప్లాస్టీ విధానాల్లో (స్టెంట్‌లు వేయడంలో) అతి తక్కువ మరణాలు (1 శాతంకన్న తక్కువ) అని అన్ని సమయాల్లో హామీ ఇవ్వగలనని ధీమా వ్యక్తం చేశారు. లెఫ్ట్ మెయిన్ అండ్ కాంప్లెక్స్ కొరోనరి ఇంటర్వెన్షన్‌పై దక్షిణ కొరియా, సియోల్‌లో ప్రత్యేమైన శిక్షణ గడించినట్లు వెల్లడించారు. గుండెలోని రంధ్రాలు (ఎఎస్‌డి, విఎస్‌డి, పిడిఎ) మూసివేత చికిత్సలు, పేస్‌మేకర్ థెరపీలలో సుదీర్ఘ అనుభవం ఉందన్నారు. స్విమ్స్ డిఎం కార్డియాలజీ ప్రవేశపరీక్షలో స్టేట్ ప్రథమ ర్యాంకు సాధించి, జనరల్ మెడిసిన్‌లో గోల్డ్ మెడల్ పొందానని తెలిపారు. నిష్ణాతమైన ఏకగ్రతతో తను గడించిన అనుభవాన్ని రంగరించి, తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలతో వాసు కార్డియాక్ కేర్‌ను స్థాపించామన్నారు. అతి తక్కువ కాలంలో రోగుల మన్నలను అందుకుని, మహానగరాలలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవలను ఆధ్యాత్మిక నగరానికి తీసుకొచ్చి ప్రజల ఆదరాభిమానాలను చురుగొన్నామన్నారు. గుండుపోటును ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని పేర్కొన్నారు గుండెజబ్బులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు సూచనలు ఆయన క్లుప్తంగా వివరించారు గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు అన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయన్నారు. నిరంతరం పనిచేసే గుండెకు వ్యాధులు రావచ్చు అని పేర్కొన్నారు. గుండె అవటాలు, గుండెలోనే కరెంటు వ్యవస్థ పెరికారియం (గుండు పై ఉండే పొర) కరోనరి రక్తనాళాలు (గుండెకు రక్తాన్ని అందించే రక్తనాళాలు) ఇలా గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండె పోటు (హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ పరీక్షలు చేయించిన తర్వాత డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్య ఉండదన్నారు.



గుండెపోటు లక్షణాలు....

చాతి మధ్యలో అసౌకర్యంగా కూడిన ఒత్తిడి బరువు ఉన్నట్లు గాను మెలి పెట్టినట్లు గాను నొప్పి ఉండవచ్చు ఇలా కొన్ని నిమిషాల పాటే ఉంటుంది. ఛాతినొప్పి, వీపు నొప్పి, కడుపు పై భాగంలో నొప్పి, లోపలివైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మెదడు నొప్పి, తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండెపోటుకు దారితీస్తుంది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంటనే దగ్గరలో ఉన్న హృద్రోగ నిపుణులను సంప్రదించి చికిత్స పొందాలి. తప్పకుండా మందులు వాడడం, రక్తంలో కొలెస్ట్రాల్ శాతం తగ్గించుకోవడం, వ్యాయామం చేయడం, మొదలైనవి పాటించాలి. గుండెపోటు విషయంలో ఆలస్యం చేయరాదు. గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలో గుండెజబ్బులు డాక్టర్ను సంప్రదించి, తగిన వైద్యం చేయించాలన్నారు. గుండెకు సంబంధించి అన్ని రకాల వైద్యం మా ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో తమ ఆసుపత్రిలో గుండె జబ్బులకు వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాంతం నుంచి ఈ ఆసుపత్రిని లీలామహాల్ సర్కిల్ వద్దనున్న ఎస్‌బిఐ కార్యాలయం పక్కకు మార్చబడిందని, మే నెల 1 తేది నుంచి కొత్త ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తామని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆస్పత్రి ప్రత్యేకతలు

- సంపూర్ణ గుండె చికిత్స, ఈసిజి
- ఎకో అండ్ కలర్ చిన్నపిల్లల గుండె స్కానింగ్.
- ట్రెప్ట్ టి అండర్1 వెంటిలేటర్ సదుపాయం
- 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం.

ఉచిత వైద్య శిబిరాలు.

కార్డియాక్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె జబ్బుల పై ఎప్పటికప్పుడు పల్లెలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ వాసు దేవ శెట్టి పేర్కొన్నారు సెప్టెంబర్ 25న వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం బిపి షుగర్ వ్యాధులు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశామని పేర్కొన్నారు గుండె పోటు హార్ట్ ఎటాక్ సంబంధించిన విశిష్ట సేవలను అందిస్తోంది సంబంధించిన వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు చేస్తున్నామని తెలిపారు పూర్తి వివరములకు 0877 2272666సంప్రదించాలని కోరారు.

సచివాలయాలు.. సేవాలయాలు..!



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రణధీరపురం గ్రామపంచాయతీ వైసిపి ఇన్‌చార్జి పీఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ఇలా అనేక సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించడానికి వెసులుబాటు కలుగుతుందన్నారు. సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, పంచాయతీ వైసిపి ఇన్‌చార్జి వసంతు అశోక్ కుమార్ రెడ్డి, సర్పంచ్ నాగ భూషణమ్మ, నాయకులు ప్రళయకావేరి నారాయణరెడ్డి, సాంప్రదాయ కళల క్రియేటివిటీ అకాడమీ డైరెక్టర్ చిలమంద మునికష్ణయ్య, గుండ్రాజు శివశంకర్ రాజు, ఉప సర్పంచులు మల్లెమొగ్గల ఉమాపతి, బైరెడ్డి రమేష్, జయప్రకాష్ (జెపి), రాంబాబు, రజాక్, గణేష్, దయాకర్, మల్లెల నాగరాజు, విద్యుత్ శాఖ ఏఈ హరి, పంచాయతీ రాజ్ ఏఈ మస్తానయ్య, మంగళం పరిధిలోని పంచాయతీల వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిర సమాచార పత్రిక ఆవిష్కరణ



ప్రజాశక్తి-క్యాంపస్: స్థానిక వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్‌లో విశ్వం వేసవి శిక్షణ శిబిర సమాచార పత్రికను ఉపాధ్యాయ ఎంఎల్ సి, అప్పుస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎం.వీ.రామచంద్ర రెడ్డి, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ సి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకులు సాధిస్తున్న విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథ రెడ్డి అభినందించారు. విశ్వం విద్యాసంస్థల్లో విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలైన సైనిక్,మిలిటరీ స్కూల్, నవోదయ, పాలిటెక్నిక్ పోటీ పరీక్షలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధిస్తూ నిష్ణాతులుగా తీర్చిదిద్దుతూ ఎందరో విద్యార్థుల వారి తల్లిదండ్రులకు మన్ననలు పొందుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఆయన కొనియాడారు. విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులు వథా కాకుండా పిల్లల భవిష్యత్ దష్ట్యా మాథ్స్, రీజనింగ్, సైన్స్, ఇంగ్లీష్ గ్రామర్ తదితర అంశాలపై పట్టు సాధించడానికి ఈ వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయిలో నిర్వహింపబడిన పోటీ పరీక్షలకు గత 33 సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి స్టడీ మెటీరియల్ అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేసవి శిక్షణ తరగతులకు సంబంధించి మరింత సమాచారం కొరకు 9399976999 / 8688888802 ఫోన్ నంబర్లను సంప్రదించగలరన్నారు. కార్యక్రమంలో అప్పుస్మా నాయకులు రాజగోపాల్ రెడ్డి, హరనాథ శర్మ, శేష రెడ్డి, ఓబుల వెంకట్రరమణా రెడ్డి, భాస్కర్ రాజు,ఓం ప్రకాష్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపురమ్మ అమ్మవారి ఆలయానికి భూమిపూజ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మండలంలోని కేబీఆర్‌పురం గిరిజన కాలనీలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా సోదరులు కుమారస్వామిరెడ్డి సహకారంతో కొల్లాపూర్ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఆదివారం పూజలు నిర్వహించారు. గ్రామస్థులు కొల్లాపూర్ అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థలం కావాలని వైసీపీ నాయకులు అన్నా లోకనాథం ఆధ్వర్యంలో మంత్రి సోదరుడు కుమారస్వామిరెడ్డిని కలిసి సమస్యలను విన్నవించారు. వెంటనే మంత్రి సహకారంతో ఎమ్మార్వో స్పందించి కొల్లాపురమ్మ ఆలయానికి స్థలము పరిశీలించి కేటాయించడంతో ఆదివారం భూమి పూజ చేసి ఆలయ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విమలమ్మ, కృష్ణమందడి, సుదర్శనంశెట్టి , వెంకటరామయ్య, పూండ్ల హరి, యద్దలబ్బా సుబ్రహ్మణ్యం, మేస్త్రి రమేష్ చంద్ర, గోవిందస్వామి, కేశవులుశెట్టి, చంగన్న, రంగనాథం ఆచార్యులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాశక్తి-నగరి: స్థానిక దక్షిణం ప్రాథమిక పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో స్థిర పడ్డ వారు బాల్యంలో తాము పాఠశాలలో చేసిన అల్లర్లను నెమరువేసుకున్నారు. ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఉపాధ్యాయులు, అప్పట్లో వారికి భోజనం వండిపెట్టిన వంటమనిషి అనితను వారు సన్మానించారు. వీరికి ప్రధానోపాధ్యాయులు కుప్పరాజు, ఉపాధ్యాయులు రేవతి, వనజ, భవాని, శ్రీవాణి తమ ఆశీస్సులను అందజేశారు.

జిల్లా క్రికెట్ టీం ఎంపిక



ప్రజాశక్తి-నగరి: ఆర్కే రోజా ఛారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహించనున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు సంబంధిత క్రీడాకారుల ఎంపిక పోటీలు ఆదివారం జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు స్థానిక కేవీకే మైదానంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ ప్రాతిపదికన జిల్లా క్రికెట్ టీం ఎంపిక జరిగింది. అండర్ 16, 19 విభాగాలకు విడివిడిగా ఎంపిక చేశారు. అండర్ 19 విభాగంలో 12 మంది, అండర్ 16లో 12 మందిని ఎంపిక చేయగా ప్రతి విభాగంలోనూ 5 మందిని స్టాండ్‌బైగా ఎంపిక చేసినట్లు శాప్ కోచ్ బాబు తెలిపారు. వీరికి అతి త్వరలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు లోకనాథం, కబాకరన్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో అందుబాటులో ఉండేలా చూడాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: శ్రీ కావేరి రాజుపురం గ్రామ సచివాలయ పరిధిలోని రైతులు రెవెన్యూ సమస్యలపై సచివాలయం చుట్టూ తిరుగుతున్నా వీఆర్వో పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. రెవెన్యూ సమస్యలపై గ్రామ సచివాలయానికి వస్తే వీఆర్వో ఎప్పుడు చూసినా చిత్తూరు ఆర్డీఓ ఆఫీస్‌లో ఉన్నారని తెలుపుతున్నట్లు, కుల ధ్రువీకరణ పత్రాలకు పలుమార్లు సచివాలయానికి వచ్చినా సర్టిఫికెట్ ఇవ్వడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. వీఆర్వో తంగరాజ్ పని బాధ్యత సక్రమంగా చేయలేదని సింహరాజపురం సర్పంచ్ భాస్కర్ రెడ్డి తహశీల్దార్‌కు విన్నవించినా ఫలితం లేదని తెలిపారు. సింహరాజపురంలో రీ సర్వే చేసినప్పుడు రైతులు ఇచ్చిన రికార్డులు సక్రమంగా ఆన్‌లైన్‌లో లేవని రైతులు తెలుపుతున్నారు. వీఆర్వో పని బాధ్యత సక్రమంగా చేయకపోవడంతో మాకు రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీఆర్వో రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



ప్రజాశక్తి-సోమల: సదుం మండలం బూరగమంద పంచాయతీ పెడకంటి వారిపల్లెలో ఆదివారం సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా ఆలయ నిర్వాహకులు జరిపించారు. ఈ సందర్భంగా సీతారాముల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి వేదికపై ఉంచి భక్త జనావళి నడుమ సీతారాముల కల్యాణం ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం పురవీధులలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించగా భక్తులు కర్పూర హారతులు అందించి మొక్కలను తీర్చుకున్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.





కార్మికుడే దేశ పారిశ్రామిక ప్రగతికి పునాది

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో నేడు భారత కార్మిక రంగం తీవ్ర సవాలు ఎదుర్కొంటుంది. ముఖ్యంగా అసంఘటిత రంగంలోని వారు, నిర్మాణ రంగంలోని పనిచేస్తున్న శ్రమ జీవులు జీవన సమరంలో పరాజితులుగా మిగుతులున్నారు. వారిని ఆదుకోవడానికి కొన్ని చట్టాలు చేసిన అవి పూర్తి స్థాయిలో అమలు నోచుకోక చుట్టబండలయ్యాయి. దారి తప్పిన వారి బ్రతుకుబండిని గాడిలో పెట్టడానికి, సామాజిక భద్రత కల్పించడానికి సర్కారు ఇప్పటికైనా పూనుకోవాలి. ఆ మేరకు పాలకులపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఐక్యం కావాలి. ప్రభుత్వాలు ఉత్పత్తి, ఉత్పాదక స్వదేశంలో పెంచి భారత తయారీ రంగాన్ని బలోపేతం చేయాలని "మేకిన్ ఇండియా" అని మోది, స్కిల్ డెవలప్‌మెంట్ అని జగన్ సర్కార్ పిలుపుతో స్వదేశీ, విదేశీ పెట్టుబడులకు బారులు తెరిచి నూతన పారిశ్రామిక సంస్కరణలకు బాట లు వేయడం సంతోషదాయకం. అయితే సగటు కార్మికు డు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ సంస్కరణ లు, చట్టాలు, అధికారులు అమలు చెయ్యాలి. కార్మికుడే ఆర్థిక వ్యవస్థకు మూలనిధి అని అంశాన్ని ప్రతికార్మికుడు తెలుసుకొని, హక్కులు సాధన కోసం, కార్మిక చట్టాల అమలుకు యావత్తుకార్మిక వర్గం నడుం బిగించాలి.



కార్మిక శక్తికి ప్రతిరూపమైన 'మేడే'కు పునాది ఏ సోషలిస్టు రష్యాలోనో, కమ్యూనిష్టు చైనాలోనో పడ లేదు. పెట్టబడిదారీ వ్యవస్థ దేశమైన అమెరికా దానికి కేంద్రస్థానంలో రోజుకు పదిహేను, పదహారు గంటల పనితో విసిగి వేసారిన కార్మికులు శ్రమదోపిడీకి వ్యతిరేకంగా గళమెత్తిన సందర్భమే "మేడే". అమెరికాలోని చికాగో నగరం వేదికగా 1886లో మే ఒకటిన తొలిసారిగా పెల్లుబికిన నిరసనలే అందుకు పునాది. అదే తరువాత ప్రపంచ కార్మికులకు పర్వదినమైంది. 100కు పైగా దేశాల్లోని కార్మికులు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం పరిపాటి. గడచిన నూట ముప్పై సంవత్సరాల్లో ప్రపంచంలో అనేక మార్పులు వచ్చాయి. కార్మిక శక్తి విస్తరించి, మరింత వ్యవస్థీకృతం అయింది. అదేస్థాయి లో వారి కష్టాలు, కన్నీళ్లూ పెరిగాయి. కార్మికుల ఆంక్షలు అధికమ య్యాయి. ఉద్యోగ భద్రత గాలిలో దీపమైంది. ప్రమాదాల బాధితులకు తగిన పరిహారం కొరవడింది. ముఖ్యంగా ప్రపంచ దేశాలను సుడిగాలి మాదిరిగా చుట్టే స్తున్న ప్రపంచీకరణ కార్మికుల పాలిట ఆశనిపాతం అవు తుంది. ప్రజాస్వామ్యభారతం సైతం దీనికి మినహా యింపు కాదు. రెండున్నర దశాబ్దాల క్రితం ఆర్థిక సంస్కరణలకు తెరలేచిన మనదేశంలో కార్మికుల స్థితిగతులు, పని పరిస్థితులు రోజురోజుకూ తీసికట్టుగా మారిపోతున్నాయి. జనాభా పెరుగుదల, నిరుద్యోగ సమస్యల వలన ఒక పనికి పదిమంది వరస కడుతున్నారు. కార్మిక శక్తికి విలువ తీసికట్టవతోంది. లెక్కకు ఎన్ని కార్మిక చట్టాలున్నా అమల్లో అవి చుట్టుబండలవుతున్నాయి.

కొరగాని చట్టాలు

మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తున్న భారతదేశంలో కార్మికుల సంక్షేమాన్ని రక్షించే చట్టాలు అనేకం ఉన్నాయి. ఒక్క కేంద్రప్రభుత్వ పరిధిలోనే 55 చట్టాలు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కార్ కార్మిక సంక్షేమం కోసం చట్టాలను పదును పెట్టి అమలుచేస్తుంది. కార్మిక సంఘాల చట్టం (1926) ప్రకారం కనీసవేతనాలు పనిపరిస్థితులు సాంఘిక భద్రత కార్మిక సంక్షేమం. ఉపాధి శిక్షణ, మహిళలకు సమాన అవకాశాలకు సంబందించి వేర్వేరు చట్టాలు అమల్లోకి వచ్చాయి. రాష్ట్రప్రభుత్వాలు తమ పరిధిలో పలు చట్టాలు చేశాయి. ఈ తీరు కార్మిక ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నట్లు కనిపిస్తున్నా అధికారు ఆచరణలో చిత్తశుద్ధి చూపించాలి. కొన్ని సంధర్భాలలో పోరాడితే తప్ప చట్టాలు అమలుకాని దుస్థితి మనదేశ కార్మికులది. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాల్లో తగు మార్పులు తీసుకురావడంపై ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతే మంచి పరిణామం ఏర్పడుతుంది.

శ్రమశక్తే పునాది



ఏ దేశమైనా ఆర్థికంగా సమున్నత స్థానంలో ఉండాలంటే అక్కడ కార్మికుల శ్రమశక్తికి గుర్తింపు ఉండాలి. శ్రమించేవాడు లేని చోట అభివద్ధి సాధ్యం కాదన్నది నిర్వివాద ప్రభుత్వం వివిధ సంస్థల యాజమాన్యాలు కార్మికులకు తగిన ప్రాధాన్యం ఇచ్చినపుడే సంపద సృష్టి సాధ్యం, యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అందుబాటులోకి వచ్చినా వాటిని నడిపించే శ్రామికుడు లేనిదే పనికాదు అందుకే. ఒక వస్తువుకు విలువ కల్పించేది కార్మికులేనని కారల్ మార్క్స్ అన్నాడు. కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లభించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. కార్మికులు నిరాశ, నిస్పహల్లో మునిగిపోయివుంటే ఏ దేశమైనా అభివద్ధి సాధించలేదు. ఆర్థికంగా అగ్రరాజ్యం కావాలని ఉబలాటపడుతున్న మనదేశం ఎంతో కీలకమైన కార్మిక శక్తిని విస్మరించి ముందుకు సాగడం సాధ్యం కాదు.

వ్యాసకర్త,
తూతిక శ్రీనివాస విశ్వనాథ్

పన్నూరు దళితవాడలో 'పల్లెనిద్ర' ప్రారంభం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విజయపురం మండలం పన్నూరు పంచాయతీలో వైసీపీకి చెందిన 100 కుటుంబాల వారిని నగరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భానుప్రకాష్ కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం ఆయన పన్నూరు దళితవాడలో పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం అన్ని రంగాల్లో అభివద్ధి చేసుకోవడం కోసం తెలుగుదేశం వస్తేనే సాధ్యమవుతుందని.. నమ్మి పార్టీలో చేరడం శుభపరిణామం అని పేర్కొన్నారు. అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ సబ్ ప్లాన్ పునరుద్ధరణ, దళితవాడల అభివద్ధి, జగన్ రద్దు చేసిన 28 పథకాలను తిరిగి ప్రారంభిస్తామని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం పన్నూరులోనే నిద్రించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గాజులమండ్యం సర్పంచ్ గంగారి రమేష్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-రేణిగుంట: గాజులమండ్యం సర్పంచ్ గంగారి రమేష్ డాక్టరేట్ అందుకున్నారు. గాజులమండ్యం సర్పంచ్‌గా ప్రజలకు విశిష్ట సేవలు అందించి సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న గంగారి రమేష్‌కు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ ను అందజేశారు. గత 20 సంవత్సరాలుగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవించింది. పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలు సేవా కార్యక్రమాలను చేస్తున్న రమేష్‌ను వైకాపా సీనియర్ నాయకులు, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. రేణిగుంట మండల కన్వీనర్, ఎంపిపి కలపాటి హరి ప్రసాద్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, కుర్రకాల్వ గ్రామానికి చెందిన వైకాపా యువనాయకులు కుర్రకాల్వ వేణు, పట్టణ సర్పంచ్ నగేషం, వైకాపా పట్టణాధ్యక్షుడు ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఫరీద్ బాబాకు అరుదైన గౌరవం



ప్రజాశక్తి-రేణిగుంట: ప్రముఖ సంఘ సేవకులు సేవాభూషణ్, కళాబంధు, కళామిత్ర అవార్డు గ్రహీత ఎమ్‌ఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత షేక్ ఫరీద్ బాబా డాక్టరేట్ అందుకున్నారు. మానవత్వంతో ప్రజలకు సేవలు అందిస్తూ సామాజిక కార్యక్రమాలతో దూసుకుపోతూ జంతు ప్రేమకుడిగా నిలిచిన షేక్ ఫరీద్ బాబాకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా షేక్ ఫరీద్ బాబా మాట్లాడుతూ తను చేస్తున్న సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ ను అందజేసిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారికి కతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవ చేస్తే అవార్డులు వాటి అంతటికి అవే వస్తాయని ఆయన పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేకుండా అందరితో స్నేహభావంతో మెలుగుతూ సమాజ సేవ చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పిన మహాకవి శ్రీశ్రీ



ప్రజాశక్తి-పలమనేరు: ఆకాశపు దారులంట హడావిడిగా వెళ్లిపోయే కవితా జగన్నాథ రథాన్ని భూమార్గం పట్టించిన మహాకవి శ్రీశ్రీ అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు అన్నారు. ఆదివారం కళామందిరంలో శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసినాథం నాయుడు మాట్లాడుతూ అంతఃపురాలను కాకుండా అంతఃపుర నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీల గురించి రాసిన మహాను భావుడు శ్రీశ్రీ అన్నారు. "మానవుడే నీ సందేశం, మనుష్యుడే నా సంగీతం అని ఎలు గెత్తి చాటాడన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ రచించిన మహా ప్రస్థానం, ఖడ్గసృష్టి, మరోప్రస్థానం, సిప్రాలి పుస్తకాలలోని కవితలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, చంద్రశేఖరయ్య జొన్నవిత్తుల శ్రీరామచంద్ర మూర్తి, శివశంకర్, భూపాల్ రెడ్డి, ఆనంద బాణం, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

పేదవారికి సీఎం జగన్ కొండంత అండ



ప్రజాశక్తి-పలమనేరు: పేదవారికి సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్ రెడ్డి కొండంత అండగా ఉన్నారని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ పేట, టిఎస్ అగ్రహారం సచివాలయాల పరిధిలోని దండుమిట్ట, ఎంబిఎస్ కాలనీ, షికారి పాళ్యం, నాగమంగళం, నీళ్లకుంట, సోనియా నగర్‌లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మీ గడప వద్దకే మీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించి ఓల్డ్ పేటలోని 745, టిఎస్ అగ్రహారంలోని 97 గహాలను సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ కమల్ భాష, కిరణ్ కుమార్, పట్టణ కన్వీనర్ ఎస్‌కెఎస్ జాఫర్, పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో నూతన కమిటీని అంగన్వాడీ వర్కర్స్ జిల్లా కార్యదర్శి వాణిశ్రీ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. పుత్తూరు ప్రాజెక్టు గౌరవాధ్యక్షులుగా వెంకటేశులు, పుత్తూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులుగా విజయకుమారి, మునికుమారి, కోశాధికారిగా కృష్ణవేణి, ఆఫీస్ బేరర్లుగా ధనమ్మ, అంబికా, లలిత, రాధా, పద్మజా, అరుణ, గంగులమ్మ, హైమావతి, అన్నపూర్ణ, నాగమణి, జయంతి, భాగ్యలక్ష్మిలను ఎన్నుకున్నారు. వాణిశ్రీ మాట్లాడుతూ రాబోయే కాలంలో సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. మే 1వ తేదీన జరిగే మేడే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

మేడేకు ముస్తాబవుతున్న గూడూరు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్, ఆటో స్టాండ్, సీపీఎం పార్టీ కార్యాలయ ప్రాంతాలలో సీపీఎం శాఖ సెంట్రల్ కార్యదర్శి జోగి శివకుమార్, బి.వి.రమణయ్య ఆధ్వర్యంలో ముస్తాబు అవుతున్నాయి. మేడే కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాత్రి నోటీసులు.. పొద్దున్నే ధ్వంసం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాత్రి నోటీసులిచ్చి పొద్దున్నే ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా జేసీబీలు తెచ్చి పేదల ఇళ్లు కూల్చడంపై నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి భాను ప్రకాష్ మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సదా శివేశ్వరస్వామి ఆలయం పక్కనే నివాసమున్న పేదల గుడిసెలను కూల్చేయడంతో ఆయన పరిశీలించి బాధితులతో మాట్లా డారు. తన తండ్రి ముద్దుకృష్ణమనాయుడు 40 ఏళ్లగా పేద ప్రజలకు రక్షణ కవచంలా ఉన్నారని.. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్‌కె రోజా జేసీబీలు పెట్టి పేదల ఇళ్లను కూల్చేయడంలో బిజీగా ఉన్నారని వాపోయారు. పుత్తూరు శివాలయం చుట్టూ 40 ఏళ్లగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను తొలగించడం దారుణమన్నారు. ఈ సందర్భంగా తమకు గడువు ఇవ్వకుండానే ప్రత్యామ్నాయం చూపకుండానే తమ ఇళ్లను కూల్చేశారని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. ప్రతి కన్నీటి బొట్టుకు బాధ్యులు మూల్యం చెల్లించుకుంటారని, నిరుపేదల ఇళ్లను కూల్చడాన్ని అభివద్ధి అంటారా.. పేదలపై ప్రతాపం ఎందుకని ప్రశ్నించారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమే తాను అండగా ఉంటానని తెలిపారు. చిత్తూరు జిల్లా బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, చిత్తూరు పార్లమెంట్ టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు రావిళ్ల మాధవనాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు డీఎస్ గణేష్, మాజీ ఛైర్మన్ బీసీఆర్ యుగంధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ధనపాల్, అశోక్ కుమార్, మోహన్, బాలిరెడ్డి పాల్గొన్నారు.

కార్మికులకు అండగా పరిశ్రమలుండాలి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కార్మికులకు అండగా పరిశ్రమలు ఉండాలని, పరిశ్రమలకు అండగా ప్రభుత్వాలు, ప్రజలు ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు సత్రవాడ మునిరామయ్య అన్నారు. కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన కార్మికులకు, కర్షకులకు ప్రజలందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి కార్మికులకు పంచిపెట్టారు. కొత్త దుస్తులు అందజేశారు. నియోజకవర్గం లో అనేక పరిశ్రమలు ఏర్పడి, పారిశ్రామిక హబ్‌గా రూపాంతరం చెంది వేలాది మందికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. శ్రీకాళహస్తికే తలమానికంగా మన పక్కనున్న ఈసీఎల్ రాయలసీమలోనే భారీ పరిశ్రమని, తద్వారా ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ 40 వేల మంది కార్మికులకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ మధ్యకాలంలో ఈ పరిశ్రమ ద్వారానే ఉపాధి లబ్ధి పొందిన కొందరు స్థానికత పేరుతో స్వప్రయోజనాల కోసం, తమ ఉనికిని కాపాడుకోవడం కోసం, యాజమాన్యం పైన బురదజల్లి బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతూ భౌతిక దాడులు చేస్తూ ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న వారికి అండగా స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు నిలవాలని కోరుతున్నానని తెలిపారు.

పేదరికం పోవాలంటే బాగా చదువుకోవాలి



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: పేదరికం పోవాలంటే మీ బిడ్డలు చదువుకొని ఉన్నత స్థాయిలో చేరుకుంటేనే చదువు నేర్పిన మాకు సంతప్తి అని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశికుమార్ అన్నారు. మండలంలోని వెంగంవారిపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2020-23 సంవత్సరం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వద్దాప్య విద్యార్థులచే డ్యాన్స్ పోటీలు నిర్వహించి అక్కడికి వచ్చిన ఎంఈఓ సాయిలీల వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో బహుమతులు అందజేశారు. అదేవిధంగా వేసవి సెలవుల్లో విద్యార్థులను విచ్చలవిడిగా వదలకుండా ముఖ్యంగా చెరువులలో ఈత కొట్టడానికి వెళ్లే ముందు తల్లిదండ్రులతో కలిసి వెళ్లాలని మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకొని సంతోష జీవితాన్ని గడపాలని తెలిపారు. కార్యక్రమంలో నందగోపాల్, పి.నాగరాణి, పి.రెడ్డమ్మ, స్థానిక సర్పంచ్ రవిచంద్రబాబు, పాఠశాల కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు, వైస్ ఛైర్మన్ సతీష్, మునిరత్నమ్మ, సిఆర్‌పి రామచంద్ర, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ జయంతి వేడుకలు

సోమల



ప్రజాశక్తి-సోమల: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలో ఆర్యవైశ్య సభ్యులు అమ్మవారి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటాన్ని పురవీధులలో మహిళలు ఊరేగించి కర్పూర హారతులను అందజేసి అమ్మవారి ఆలయంలో హోమ యాగాలు నిర్వహించారు. గ్రామంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రామసముద్రంలో: స్థానిక బజారు వీధిలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి జయంతి వేడుకలను ఆర్య వైశ్య, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే శంకర జయంతి సందర్భంగా ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర హారతులను అందజేశారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం పంచాయతీ పరిధిలో ఉన్న ఆర్య వైశ్య బందం ఆధ్వర్యంలో ఆదివారం తీర్థం గ్రామంలో వాసవి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ గ్రామాల ఆర్య వైశ్య కుటుంబాల వారందరూ పాల్గొన్నారు.

రామకుప్పం: మండల కేంద్రమైన రామకుప్పం, ఆనిగనూరు గ్రామాల్లో నెలకొని ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వాహకులు చేపట్టారు. ఆర్యవైశ్య సంఘం వారు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని బజారు వీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని శివాలయంలో 102 కలశాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచరు, హెల్పర్ పోస్టులకు అర్హులైన వివాహితులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ వినత శ్రీ ఓ ప్రకటనలో ఆదివారం కోరారు. మండలంలోని కలిజవేడు అంగన్వాడీ కేంద్రం హెల్పర్ పోస్ట్ (ఓసీ -ఈడబ్ల్యూఎస్), పాచిగుంట పంచాయతీ బాలాపురం అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్ పోస్ట్ (ఓసీ), పూతలపట్టు మండలం ఎం.జి.పల్లె అంగన్వాడీలో టీచర్ పోస్టు (ఎస్సీ), మోటకం పల్లె మినీ అంగన్వాడీ టీచర్ పోస్ట్ (బీసీ-డి), పెనుమూరు మండలం కే గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రం హెల్పర్ పోస్ట్ (బీసీ-డి), తాటిమాకులపల్లె అంగన్వాడీ కేంద్రం టీచర్ పోస్ట్ (బీసీ-ఎ) లకు కేటాయించినట్లు సిడిపిఒ పేర్కొన్నారు. 13వ తేదీ లోగా అర్హులైనవారు పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని, మిగిలిన వివరాలకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సంప్రదించాలని సిడిపిఒ కోరారు.

విద్యార్థినికి సన్మానం



ప్రజాశక్తి-యాదమరి: మండలంలోని కాశీరాళ గొల్లపల్లి బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని జీవితకు ఇటీవల విడుదలైన ఫలితాల్లో, తెలుగు పరీక్ష ఫలితాల్లో నూటికి 99 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. రాష్ట్రస్థాయిలో జీవితకు తెలుగు సబ్జెక్టులో మొదటి మార్కులు రావడంతో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు పివికెఎన్ కళాశాలలో చిత్తూరు శాసనసభ్యులు జంగాలపల్లె శ్రీనివాసులు చేతుల మీదుగా విద్యార్థినికి సన్మానం చేసి జ్ఞాపికను అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

ఘనంగా నాగ ప్రతిష్ట

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లె సమీపంలో ఉన్న శ్రీ మోక్షేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నాగ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద ఉప్పరపల్లి, ఆవులపల్లి, అన్నెమ్మ గారి పల్లి, పేటూరు పంచాయతీలలోని ప్రజలు నాగ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. రాజేశ్వరి, బాలకృష్ణ నాయుడు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బీసీ ఉద్యోగుల ఐక్యతకు గర్జన సభ



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ ఉద్యోగులను ఒక తాటిపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో మే 21న ఏపీ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మారేష్ సూచనలతో బీసీ గర్జన పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఏపీ బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముని బాలకుమార్ తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఉద్యోగులందరి సమస్యలు పరిష్కరించుకోవడానికి ఏపీ బీసీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఒక వేదికను నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. మే 21న ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, రాజకుమార్, మునికేశవులు, రేవతి, నాగేశ్వరరావు, రఘుపతి, షఫీ, సాయికుమార్ పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత పట్టని పరిశ్రమలు

పాలకులూ యాజమాన్యం వైపే



ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

పరిశ్రమలు ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి... ఆర్థికాభివద్ధి సాధించడానికి ఉపయోగపడాలి. ఆ కోరికతోనే రైతులు తమకు జీవనాధారమైన భూమిని పరిశ్రమల స్థాపనకు ఇస్తున్నారు. రైతుల నుంచి భూమి తీసుకోవడానికి పాలకులు, పెట్టుబడి దారులు ఎన్నో ఆశలు కల్పిస్తారు. భూమిని స్వాధీనం చేసుకుని పరిశ్రమలు స్థాపించాక రైతుల పైనే వారు స్వారీ చేయడం మొదలు పెడతారు. పాలకులూ మామూళ్ల మత్తులో పరిశ్రమల నిర్వాహకులకు అండగా నిలుస్తున్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో ఇదే జరుగుతోంది. ఇందులో ఒకటి ఈసీఎల్ పరిశ్రమ కాగా... రెండవది అక్సోరా. ఈ రెండూ పరిశ్రమలు పరిసర ప్రాంతాల ప్రజలతో చెలగాటం ఆడుతున్నాయి. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే...

శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద సుమారు మూడు దశాబ్దాల కిందట ల్యాంకో పరిశ్రమ సుమారు 60ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమ కోసం పూతలపట్టు- నాయుడుపేట ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఎంతో విలువైన భూమిని రైతులు త్యాగం చేశారు. పరిశ్రమ స్థాపన సమయంలో నిర్వాసితులకు జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవసరం తీరాక బాధితులకు మొండి చెయ్యి చూపారు. సుమారు రెండు దశాబ్దాల వరకు యాజమాన్యం మారలేదు. ఆ తరువాత జరిగిన పరిణమాల్లో యాజమాన్యం మారింది. ల్యాంకోగా ఉన్న పేరును శ్రీకాళహస్తి పైప్స్ అని పేరు మార్చారు. ఆ తరువాత ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ (ఈసీఎల్) గా మళ్లీ పేరు మార్చారు. మొదటి యాజమాన్యం ఉన్నపుడు స్థానికులతో పెద్ద వివాదాలు ఉండేవి కావు. అయితే యాజమాన్యం మారిన తరువాత ఈసీఎల్ వద్ద నిత్యం వివాదమే. ఈ పరిశ్రమలో ఉత్పత్తులు పెంచడానికి భూమి అవసరమైంది. దీంతో పరిశ్రమ పక్కనే ఉన్న భూమిపై ఈసీఎల్ వారి కన్ను పడింది. వారు తమ పలుకుబడిని వినియోగిస్తూ వివిధ మార్గాల ద్వారా ఇప్పటి వరకు రెండు వందల ఎకరాలకు పైగా భూమిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. అందులో భాగంగానే సుమారు ఎనిమిది దశాబ్దాలుగా ఉన్న చిందేపల్లె రహదారిని కూడా అధికార బలంతో స్వాధీనం చేసుకుని అడ్డంగా గోడ కట్టేశారు. ఈ రోడ్డును మూసివేయడం వెనుక కేంద్ర ప్రభుత్వంలో కీలక నేత హస్తం ఉందని బలంగా ప్రచారం జరుగుతోంది. అయితే స్థానిక బీజేపీ నేతలు ఈ ప్రచారం ఖండిస్తున్నారు. చిందేపల్లె వాసులకు న్యాయం చేయాలని చెప్పాల్సింది పోయి... తమ నేత పేరు వాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్థానిక బీజేపీ నేతలు హెచ్చరికలు చేయడం విడ్డూరంగా ఉంది. ఈ నేతలు ప్రజల పక్షమా...? లేక యాజమాన్యం పక్షమా అర్థం కావడం లేదు. ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకున్నా కేంద్ర పెద్దల అండ చూసుకుని ఈసీఎల్ యాజమాన్యం రెచ్చిపోతోందన్న విమర్శలు ఉన్నాయి. పోలీసులను వాడుకుని శాంతియుతంగా నిరసన చేసే సామాన్య ప్రజలపైనా... వారికి మద్దతు తెలిపే రాజకీయ పార్టీల నేతలపైన వీరు ఉక్కు పాదం మోపుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వంలో ఓ కీలక నేత అండ ఉండటమే.

అధికార అహంతో...

స్వాతంత్ర్యం రాక మునుపు నుంచే చిందేపల్లి రోడ్డు వాడుకలో ఉంది. కోళ్ల ఫారం నుంచి చిందేపల్లి మీదు గా ఈ లింకు రోడ్డు వెంకటగిరి ప్రధాన మార్గంలో కలుస్తుం ది. 2016వ సంవత్సరం వరకు ఈ రహదారి గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేది. ఆ తరువాత 2016 ఏప్రిల్ లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక జీవో ప్రకారం రోడ్లు, భవనాల శాఖ పరిధిలోకి చేరింది. కోళ్లఫారం నుంచి ప్రారంభమయ్యే ఈ రోడ్డు చిందేపల్లి మీదుగా(10కి.మీ.) వెంకటగిరి ప్రధాన మార్గంలో కలుస్తుంది. సుమారు ఐదు గ్రామాల ప్రజలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి రహదారిని ఈసీఎల్ వారు అధికార అహంతో ఆక్రమించి అడ్డంగా గోడ కట్టేశారు.

ఆదేశాలు లేకనే పరిశ్రమకు పోలీసు రక్షణ

అనాదిగా వాడుకలో ఉన్న ఓ రోడ్డును మూ సేసి తమ గేటును ఏర్పాటు చేయడంలో ఈసీఎల్ యాజమాన్యానికి పోలీసులు రక్షణ కల్పించడంపై విమర్శలు వస్తున్నాయి. తమ రోడ్డును మూసేశారంటూ ప్రైవేటు పరిశ్రమ వద్ద గ్రామస్తులు ఆందోళనకు దిగితే వారికి మద్దతుగా నిలవాల్సిన పోలీసులు బాధితులు పైనే లాఠీ ఝుళిపించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాలేదు. అసలు ప్రైవేటు పరిశ్రమకు రక్షణ కల్పించాలని అటు పోలీసు ఉన్నతాధికారి నుంచి కానీ... ఇటు రెవెన్యూ అధికారి నుంచి గాని ఎలాంటి ఆదేశాలు అందలేదని స్థానికులు అంటున్నారు. అయినా అధికారులు మాత్రం ప్రజల సమస్య పక్కన పెట్టి పరిశ్రమ నిర్వాహకులకు వంత పాడుతున్నారు.

ప్రజల ప్రాణాలతో అక్సోరా చెలగాటం

తొట్టంబేడు మండలం రౌతుసూరమాల వద్ద ఏర్పాటు చేసిన అక్సోరా పరిశ్రమ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ఈ పరిశ్రమలోని వ్యర్థాలతో రౌతుసూరమాల పరిసర ప్రాంతాల్లో వాతావరణం కలుషితం అవుతోంది. ఈ కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. మూగజీవాలు మత్యువాత పడుతున్నాయి. నేల రంగు మారి పోతోంది. పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలపై స్థానికులు ఎన్నో పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేశారు. కాలుష్య నియంత్రణ మండలికి రాత పూర్వకంగా తెలియచేశారు. ప్రజల నుంచి ఫిర్యాదు వచ్చినపుడు అధికారులు తాత్కాలికంగా విచారణ చేయడం... ఆ తరువాత ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేయడం ఆనవాయితీగా మారింది. ఈ పరిశ్రమ కారణంగా ఇక్కడ నివసించే ప్రజలు దినదిన గండంగా కాలం గడుపుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

సామాజిక సేవ ఏదీ...?

పరిశ్రమలు తమ పరిధిలోని గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి. విద్య, నీరు, మౌళిక వసతులు వంటి వాటిపై ప్రత్యేక దష్టి సారించాలి. పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. అయితే శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న పరిశ్రమల నిర్వాహకులు సామాజిక బాధ్యత గాలికి వదిలేశారు. వారి జీవన ప్రమాణాల మెరుగు పరచడానికి దోహద పడకుండా... భూమి ఇచ్చిన వారినే ఇబ్బందులు పెడుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రజలకు న్యాయం చేయాల్సి ఉంది.

రాజకీయ ప్రయోజనాలకు వివేకా హత్య



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టి వివేకా హత్యను రాజకీయ ప్రయోజనాలకు విని యోగించుకుని అధికారంలోకి వచ్చిన జగన్ ఈ నాలుగేళ్లలో దౌర్జన్యాలతో కోట్ల రూపాయలు కొల్లగొట్టారని టిడిపి తిరు పతి అసెంబ్లీ ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మ ఆరోపించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విడతల వారీగా మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన సీఎం జగన్ ఎక్కడ నిషేధాన్ని అమలు చేశారో రాష్ట్ర మహిళలకు చెప్పాలన్నారు. టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ మైనింగ్ అనుమతులు పొందిన వారిని బెదిరించి అక్రమంగా కార్యకలాపాలు కొనసాగిస్తూ కోట్ల రూపాయల దండుకుంటున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నాడు వివేక హత్య జరిగిన సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ హత్యపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారని.. నేడు అదే సిబిఐ తన పని తాను చేసుకుంటుండగా అత్యుత్సాహంతో వ్యవహరిస్తుందని జగన్ సొంత మాధ్యమాల ద్వారా విమర్శించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతులు ఎన్నడూ లేని విధంగా క్రాప్ హాలిడేను ప్రకటించే పరిస్థితులను అధికారంలో ఉన్న వైసిపి తీసుకొచ్చిందని దుయ్యపట్టారు. కార్యక్రమంలో సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత, కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, మునిశేఖర్ రాయల్, మనోహరాచారి పాల్గొన్నారు.

2.5 లక్షల మందికి గంగమ్మ కుంకుమ



ఆదివారం రాత్రి తాతయ్య గుంట గంగమ్మజాతరకు భక్తులకు 2.5 లక్షల మందికి కుంకుమ అందించనున్న సందర్భంగా తన వంతుగా ప్యాకెట్లలో కుంకుమ నింపుతున్న స్థానిక శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి

'శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే విడిచిపెట్టం'

ప్రజాశక్తి-కుప్పం:

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా విడిచిపెట్టం అని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ నెల 27న పలార్ల పల్లి, 29వ తేదీన కుప్పంలో జరిగిన శాంతి భద్రతల సమస్యపై ఆదివారం చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్పీ, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి వెళ్లి కుప్పం పోలీస్ స్టేషన్‌ను, పలార్లపల్లి గ్రామంలో సందర్శిం చారు. గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ అక్కడ జరిగిన విషయాల గురించి దర్యాప్తు చేశారు. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ముంద స్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ దర్యాప్తులో పలమనేరు డి.ఎస్పీ ఎన్.సుధాకర్ రెడ్డి, ఎస్.బి. డి.ఎస్పీ శ్రీనివాస రెడ్డి, కుప్పం అర్బన్ సి.ఐ. శ్రీధర్ పాల్గొన్నారు.

ఎస్‌వి డయాగ్నోస్టిక్‌లో 'మన్‌కీబాత్'

ప్రజాశక్తి-తిరుపతి సిటి: తిరుపతి ఎస్‌వి డయాగ్నో స్టిక్‌లో ప్రధానమంత్రి నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రదర్శించారు. ఈ సంద ర్భంగా ప్రముఖ వైద్యులు దగ్గుమాటి శ్రీహరిరావు మాట్లాడుతూ ప్రధానిఈ కార్యక్రమం ద్వారా మనదేశంలోని సంస్కృతి, సంప్రదాయాలను, ప్రజల వృత్తులను ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిని, రాజీవ్‌కు మార్ రెడ్డి, శివయ్య, జీవమ్మ, జగదీస్, రమేస్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు: ఎస్సై



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: వేసవి సెలవుల్లో ఎంజాయ్ చేయాలనే క్రమంలో ప్రమాదాలకు గురి కాకండని..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై మంజునాథరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని..పొలాలలో, చెరువుల్లో ఈతకు వెళ్తే యువకులు జాగ్రత్తలు పాటించాలని.. ఈత రాని వాళ్లు నీళ్లలో దిగే ప్రయోగాలు చేయరాదన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఉబ్బలమడుగు కేంద్రానికి వెళ్లే యువకులు అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వద్ధులు, పిల్లలు, గర్భిణులు తీవ్రమైన ఎండ ఉన్న సమయంలో ప్రయాణాలు చేయరాదని సూచించారు.

అక్రమ అరెస్టులతో 'ఉద్యోగుల ఉప్పెన' అడ్డుకోలేరు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విజయవాడలో సిపిఎస్ రద్దు కొరకై సోమవారం తలపెట్టిన ఉద్యోగుల ఉప్పెన కార్యక్రమాన్ని అక్రమ అరెస్టులతో ఆపలేరని ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో దాదాపు 110సార్లు మేం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోగా సిపిఎస్ విధానం రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిదని, కానీ నేటికి నాలుగు సంవత్సరాలు కాలం పూర్తి అయినప్పటికీ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయలేదని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని చెప్పిమాట తప్పారని తెలిపారు. ఆరు రాష్ట్రాల్లో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని తిరిగి ప్రారంభం జరిగిందని, వారికి లేని ఆర్థికభారం మన రాష్ట్రానికే వచ్చిందా అని మండిపడ్డారు. ఇప్పటికైనా జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. అలా పాతపెన్షన్ విధానం తిరిగి మేడే రోజున విశాఖపట్నంలో శాంతియుతంగా చేస్తున్న ర్యాలీ కార్యక్రమాన్ని ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగసంఘాల నాయకులను ఉద్యోగస్తులను అరెస్టు చేయడం అనేది చాలా బాధాకరమని అన్నారు. తనతోపాటు ఉద్యోగ సంఘాల నేతలను పోలీసులు నోటీసులు ఇవ్వడంతో పాటు హౌస్ అరెస్టు చేస్తున్నారని పేర్కొన్నారు.

కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం..!

ప్రజాశక్తి-సత్యవేడు

సత్యవేడులో సోమవారం జరిగే అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని సీఐటీయూ నాయకులు రమేష్, అరుణాచలం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి సత్యవేడు మండలంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్, ఆశావర్కర్స్, మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొని మేడేను జయప్రదం చేయాలని కోరారు.

బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగలో జరిగే మేడే కార్యక్రమానికి కార్మిక సంఘ నాయకులు, వివిధ రంగాల్లోని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు బాల గురవయ్య, రమణయ్య, సిపిఐ నాయకులు కత్తి ధర్మయ్య తెలిపారు.

నేలపట్టు పక్షుల కేంద్రం సందర్శకులకు సెలవు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని నేలపట్టు పక్షుల కేంద్రం సందర్శించే పర్యాటకులకు ఒకటో తేదీ నుంచి సెలవు పక్షుల కేంద్రం గేట్లను మూసి వేయడం జరుగుతుందని నేలపట్టు పక్షుల కేంద్రం రేంజర్ వరప్రసాద్ తెలిపారు. విదేశీ వలస పక్షులు తిరిగి వాటి దేశాలకు పిల్లలతో సహా వెళ్లిపోవడం జరిగిందని..దీంతో నేలపట్టు పక్షుల కేంద్రం మూసి వేయనున్నట్లు పేర్కొన్నారు. తిరిగి అక్టోబర్ ఒకటో తేదీన పునఃప్రారంభం జరుగుతుందన్నారు.

క్రికెట్ పోటీలు పండుగలా నిర్వహిద్దాం: చెవిరెడ్డి



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ఏటా చంద్రగిరి నియోజకవర్గంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని.. పండుగ వాతావరణంలో పోటీలు జరగాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఏపీఆర్వోలు, పీఆర్వోలతో ముక్కోటిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాపాదయాత్రలో ఉన్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో యువతలో ఎనలేని ఆసక్తి చూపుతారని..ప్రతిఒక్కరూ పోటీల్లో పాల్గొనేలా చూడాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

నేడు నగర పాలక కార్యాలయంలో 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజలనుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలన్నారు. అన్నివార్డు సచివాలయల్లోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 08572- 232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.